
: fb.com/vaartha Digital
epaper.vaartha.com
WWW.VAARTHA.COM
Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

ఒంగోలు
17-10-2025 శుక్రవారం
సంపుటి: 31 సంచిక: 256
పేజీలు: 12 వెల: 6.50



గురువారం శ్రీశైల మల్లన్న దేవస్థానంలో ధ్వజస్తంభం వద్ద మొక్కుతున్న ప్రధాని మోడీ

# స్వర్ణాంధ్రతోనే వికసిత్ భారత్



గురువారం కర్నూలులో జరిగిన 'సూపర్ జిఎస్టీ-సూపర్ సేవింగ్స్' బహిరంగ సభలో ప్రజలకు అభివాదం చేస్తున్న ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్ కల్యాణ్, అసంఖ్యాకంగా పాల్గొన్న ప్రజలు

## గూగుల్‌తో ప్రపంచమంతా ఎపివైపు చూస్తోంది..

### చంద్రబాబు, పవన్ నాయకత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి

### లోకేష్ సారథ్యంలో పండుగలా జిఎస్టీ సంస్కరణల ప్రచారం

### కర్నూలులో 'సూపర్ జిఎస్టీ-సూపర్ సేవింగ్స్' బహిరంగ సభలో ప్రధాని మోడీ

### రూ. 13,429 కోట్ల ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టిన ప్రధాని

**కర్నూలు, అక్టోబర్ 16 ప్రభాతవార్త బ్యూరో:** వికసిత్ ఎపితోనే వికసిత్ భారత్ లక్ష్యం సాకారం అవుతుందని ప్రధాని నరేంద్రమోడీ వ్యాఖ్యానించారు. స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించినప్పుడే జిఎస్టి సంస్కరణలకు సార్థకత చేకూరుతుందని స్పష్టం చేశారు. వికసిత్ భారత్, ఆత్మనిర్భర్ భారత్ వంటివి సాకారం కావడంలో ఎపి కీలక పాత్ర పోషిస్తుందని ప్రధాని స్పష్టం చేశారు. ఎపి యువత ఎంతో చైతన్య కలిగిన వారని.. సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ వంటి వారి నేతృత్వంలో ఎపి అభివృద్ధి పథంలో వెళ్తోందని.. కేంద్రం కూడా పూర్తిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సహకరిస్తుందని ప్రధాని చెప్పారు. సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ బహిరంగ సభ గురువారం నన్నూరు చెక్ పోస్ట్ సమీపంలో జరిగింది. శ్రీశైలంలో మల్లిఖార్జున స్వామి వారిని, భ్రమరాంబ అమ్మవారిని దర్శించుకున్న అనంతరం అనంతరం ప్రధాని కర్నూలు చేరుకున్నారు. కర్నూలులో సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ జిఎస్టి బచత్ ఉత్సవ్‌పై ఏర్పాటు చేసిన బహిరంగ సభా వేదికకు చేరుకున్న ప్రధానికి మంత్రులు, ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రజా ప్రతినిధులు స్వాగతం పలికారు. హెలీప్యాడ్ నుంచి సభా ప్రాంగణం వరకు ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ఓపెన్ టాప్ జీపులో ప్రజలకు అభివాదం చేస్తూ వేదికపైకి చేరుకున్నారు. ఓపెన్ టాప్ జీపులో ర్యాలీగా వచ్చిన ముగ్గురు నేతలకు భారత్ మాతాకీ జై అంటూ ముప్వెన్నల >>2

## డబుల్ ఇంజిన్ సర్కార్‌తో రాష్ట్రానికి డబుల్ బెనిఫిట్

### సూపర్ సిక్స్ పథకాలతో వడివడిగా అభివృద్ధి: సిఎం చంద్రబాబు

**కర్నూలు, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** కేంద్రంలో మరియు రాష్ట్రంలో ఎన్డీఎ డబుల్ ఇంజిన్ సర్కార్ వల్ల ఆంధ్రప్రదేశ్‌కు రెట్టింపు ప్రయోజనాలు లభిస్తున్నాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. కర్నూలులో జరిగిన సూపర్ జిఎస్టీ-సూపర్ సేవింగ్స్ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశం వేగంగా అభివృద్ధి చెందుతోందని అన్నారు. 'ఒకే దేశం-ఒకే పన్ను-ఒకే మార్కెట్' విధానంతో అమలులోకి వచ్చిన జిఎస్టీ 2.0 ద్వారా 99 శాతం వస్తువులు సున్నా, 5 శాతం శ్లాబ్‌ల పరిధిలో ఉన్నాయని తెలిపారు. జిఎస్టీ పన్ను తగ్గింపుతో నిత్యావసరాల >>2



## కర్మయోగి మోడీ: డిసిఎం పవన్

**కర్నూలు, అక్టోబరు 16, ప్రభాత వార్త :** స్వార్థం లేని ప్రజా సేవకుడు నరేంద్ర మోడీ అని పవన్ కల్యాణ్ ప్రధానిని కొనియాడారు సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్ బహిరంగ సభలో డి.సిఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, దేశ సేవే పరమావధిగా ప్రజలకు సేవ చేస్తున్న ప్రధాని మోడీ నిజమైన కర్మయోగి అని పేర్కొన్నారు. ఆయన కేవలం ప్రభుత్వాన్ని నడిపే నేతగానే కాకుండా, భవిష్యత్ రెండు మూడు తరాల ప్రజలకు దిశానిర్దేశం చేస్తున్నారని అభిప్రాయపడ్డారు. ఆత్మనిర్భర్ భారత్ ద్వారా దేశాన్ని ప్రపంచ పటంలో గౌరవప్రదమైన స్థానంలో నిలబెట్టారని తెలిపారు. గూగుల్ వంటి అంతర్జాతీయ స్థాయి ప్రాజెక్టులు దేశానికి, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావడం మోడీ దూరదృష్టికి నిదర్శనమని అన్నారు. జిఎస్టీ 2.0 సంస్కరణలతో పేదలు, సామాన్యులకు భారీగా ప్రయోజనం కలుగుతోందని, జీవిత, ఆరోగ్య భీమా సహా నిత్యావసర వస్తువుల ధరలు తగ్గడం వల్ల ప్రజలు ఆదా చేసుకోగలుగుతున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం కనీసం 15 సంవత్సరాలపాటు కొనసాగాలని, పెట్టుబడులు మరియు పరిశ్రమల నమ్మకాన్ని దెబ్బతీయకుండా స్థిరమైన ప్రభుత్వాన్ని కొనసాగించేందుకు కూటమి సంకల్పబద్ధంగా పని చేస్తుందని పవన్ స్పష్టం చేశారు.



## జిఎస్‌టి సంస్కరణలతో రాష్ట్ర ప్రజలకు రూ. 8వేల కోట్ల లబ్ధి

### ఎపికి అన్నివిధాలా ప్రధాని మోడీ సహకారం

2లో

డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్‌తో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు: మంత్రి లోకేష్



17-10pg2exHMNWJQE 2_17-10pg2exHMNWJQE.qxd 10/16/2025 11:51 PM Page 1





గురువారం కర్నూలు సభలో ప్రధాని మోడీని సత్కరిస్తున్న సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్ కల్యాణ్. చిత్రంలో గవర్నర్ అబ్దుల్ నజీర్ ఉన్నారు

# అభివృద్ధి పనులను ప్రారంభించిన ప్రధాని మోడీ

## 'సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్' బహిరంగ సభ నుంచి వర్చువల్ గా ఐదు పనులకు శంకుస్థాపనలు, 8 ప్రాజెక్టుల ప్రారంభోత్సవం

## రెండు ప్రాజెక్టులు జాతికి అంకితం

**కర్నూలు, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్ బహిరంగ సభ వేదిక నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ విధానంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. మొత్తం రూ.13,429 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి రూ.9,449 కోట్ల విలువైన ఐదు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయగా, రూ.1,704 కోట్ల విలువైన ఎనిమిది ప్రాజెక్టులను ప్రారంభించారు. అదనంగా రూ.2,276 కోట్ల విలువైన రెండు ప్రధాన ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు. శంకుస్థాపనలు చేసిన ప్రాజెక్టులు: విద్యుత్ ట్రాన్స్ మిషన్ వ్యవస్థ - రూ.2,886 కోట్లు, ఓర్వకల్లు-కొప్పర్తి పారిశ్రామిక కారిడార్ - రూ.4,922 కోట్లు, కొత్త వలస-విజయనగరం మధ్య 4వ లైన్ - రూ.493 కోట్లు, పెందుర్తి-సింహాచలం నార్త్ రైల్వే ఫ్లైఓవర్ లైన్ - రూ.184 కోట్లు, సబ్బవరం-షీలానగర్ జాతీయ రహదారి - రూ.964 కోట్లు. **ప్రారంభించిన ప్రాజెక్టులు:** రేణిగుంట-కడప-మదనపల్లె రోడ్డు - రూ.82 కోట్లు, కడప-నెల్లూరు-చునియంపల్లి రోడ్లు - రూ.286 కోట్లు, కనిగిరి బైపాస్ రోడ్డు - రూ.70 కోట్లు, గుడివాడ-నూజెండ్ల వద్ద నాలుగు లేన్ల రోడ్ ఓవర్ బ్రిడ్జ్ - రూ.98 కోట్లు, కల్యాణదుర్గం-రాయదుర్గం-మొలకలమూరు రోడ్డు - రూ.13 కోట్లు, పీలేరు-కలసూర్ నాలుగు లేన్ల రోడ్డు - రూ.593 కోట్లు, నిమ్మకూరు తీనిలిలో నైట్ విజన్ గ్లాసుల ఉత్పత్తి కేంద్రం - రూ.362 కోట్లు, చిత్తూరు ఇండేన్ బాట్లింగ్ ప్లాంట్ - రూ.200 కోట్లు. **జాతికి అంకితం చేసిన ప్రాజెక్టులు:** కొత్తవలస-కొరాపుట్ రైల్వే డబ్లింగ్ పనులు - రూ.546 కోట్లు, శ్రీకాకుళం-అంగుల్ నేచురల్ గ్యాస్ పైప్‌లైన్ - రూ.1,730 కోట్లు. ఈ ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు, రవాణా, శక్తి రంగాల అభివృద్ధికి దోహదం చేస్తాయని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

# స్వర్ణాంధ్రతోనే వికసిత్ భారత్

>> జెండాలతో ప్రజలు స్వాగతం పలికారు.

బహిరంగ సభలో జిఎస్‌టి సంస్కరణలపై ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ..."ఆంధ్రప్రదేశ్ శాస్త్ర సాంకేతికంగా అభివృద్ధి చెందిన ప్రాంతం, యువత ఎంతో చైతన్యవంతులు. ఎపిలో విజన్ ఉన్న చంద్రబాబు, పవన్ కల్యాణ్ లాంటి నేతలు ఉన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా ఉంది. గత 16 నెలల్లో డబుల్ ఇంజన్ సర్కారు వల్ల ఎపిలో ప్రగతి వేగంగా జరుగుతోంది. ఢిల్లీ, అమరావతిలు రెండూ అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు వెళ్తున్నాయి. దేశ ఆర్థిక విప్లవానికి ఆంధ్రప్రదేశ్ ఓ కీలక ప్రాంతంగా ఉంది. సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం వేగంగా అభివృద్ధి దిశగా నడుస్తోంది. భారత్ దేశంతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రగతి వేగాన్ని ప్రపంచం గమనిస్తోంది. గూగుల్ లాంటి ఐటీ దిగ్గజం ఎపిలో అతిపెద్ద పెట్టుబడిని ప్రకటించింది. దేశపు తొలి అతిపెద్ద ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కేంద్రం విశాఖలో ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అమెరికా వెలుపల భారీ పెట్టుబడితో ఎపిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్ పెడుతున్నట్టు గూగుల్ సిఇఒ నాతో చెప్పారు. డేటా సెంటర్, ఫైబర్ ఆప్టిక్ నెట్‌వర్క్ లాంటి అత్యాధునిక మౌలిక సదుపాయాలు ఈ కేంద్రంలో ఏర్పాటు కాబోతున్నాయి. ప్రపంచ దేశాలను కలుపుతూ వేయనున్న సబ్ సీ కేబుల్ ద్వారా తూర్పు తీరం బలోపేతం అవుతుంది. విశాఖలో ఏర్పాటు కానున్న కనెక్టివిటీ హబ్ భారత్ కే కాదు ప్రపంచానికి సేవలందిస్తుంది. ఈ విషయంలో సిఎం చంద్రబాబు విజన్‌ను అభినందిస్తున్నాను. 21వ శతాబ్దపు మాన్యుఫాక్చరింగ్ కేంద్రంగా ప్రపంచ దేశాలు భారత్ వైపు చూస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారత్ ఉత్పత్తి కేంద్రంగా రూపుదిద్దుకుంటోంది. ఆత్మనిర్భర్ భారత్‌లో ఎపి కీలకంగా మారింది." అని ప్రధాని అన్నారు.

**ఆంధ్రప్రదేశ్ ప్రగతిని కాంగ్రెస్ నాశనం చేసింది**

కాంగ్రెస్ ప్రభుత్వాలు ఆంధ్రప్రదేశ్ ప్రగతిని నాశనం చేశాయి. ఎన్డీయే ప్రభుత్వ హయాంలో ఎపి ప్రగతి ద్వారాలు తెరుచుకుని వేగంగా అభివృద్ధి వైపు అడుగులు వేస్తోంది. దేశ ప్రగతికి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చాలా కీలకం. రాయలసీమ అభివృద్ధితోనే ఎపి అభివృద్ధి ఉంది. కర్నూలులో ప్రారంభించిన ప్రాజెక్టులు రాయలసీమ ప్రాంత ప్రగతికి సరికొత్త ద్వారాలు తెరుస్తాయి. పారిశ్రామిక అభివృద్ధి వేగంగా జరుగుతుంది. ఎపి వేగవంతమైన అభివృద్ధి కోసం కొప్పర్తి ఒర్వకల్ పారిశ్రామిక నోడ్‌ల ద్వారా వచ్చే పెట్టుబడులతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. రాయలసీమలోని ప్రతి జిల్లాలోనూ ఉద్యోగ అవకాశాలు మెరుగవుతాయి. ఆత్మనిర్భర్ భారత్‌కు సరికొత్త శక్తిగా ఎపి తయారవుతోంది. కృష్ణా జిల్లా నిమ్మకూరులో రక్షణ రంగానికి చెందిన నైట్ విజన్ గాగుల్స్, క్షి పణుల సెన్సార్లు, డ్రోన్ గార్డులను తయారు చేసే సంస్థ ఏర్పాటు కావడం ముదావహం. రక్షణ రంగ ఉత్పత్తుల ఎగుమతులు కూడా చేసేందుకు ఆస్కారం ఇస్తుంది. ఆపరేషన్ సింధూర్‌లో దేశంలో తయారైన ఉత్పత్తుల బలం ఏమిటో చూశాం. కర్నూలును భారత్ డ్రోన్ హబ్ తయారు చేయాలని ఎపి ప్రభుత్వం నిర్ణయించటం సంతోషం. ఆపరేషన్ సింధూర్ ద్వారా డ్రోన్ల పనితీరు ఏమిటో తెలియచెప్పింది. డ్రోన్ల తయారీ ద్వారా కర్నూలు భారత్‌కు ఓ గర్వకారణంగా నిలుస్తుంది." అని ప్రధాన మంత్రి చెప్పారు.

**ప్రారంభించిన ప్రాజెక్టులు ప్రగతికి మార్గాలు**

ఈ ప్రాజెక్టులన్నీ రాష్ట్రంలో కనెక్టివిటి బలోపేతం కావటంతో పాటు పరిశ్రమలను బలోపేతం చేస్తాయి. ఈ ప్రాజెక్టులతో కర్నూలుతో పాటు పరిసర ప్రాంతాలకు ప్రయోజనం కలుగుతుంది. దేశానికైనా, రాష్ట్రానికైనా ఇంధన భద్రత అవసరం. ప్రస్తుతం 3 వేల కోట్ల విలువైన ట్రాన్స్ మిషన్ ప్రాజెక్టులను ప్రారంభించాం. తద్వారా దేశ ఇంధన సామర్థ్యం పెరుగుతుంది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు బ్లాక్ అవుట్ లాంటి విద్యుత్ సంక్షోభాలు వచ్చాయి. తలసరి విద్యుత్ వినియోగం 1000 యూనిట్ల కంటే తక్కువే ఉంది. చాలా గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు కూడా లేని పరిస్థితి. ఇప్పుడు క్లీన్ ఎనర్జీ నుంచి మన అవసరాలకు తగినంత ఉత్పత్తిలో రికార్డులు సృష్టిస్తున్నాం. 1400 యూనిట్ల తలసరి విద్యుత్ వినియోగం ఇప్పుడు దేశంలో ఉంది. తగినంత విద్యుత్ దేశ ప్రజలకు లభ్యం అవుతోంది. శ్రీకాకుళం నుంచి ఆంగుల్ వరకూ గ్యాస్ పైప్ లైన్‌ను జాతికి అంకితం చేశాం. 20 వేల సిలెండర్ల సామర్థ్యంతో ఇండేన్ బాటిలింగ్ ప్లాంట్‌ను చిత్తూరులో ప్రారంభించాం. మల్టీమోడల్ ఇన్‌ఫ్రా ప్రాజెక్టులతో కనెక్టివిటీ పెంచుతున్నాం. సబ్బవరం నుంచి షీలా నగర్ వరకూ కొత్త హైవేతో కనెక్టివిటీ పెరిగింది. రైల్వే రంగంలో కొత్త యుగం ప్రారంభమైంది. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందేలా ప్రాజెక్టులను ప్రారంభించుకున్నాం. స్వాతంత్రం సాధించి వందేళ్లు పూర్తైన 2047 నాటికి దేశం వికసిత్ భారత్‌గా తయారవుతుంది. వికసిత్ భారత్ 2047 సాధన సంకల్పానికి స్వర్ణాంధ్ర లక్ష్యం మరింత బలం అందిస్తుంది." అని మోడీ వెల్లడించారు.

**ప్రజలకు మెరుగైన సేవలందించడమే లక్ష్యం**

పౌరులకు అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలనేది ఎన్డీయే ప్రభుత్వ నినాదం. ఈజ్ ఆఫ్ లివింగ్ అనే అధ్యాయం దేశంలో ప్రారంభమైంది. ప్రజల జీవితాలను సులభతరం చేసే సంకల్పంతో ఎన్డీయే పని చేస్తోంది. 12 లక్షల ఆదాయం ఉన్న ప్రతీ ఒక్కరికి పన్ను లేకుండా చేశాం. వృద్ధుల కోసం ఆయుష్మాన్ భారత్ లాంటి సదుపాయాలు కల్పిస్తున్నాం. సరిగ్గా నవరాత్రి ముందు జిఎస్‌టి సంస్కరణలు అమల్లోకి తీసుకువచ్చాం. ప్రజలపై పన్నుల భారం తొలగించాం. మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో జిఎస్‌టి పొదుపు ఉత్సవాన్ని పండుగలా చేసుకున్నారు. సూపర్ జిఎస్‌టి సూపర్ సేవింగ్స్ పేరిట కార్యక్రమాలు చేపట్టటం అభినందనీయం. ఈ జిఎస్‌టి సంస్కరణల వల్ల రూ.8 వేల కోట్ల మేర ప్రజలకు ఆదా అవటం సంతోషం. కానీ ఆ ప్రయోజనాలు అందరికీ అందాల్సి ఉంది... అప్పుడే అది సఫలమైనట్టు. 21వ శతాబ్దం భారత దేశానిది, 140 కోట్ల మంది భారతీయులది." అని ప్రధాని చెప్పారు.

**శ్రీశైల దర్శనం ఆనందాన్నిచ్చింది**

ఢిల్లీ నుంచి నుంచి నేరుగా కర్నూలు ఎయిర్ పోర్టుకు చేరుకున్న ప్రధాని నరేంద్ర మోడీకి గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్, సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్, బిజెపి ఎపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ సహా... వివిధ ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. కర్నూలు ఎయిర్ పోర్టు నుంచి సిఎం, డిప్యూటీ సిఎంలతో కలిసి శ్రీశైల దేవస్థానానికి హెలీకాప్టరులో వెళ్లారు. దేవస్థానంలో కొలువైన శ్రీశైల భ్రమరాంబిక, మల్లిఖార్జున స్వామి వార్లను ప్రధాని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీశైల క్షేత్రం విశేషాలను ప్రధాని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రధానికి వేదశీర్వాచనాలిచ్చి... తీర్థ ప్రసాదాలు అందించారు. ఆ తర్వాత ఛత్రపతి శివాజీ ధ్యాన మందిరాన్ని ప్రధాని సహా సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ సందర్శించారు. అక్కడున్న శిల్పాలను, చిత్రపటాల్లోని విశేషాలను ప్రధానికి నిర్వాహకులు వివరించారు. అనంతరం భ్రమరాంబిక గెస్ట్ హౌసులో ప్రధాని భోజన విరామం తీసుకున్నారు. ఆ తర్వాత హెలీకాప్టర్ ద్వారా కర్నూలులో సూపర్ సేవింగ్స్ సూపర్ జిఎస్‌టి బహిరంగ సభ ప్రాంగణానికి చేరుకున్నారు. సూపర్ జిఎస్‌టి సూపర్ సేవింగ్స్ ప్రచారంలో భాగంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలైన స్కూలు విద్యార్థులు అందించిన చిత్రపటాన్ని ప్రధాని అందుకున్నారు. రాయలసీమ ప్రాంతంలో కొలువైన అహోబిలం నర్సింహస్వామి, మహా నందీశ్వరుడు, మంత్రాలయం రాఘవేంద్ర స్వామి ప్రాశస్త్యాన్ని ప్రధాని తన ప్రసంగంలో గుర్తు చేసుకున్నారు. ద్వాదశ జ్యోతిర్లింగాలలో తొలి జ్యోతిర్లింగం ఉన్న సోమనాథ్ ఆలయం ఉన్న గుజరాత్‌లో తాను జన్మించానని.. విశ్వనాథుడి భూమి వారణాసిలో సేవచేసే అవకాశం దక్కిందని అన్నారు. రెండో జ్యోతిర్లింగం శ్రీశైల మల్లిఖార్జున స్వామిదని.. ఇప్పుడు శ్రీశైలం వచ్చి మల్లిఖార్జున స్వామి వారి ఆశీర్వచనాలు తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఛత్రపతి శివాజీ ధ్యాన మందిరాన్ని కూడా దర్శించానని ఛత్రపతి శివాజీ, అల్లమ్మ ప్రభు, అక్కమహాదేవి లాంటి శివభక్తులకు ప్రణామాలు తెలిపారు. ఉయ్యాలవాడ నర్సింహారెడ్డి లాంటి ధీరులకు నమస్కారం చేస్తున్నానని ప్రధాని అన్నారు. ఈ సూపర్ జిఎస్‌టి సూపర్ సేవింగ్స్ బహిరంగ సభలో గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ సహా పలువురు కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# జిఎస్‌టి సంస్కరణలతో రాష్ట్ర ప్రజలకు రూ. 8వేల కోట్ల లబ్ధి

## కర్నూలు సభలో మంత్రి నారా లోకేష్



గురువారం కర్నూలు ఎయిర్‌పోర్టులో ప్రధాని మోడీకి స్వాగతం పలుకుతున్న మంత్రి లోకేష్

**కర్నూలు, అక్టోబరు 16 ప్రభాతవార్త బ్యూరో:** ఆంధ్రప్రదేశ్ అన్నా, ఇక్కడి ప్రజలు అన్నా ప్రధాని మోడీకి అపారమైన ప్రేమ. 16నెలల్లో నాలుగుసార్లు రాష్ట్రానికి వచ్చారు, మనం అడిగిన అన్ని కోరికలు తీరుస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో నంబర్ 1 కావాలంటే ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరం. గుజరాత్‌లో ప్రభుత్వ కొనసాగింపు వల్లే ఆ రాష్ట్రం అభివృద్ధి చెందిందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. సూపర్ జిఎస్‌టి సూపర్ సేవింగ్స్ వేడుకల్లో భాగంగా కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరు చెక్ పోస్టు సమీపంలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోడీ ముఖ్యఅతిథిగా హాజరుకాగా, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి నారాలోకేష్ మాట్లాడుతూ... స్థిరమైన అభివృద్ధి సాధించాలంటే ప్రభుత్వ కొనసాగింపు అనేది ముఖ్యం. ప్రధాని నరేంద్ర మోడీ వరుసగా మూడుసార్లు ప్రధాని కావడం వల్లే ప్రపంచంలో 10నుంచి 4వ అతి పెద్ద ఎకానమీగా అభివృద్ధి చెందింది. సంక్షేమం -అభివృద్ధి ప్రజా ప్రభుత్వానికి జోడెద్దుల బండి లాంటివి, కూటమి ప్రభుత్వాన్ని కొనసాగిస్తే ఎపి అన్ని రంగాల్లో నంబర్ 1 కావడం గ్యారంటీ. పవర్ ఫుల్ పీపుల్ మేక్స్ పవర్ ఫ్లేసెస్. సూపర్ జిఎస్‌టి - సూపర్ సేవింగ్స్‌తో దసరా, దీపావళి కలిపి ఒకేసారి వచ్చినట్లుగా ఉంది. అలాంటి సూపర్ పండుగను 140 కోట్ల ప్రజలకు అందించారు మన ప్రధాని నమో. పేద, మధ్య తరగతి ప్రజలపై పన్నుల భారం తగ్గించారు. జీఎస్టీ తగ్గడంతో ప్రజలు పండగ చేసుకుంటున్నారు. పేద ప్రజల చిరునవ్వే మన నమోకి పండగ. జిఎస్‌టి తగ్గించాలని ప్రధాని నిర్ణయం తీసుకున్నతరువాత ఫైనాన్స్ మంత్రి కేశవ్‌వచ్చి దాదాపు 8 వేల కోట్లు నష్టపోతామని ముఖ్యమంత్రి చంద్రబాబుకి చెప్పారు. ప్రభుత్వానికి నష్టం వచ్చినా పర్వా లేదు ... పేద ప్రజలకు 8 వేలకోట్ల లాభం జరుగుతుంది కదా అని సిఎం అన్నారు. నమో ఏ నిర్ణయం తీసుకున్నా అది ప్రజల మంచి కోసమే, దానికి చంద్రబాబు సంపూర్ణ మద్దతు ఇస్తున్నారు.

కేంద్రంలో మన నమో ... రాష్ట్రంలో మన సిబిఎన్... ఇది డబుల్ ఇంజిన్ సర్కార్ కాదు డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్. ప్రధాని సహాయంతో విశాఖ ఉక్కును కాపాడుకున్నాం. విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటు చేసుకున్నాం. పోలవరం పనులు వేగవంతం అయ్యాయి. అమరావతి పనులు వేగంగా జరగడానికి, కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు సహకరిస్తున్నారు. నమో సహకారం వల్లే భారత్‌లో అతి పెద్ద స్టీల్ ప్లాంట్ ఆంధ్రప్రదేశ్‌కు వచ్చింది. గూగుల్, స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, కొప్పర్తి, ఓర్వకల్ ఇండస్ట్రియల్ నోడ్, బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటుకు కేంద్రం సహకరిస్తోంది. నమో అంటే విక్టరీ. ఆయన ఏ కార్యక్రమం ప్రారంభించినా విజయమే. గతంలో ఉగ్రవాద దాడులు జరిగినప్పుడు. మన దేశ ప్రభుత్వాలు యూఎన్ దగ్గరకో, ఇతర దేశాల దగ్గరకో వెళ్లి సాయం కోరేవారు. మన నమో రూటే సెపరేటు. పెహల్గావ్‌లో నమో కొట్టిన దెబ్బకి పాకిస్థాన్ దిమ్మ తిరిగిపోయింది. అమెరికా ట్యాక్సులు పెంచితే పెద్ద పెద్ద దేశాలు కూడా వణికిపోయాయి. నమో ఆత్మనిర్భర్ భారత్ వంటి కార్యక్రమాలతో ధైర్యంగా ముందుకు సాగుతున్నారు. నమోకి దేశ ప్రజలు అంటే నమ్మకం.. మనకి నమో అంటే నమ్మకం. ఆనమ్మకమే దేశాన్ని,రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తోందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# రాష్ట్రానికి డబుల్ బెనిఫిట్

>> వస్తువుల ధరలు తగ్గి పేద, మధ్యతరగతి వర్గాలకు పెద్ద ఉపశమనం కలిగిందని చెప్పారు. రైతులు, విద్యార్థులు, చిరువ్యాపారులు తదితర వర్గాలం దరికీ లబ్ధి చేకూరేలా సంస్కరణలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. జిఎస్టీ నెక్స్ట్‌జెన్ సంస్కరణలతో ప్రతి కుటుంబానికి సంవత్సరానికి రూ.15 వేల వరకు ఆదా అవుతోందని తెలిపారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఉన్న డబుల్ ఇంజన్ సర్కార్‌తో రాష్ట్రానికి 'డబుల్ బెనిఫిట్' లభించిందని ముఖ్యమంత్రి తెలిపారు. సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలతో పాటు సూపర్ జిఎస్టీతో ఆంధ్రప్రదేశ్ ప్రజలకు 'సూపర్ సేవింగ్స్' అందాయని పేర్కొన్నారు. మెగా డిఎస్సీ, పిఎం కిసాన్-అన్నదాత సుఖీభవ, స్త్రీశక్తి, తల్లికివందనం, దీపం-2.0, పెన్షన్ పంపిణీ వంటి పథకాల ద్వారా రాష్ట్రం సంక్షేమ దిశగా దూసుకెళ్తోందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ సూచించిన "స్వదేశీ' మంత్రం భారత ఆర్థికవ్యవస్థకు బ్రహ్మాస్త్రంగా మారిందని, 'గర్వ్ సే కహో, యే స్వదేశీ హై' నినాదాన్ని ఆంధ్రప్రదేశ్ స్ఫూర్తిగా స్వీకరించిందని తెలిపారు. ప్రధానిమోడీ 25 యేళ్ల ప్రజాసేవా ప్రస్థానాన్ని విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా ఆయనను ప్రశంసిస్తూ,'21వ శతాబ్దపు నేత నరేంద్ర మోడీ దేశాన్ని వికసిత్ భారత్ వైపు నడిపిస్తున్నారు" అని సిఎం పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్‌ద్వారా భారత సైనిక సత్తాను ప్రపంచానికి చాటారని చెప్పారు. స్వదేశీ స్ఫూర్తితో దేశ అభివృద్ధికి ప్రధాని మోడీ తీసుకున్న నిర్ణయాలు చారిత్రాత్మకమని చంద్రబాబు అన్నారు. సెమి కండక్టర్ల నుంచి శాటిలైట్ల వరకు స్వదేశీ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. కేంద్రం సహకారంతో అమరావతిని నిలబెట్టామని, పోలవరాన్ని గాడిన పెట్టామని, విశాఖ ఉక్కును బలోపేతం చేశామని, విశాఖలో గూగుల్ ఎఐ డేటా హబ్‌తో పాటు సెమికండక్టర్ యూనిట్, క్వాంటంవ్యాలీ వంటి ప్రాజెక్టులు ఏర్పడుతున్నాయని తెలిపారు. రాయలసీమలో హైకోర్టు బెంచ్ త్వరలో ఏర్పాటు కానుందని, ప్రాంతం జలకళ సంతరించుకున్నదని, స్టీల్, స్పేస్, డిఫెన్స్, ఏరోస్పేస్, ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, డ్రోన్స్, గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, సిమెంట్ పరిశ్రమలు రాయలసీమలో అభివృద్ధి చెందుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో విద్యుత్, రైల్వే, హైవే, రక్షణ రంగాలకు చెందిన రూ.13,430 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని మోడీ శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసినట్లు తెలిపారు. అలాగే రూ.4,922 కోట్ల విలువైన కొప్పర్తి, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్స్‌కు శంకుస్థాపన చేసినట్లు వివరించారు. దేశ ప్రగతికి ప్రధాని మోడీకి మరింత శక్తి లభించాలని శ్రీశైల భ్రమరాంబ మల్లిఖార్జున స్వామిని ప్రార్థిస్తున్నానని ముఖ్యమంత్రి అన్నారు. వికసిత భారత లక్ష్యం సాకారం కావాలని ఆకాంక్షిస్తూ, రాబోయే బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# వారం - వర్జ్యం

17-10-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, కృష్ణపక్షం
ఏకాదశి ఉ.11.14
మఖ మ.2.00
వర్జ్యం : రా.10.35-12.17
దు.ఉ.9.56-10.43, 2)మ.12.17-మ.1.04
శుభసమయం : ఉ.8.20-9.00
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** ఇంటి యందు శుభకార్యాలు దిగ్విజయంగా పూర్తి చేస్తారు.

**వృషభం:** నూతన విద్యావకాశాలు లాభిస్తాయి. భాగస్వామ్య వ్యాపారంలో అభివృద్ధి సాధిస్తారు.

**మిథునం:** ఇంటిలో ఒకరి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. ప్రయాణాలు.

**కర్కాటకం :** ఏపనిని చేపట్టినా ఆటంకాలు ఎదురై చికాకు కలిగిస్తాయి.

**సింహం:** దీర్ఘకాలిక ఋణాలు తీరి కొంత ఊపిరిపీల్చుకుంటారు.

**కన్య :** సాంకేతిక, పరిశోధన విషయాలపై ఆసక్తి చూపుతారు.

**తుల :** వ్యాపారాలలో స్వల్ప మార్పు చోటు చేసుకుంటాయి.

**వృశ్చికం:** క్రయ, విక్రయాలలో అనుకున్నంతగా లాభాలు పొందలేక పోవచ్చు.

**ధనుస్సు:** సన్నిహితుల నుండి అందిన సమాచారం కొంత ఆందోళనకు గురిచేస్తుంది.

**మకరం:** పనులు నిదానంగా పూర్తి చేస్తారు. ఉద్యోగ యత్నాలు సాగిస్తారు.

**కుంభం:** నూతన ఒప్పందాలు చేసుకుంటారు. బంధువులను కలుస్తారు.

**మీనం :** వివాదాలకు దూరంగా వుండండి. ఉద్యోగులకు స్థానచలనం ఉంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# నవంబరు 2 నుంచి సిఎం చంద్రబాబు లండన్ పర్యటన

**విజయవాడ,అక్టోబరు 16,పభాతవార్త ప్రతినిథి:** ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మరో విదేశీ పర్యటనకు సిద్ధమవుతున్నారు. వచ్చే నెల ఆయన లండన్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటనకు సంబంధించిన షెడ్యూల్‌ను అధికారులు అధికారికంగా ధృవీకరించారు. నవంబర్ 2వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు లండన్‌కు బయల్దేరుతారు. ఈ పర్యటన మూడు రోజుల పాటు కొనసాగనుంది. ఈ సందర్భంగా ఆయన పలువురు ప్రముఖ పారిశ్రామికవేత్తలు, అంతర్జాతీయ పెట్టుబడిదారులతో సమావేశం కానున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న సానుకూల వాతావరణాన్ని, ప్రభుత్వ విధానాలను, అందుబాటులో ఉన్న అవకాశాలను వారికి వివరించనున్నారు. వచ్చే నెల విశాఖపట్నంలో జరగబోయే సిఐఐ పారిశ్రామిక సదస్సు ద్వారా రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో, సదస్సుకు ముందే కీలకమైన పారిశ్రామికవేత్తలను కలిసి ఏపీకి ఆహ్వానించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. తన లండన్ పర్యటనలో భాగంగా అక్కడి పారిశ్రామిక దిగ్గజాలను విశాఖ సదస్సుకు ప్రత్యేకంగా ఆహ్వానించనున్నారు. ఈ ముందస్తు పర్యటన సీఐఐ సదస్సు విజయవంతం కావడానికి, రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకురావడానికి దోహదపడుతుందని అధికారులు భావిస్తున్నారు.

# రాష్ట్రానికి కేంద్రం మరో నజరానా రూ.21,800 కోట్ల గ్రీన్ ఎనర్జీ కారిడార్‌కు ఆమోదం!

**విజయవాడ,అక్టోబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రం ప్రభుత్వం నుంచి మరో శుభవార్త చెప్పింది. ఏకంగా రూ.21,800 కోట్ల గ్రీన్ ఎనర్జీ కారిడార్‌కు కేంద్రం ఆమోదం తెలిపింది. కేంద్ర విద్యుత్ నియంత్రణ మండలి రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ కారిడార్-3 ప్రాజెక్టుకు ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు కింద రూ.21,800 కోట్ల భారీ విద్యుత్ లైన్ల వ్యవస్థ ఏర్పాటు చేయబడనుంది. అనంతపురంనుంచి నెల్లూరు జిల్లా రామాయపట్నం వరకు ఈ లైన్లు విస్తరించనున్నాయి. దీని ద్వారా రాయలసీమలో ఉత్పత్తి అయ్యే సోలార్, విండ్ వంటి పునరుత్పాదక విద్యుత్‌ను ఉత్తరాంధ్ర ప్రాంతాలకు తరలించవచ్చు. ఇది రాష్ట్రంలో విద్యుత్ పంపిణీ వ్యవస్థను బలోపేతం చేస్తుంది.

రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును 'గ్రీన్ ఎనర్జీ కారిడార్-3' కింద కేంద్రానికి ప్రతిపాదించింది. మొత్తం రూ.28,000 కోట్ల అంచనాతో ప్రాజెక్టు సమర్పించగా, సిఇఆర్‌సి పరిశీలించి రూ.21,800 కోట్లకే ఆమోదంతెలిపింది. ఇందులో కేంద్రం 30శాతం గ్రాంట్ (సుమారు రూ.6,540 కోట్లు) కింద అందించనుంది. మిగిలిన వ్యయం అయిన రూ.15 వేల కోట్లను ఏపీ ట్రాన్స్‌కో భరించనుంది. ఈ పనులు 2026-27లో ప్రారంభమై రెండు సంవత్సరాల్లో పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రణాళిక సిద్ధమవుతోంది.

ఈ ప్రాజెక్టు కింద సుమారు 350 కిలోమీటర్ల మేర కొత్త విద్యుత్ పంపిణీ లైన్లు ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 72,000 మెగావాట్ల సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయి. వీటిలో అధిక భాగం రాయలసీమ ప్రాంతంలోనే ఉండటంతో, అక్కడ ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను ఉత్తరాంధ్రకు తరలించడం ప్రధాన లక్ష్యంగా ఉంది. పవర్ గ్రిడ్ కార్పొరేషన్ లైన్లను ఉపయోగిస్తే అధిక ఛార్జీలు చెల్లించాల్సి వస్తుందని, ట్రాన్స్‌కో స్వంత నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే 'గ్రీన్ ఎనర్జీ కారిడార్-1' కింద అనంతపురం జిల్లాలో ట్రాన్స్‌కో నెట్‌వర్క్ అభివృద్ధి చేసింది. ఇప్పుడు ఆ నెట్‌వర్క్‌ను మరింత విస్తరించి, జిఇసి-3 కింద కొత్త లైన్లు ఏర్పాటు చేయబోతున్నారు. ఇది పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని పెంచడమే కాకుండా, విద్యుత్ సరఫరా ఖర్చులను తగ్గించడంలోనూ సహాయపడుతుంది. రాష్ట్రంలోని కొత్త పరిశ్రమలు, ముఖ్యంగా రాయలసీమలో ఏర్పడే ఫ్యాక్టరీలు మరియు పరిశ్రమలు ఈ ప్రాజెక్టు ద్వారా పెద్ద స్థాయిలో లబ్ధి పొందుతాయి. ప్రధాని నరేంద్ర మోడీ గురువారం ఎపిలో పర్యటించిన సందర్భంగా కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందంటున్నారు. ఇక రామాయపట్నం నుంచి కాకినాడ, విశాఖపట్నం వరకు ఈ నెట్‌వర్క్ విస్తరణ కొనసాగుతుంది. దీని ద్వారా ఉత్తరాంధ్ర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా మరింత సులభతరం అవుతుంది. విశాఖలోని గూగుల్ డేటా సెంటర్, కర్నూలు జిల్లా రిలయన్స్ ఫుడ్ పార్క్, తిరుపతిలోని ఎలక్ట్రానిక్ కంపెనీలు ఈ కొత్త లైన్ ద్వారా విద్యుత్ పొందనున్నాయి.

# మల్లన్న సన్నిధిలో ప్రధాని మోడీ

## శ్రీశైలంలో ప్రత్యేక పూజలు

### 8 వేల మంది శివసేవకులతో ఘన స్వాగతం

### ప్రధాని వెంట ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి



శ్రీశైల మల్లన్న ఆలయంలో ప్రధాని మోడీకి తీర్థప్రసాదాలు అందజేస్తున్న అర్చక స్వాములు

**నంద్యాల, అక్టోబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధాని నరేంద్ర మోడీ శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివారిని దర్శించుకున్నారు. గురువారం ఉదయం శ్రీశైలం చేరుకున్న ఆయన భ్రమరాంబ గెస్ట్ హౌస్‌లో కొద్దిసేపు విశ్రాంతి తీసుకున్నారు. అక్కడ నుండి బయలుదేరిన ప్రధాని నంది మండపం సర్కిల్ ద్వారా దేవాలయ ప్రాంగణంలోని గంగాధర మండపం వైపు ముందుకు సాగారు. మార్గమంతా సుమారు 8,000 మంది శివసేవకులు కాషాయ వస్త్రధారణలో 'హరహర మహాదేవ' నినాదాలతో ప్రధానమంత్రికి ఘన స్వాగతం పలికారు. దేవస్థానం ప్రధాన ద్వారం వద్ద వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, ప్రధానమంత్రి, సిఎం, చంద్రబాబు, డి.సిఎం పవన్ కల్యాణ్‌లకు విభూతి, కుంకుమ ధరింపజేసి ఆలయ అంతర్భాగానికి ఆహ్వానించారు. మొదట ధ్వజస్తంభ నమస్కారం, శివ సంకల్పం అనంతరం రత్నగర్భ గణపతి పూజ నిర్వహించారు. అనంతరం శ్రీ మల్లికార్జున స్వామి జ్యోతిర్లింగానికి రుద్రాభిషేకం, బిల్వార్చన, పుష్పార్చన, మహా మంగళహారతి, మంత్రపుష్పార్చనలు నిర్వహించి దర్శనం చేశారు. తరువాత నందీశ్వర దర్శనం చేసి అర్చకులచే తీర్థప్రసాదం స్వీకరించారు. తదుపరి మల్లికాగుండం వద్ద గర్భాలయ శిఖర దర్శనం అనంతరం శ్రీ భ్రమరాంబ అమ్మవారి ఆలయానికి చేరిన ప్రధానమంత్రి శ్రీ చక్రమునకు కుంకుమార్చన, షోడశోపచార పూజలు నిర్వహించి అమ్మవారి హారతి స్వీకరించారు. వేదాశీర్వచన మండపంలో వేదపండితులు చతుర్వేద ఆశీర్వచన నిర్వహించి తీర్థప్రసాదాలు సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీస్వామి, అమ్మవార్ల చిత్రపటాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లు ప్రధానికి అందజేశారు. అనంతరం ప్రధాని మోడీ శ్రీశైలంలో గల శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారు. ప్రధానితో పాటు సిఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా ఆలయ దర్శనంలో పాల్గొన్నారు.

17-10Pg3 ONG 3 ONG_17-10Pg3 ONG.qxd 10/17/2025 12:31 AM Page 1



# పార్వతీపురం వైద్య కళాశాల నిర్మాణం జరుగుతున్నట్లు

# నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం

- నర్సీపట్నం పర్యటనలో జగన్ వ్యాఖ్యలపై మంత్రి సత్యకుమార్ యాదవ్ సవాల్
- లేకుంటే ముక్కు నేలకు రుద్ది జగన్ క్షమాపణలు చెప్పాలని మంత్రి డిమాండ్



**ప్రభాతవార్త విశాఖపట్నం** నూతన ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణాలకు సంబంధించి తన సహజ లక్షణమైన అసత్యాలను వల్లెవేసి ప్రజలను తప్పుదోవ పట్టించడానికి మాజీ సీఎం జగన్‌రెడ్డి విఫలమైన కృషి చేశారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. నర్సీపట్నం పర్యటన సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మంత్రి తీవ్ర ఆక్షేపణ తెలిపారు. భూసేకరణే జరగలేదు...నిర్మాణ పనులెక్క? పార్వతీపురం ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నట్లు, అందుకు సంబంధించిన ఫోటోలను పరిశీలిస్తే ఈ విషయం వెల్లడవుతుందని మాజీ సిఎం వ్యాఖ్యానించడాన్ని మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్రంగా ఖండించారు. ఈ కాలేజీకి సంబంధించి అధికారంలో నుండి వైదొలగే దాకా జగన్‌రెడ్డి కనీసం భూసేకరణ కూడా చేయలేదని...ఈ వాస్తవాన్ని విస్మరించి ఆ కాలేజీ నిర్మాణంలో ఉన్నట్లు పట్టపగలు, బహిరంగంగా అబద్ధాలు చెప్పడం జగన్ కే సాధ్యమని మంత్రి నేడొక ప్రకటనలో ఎద్దేవా చేశారు. నేను రాజీనామాకు సిద్ధం...నీవు క్షమాపణలు చెప్పగలవా? పార్వతీపురం ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణానికి సంబంధించి వాస్తవాల్ని వెలుగులోకి తేవడానికి మాజీ సిఎం తనకు ఇష్టమైన వారితో నిజ నిర్ధారణ కమిటీ ఏర్పాటు చేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచించారు. ఆ కమిటీ వాస్తవాల్ని పరిశీలించి భూసేకరణ జరిగి, నిర్మాణ పనులు జరుగుతున్నాయని నిర్ధారిస్తే...తాను వెంటనే మంత్రి పదవికి రాజీనామా చేస్తానని, లేకుంటే జగన్‌రెడ్డి తన ముక్కును నేలకు రుద్ది క్షమాపణలు తెలపాలని మంత్రి సూచించారు. ఈ సవాల్ ను స్వీకరించే నిజాయితీ, ధైర్యముంటే జగన్‌రెడ్డి వెంటనే స్పందించాలని మంత్రి డిమాండ్ చేశారు. ఈ ప్రతిపాదనపై ఆయన స్పందించకుంటే పార్వతీపురం కళాశాల విషయంలో జగన్‌రెడ్డి ఉద్దేశపూర్వకంగానే ప్రజలను తప్పుదోవ పట్టించడానికి పూనుకున్నారని భావించాల్సి ఉంటుందని మంత్రి తెలిపారు. పిపిపి విధానంలో కొన్ని వైద్య కళాశాలల నిర్మాణంపై మాజీ సిఎం జగన్‌రెడ్డి పూర్తిగా అసత్యాల పునాదులపై ప్రజలను తప్పుదోవ పట్టించడానికి అనుసరిస్తున్న కుట్ర పూరిత ధోరణికి పార్వతీపురం కాలేజీ నిర్మాణం గురించి ఆయన వ్యాఖ్యలు అద్దంపడుతున్నాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. ప్రజలందరినీ కొంత కాలం, కొంత మందిని పూర్తికాలం మోసగించవచ్చు కానీ....అందరినీ ఎల్లకాలం యామార్చలేమన్న విషయాన్ని జగన్‌రెడ్డి ఇప్పటికైనా గుర్తించాలని మంత్రి అన్నారు. నీవెంత ఖర్చు పెట్టావు.... జగన్‌రెడ్డీమొత్తం 17 ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణ వ్యయం రూ.8,480 కోట్లలో...తాను అధికారంలోనుంచి వైదొలగేనాటికి రూ.3,000 కోట్లు ఖర్చు చేశానని,

కూటమి ప్రభుత్వం ఏడాదికి రూ.1,000 కోట్లు ఖర్చు చేసి మొత్తం నిర్మాణ పనులను పూర్తి చేయలేదా అని జగన్ ప్రశ్నించడంలోని అనౌచిత్యాన్ని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఎత్తిచూపారు.

## విజయవాడలో భారీగా స్టెరాయిడ్స్ స్వాధీనం

**విజయవాడ,అక్టోబరు15,ప్రభాతవార్తప్రతినిధి:**నగరంలో భారీగా స్టెరాయిడ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఎనీడైమ్ ఫిట్నెస్ సెంటర్‌లో స్టెరాయిడ్స్‌తో రసూల్ అనే యువకుడు పట్టుబడ్డాడు. జిమ్‌కి వచ్చే యువతకు స్టెరాయిడ్స్ సప్లై చేస్తున్నట్లు పోలీసులు గతుర్తించారు. ఈగల్,టాస్క్‌ఫోర్స్ బృందాలు సంయుక్తంగా దాడులు చేశాయి. నగరం లోని పలు జిమ్‌లకు కూడ రసూల్ స్టెరాయిడ్స్ సప్లై చేస్తున్నట్లు గుర్తించారు. సమీర్ అనే హెల్త్ సప్లిమెంట్స్ అమ్మే వ్యక్తితో కలిసి స్టెరాయిడ్స్ అమ్ముతున్నట్లు గుర్తించారు.

పరారీలో సమీర్ స్నేహితుడు సునీల్‌కోసం పోలీసులు గాలిస్తున్నారు. సునీల్,రసూల్ కలిసి స్టెరాయిడ్స్ అమ్మకాలు చేస్తున్నట్లు పోలీసులు నిర్ధారించారు.

## నకిలీ మద్యం కేసులో అడ్డంగా దొరికిపోయిన చంద్రబాబు : సజ్జల

- రాష్ట్ర మంతటా నకిలీ మద్యం ఉంది - ఎక్కడో ఒకచోట అయితే యాప్ పెట్టాల్సిన అవసరం ఏముంది?



**విజయవాడ,అక్టోబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** నకిలీ మద్యం కేసులో అడ్డంగా దొరికిపోయామనే భయం చంద్రబాబుకు పట్టుకుందని వైసీపీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర అనుబంధ విభాగాల అధ్యక్షుల సమావేశం జరిగింది...సజ్జల రామకృష్ణారెడ్డితో పాటు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు లేళ్ళ అప్పిరెడ్డి,ఆలూరు సాంబశివారెడ్డి,పలువురు ఇతర నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సజ్జల మాట్లాడుతూ...వైసీపీకి 18 నుంచి 20 లక్షల మంది క్రియాశీల క్షేత్రస్థాయి నాయకత్వం ఉంది....పార్టీ సంస్థాగత నిర్మాణంపై జగన్ ఆలోచనలు,బ్లూ ప్రింట్‌ను మనం అమలు చేయాలి...వైసీపీ అనుబంధ విభాగాలన్నీ చిత్తశుద్ధిగా పనిచేయాలి...ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేస్తున్న రచ్చబండ,కోటి సంతకాల సేకరణ కార్యక్రమాలకు అనూహ్య స్పందన వస్తుందన్నారు. ఇక,ఏపీలో నకిలీ మద్యం ఏరులై పారుతోంది...జగన్ పాలనలో డెలివరీ సిస్టం,డిస్ట్రిబ్యూషన్ సిస్టంలను ఏర్పాటు చేసి సంక్షేమాన్ని ప్రజల ముంగిట్లోకి తీసుకెళ్తే...చంద్రబాబుది రివర్స్ పాలన అన్నారు సజ్జల...చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గాలను గట్టిగా ఎదుర్కోవాలి. మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వల్ల ఏపీ లోని అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేసేలా చంద్రబాబు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. క్షేత్రస్థాయిలో కూడా మన అనుబంధ విభాగాలు ఫోకస్‌గా పనిచేయాలి. ప్రధానంగా 7 అనుబంధ విభాగాలు కీలకపాత్ర పోషించాలి.

పార్టీ లైన్‌ను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళడానికి అనుబంధ విభాగాలదే ప్రధాన పాత్ర అన్నారు. సొసైటీకి ఎలా మంచి చేయాలని తపన పడే నాయకుడు వైఎస్ జగన్ అన్నారు సజ్జల...మరోవైపు,నకిలీ మద్యం కేసులో అడ్డంగా దొరికిపోయామనే భయం చంద్రబాబుకు ఉంది...కల్తీ మద్యం కోసం యాప్ పెట్టారంటేనే అర్థం చేసుకోవాలి అన్నారు...రాష్ట్రమంతటా నకిలీ మద్యం ఉంది,ఎక్కడో ఒకచోట అయితే యాప్ పెట్టాల్సిన అవసరం ఏముంది? అని ప్రశ్నించారు. అంతే కాదు బెల్ట్ షాపులు ఉన్నాయని ఒప్పుకున్నారని...నకిలీ మద్యం బయటపడగానే ఒకరు ఆఫ్రికా నుంచి దిగుతారు..ఇతడికి రెడ్ కార్పెట్ స్వాగతం పలుకుతారు..జోగి రమేష్ మమ్మల్ని నడిపారని చెప్పారని సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు.

## లిక్కరు స్కామ్‌లో నిందితులకు 24 వరకు రిమాండ్



**విజయవాడ,అక్టోబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** లిక్కరు స్కామ్‌లో నిందితులకు ఈనెల 24 వరకు రిమాండ్ పొడిగిస్తూ విజయవాడ ఏసీబీ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. నిందితులకు నేటితో రిమాండ్ గడువు ముగియనుండటంతో నిందితులను కోర్టులో హాజరుపరిచింది. విచారణ జరిపిన న్యాయస్థానం నిందితులకు రిమాండ్ పొడిగించింది. ఈ కేసులో మొత్తం ఇప్పటివరకూ 12 మంది అరెస్ట్ కాగా ఐదుగురు బెయిల్‌పై విడుదలయ్యారు. ఏడుగురు నిందితులు విజయవాడ, గుంటూరు జిల్లా జైళ్లలో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు. బెయిల్ పొందిన నలుగురు నిందితులు ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, మిథున్‌రెడ్డి, దిలీప్ కోర్టుకు హాజరుకాలేదు. వీరికి సంబంధించి వారి తరఫు న్యాయవాదులు ఆబ్‌సెంట్ పిటిషన్ దాఖలు చేశారు. మద్యం కుంభకోణం రిమాండ్ ఖైదీలను కోర్టుకు తరలించారు. మద్యం కుంభకోణం కేసులో రాజ్ కేసిరెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, వెంకటేష్ నాయుడు, బూనేటి చాణక్య,

సజ్జల శ్రీధర్ రెడ్డిలు రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. జ్యుడీషియల్ రిమాండ్ గడువు నేటితో ముగియడంతో విజయవాడ జిల్లా నుంచి ఐదుగురు నిందితులను కోర్టులో హాజరు పరిచేందుకు తరలించారు. మరో ఇద్దరు నిందితులు నవీన్ కృష్ణ ,

బాలాజీ కుమార్ యాదవ్ గుంటూరు జైలు నుంచి అధికారులు కోర్టుకు తరలించారు.

## టిడిపి నేతలు నకిలీ మద్యాన్ని కుటీర పరిశ్రమగా నడిపిస్తున్నారు : మాజీ మంత్రి జోగి రమేష్



**విజయవాడ,అక్టోబరు 16,పభాతవార్త ప్రతినిధి:**టిడిపి నేతల నకిలీ మద్యాన్ని ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారని...ఆ మకిలిని తనకు అంటగట్టాలని చూస్తున్నారని మాజీ మంత్రి జోగి రమేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై దుష్ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం విజయవాడ లోని ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు ఫేక్ న్యూస్‌తో రోజుకో అబద్ధం ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. తాను లై డిటెక్టర్ పరీక్షకు సిద్ధంగా ఉన్నానని వెల్లడించారు. ఇబ్రహీంపట్నంలో పట్టినంత మాత్రాన జనార్ధన్‌రావుతో తనకు సంబంధం ఉన్నట్లేనా అని ప్రశ్నించారు. సిట్ అధికారులు నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని కోరారు. జనార్ధన్‌రావు వెనుక టిడిపి ఉందని ఆరోపించారు. నకిలీ మద్యం కేసు ప్రధాన నిందితుడు జనార్ధన్‌రావుతో తనకు సంబంధాలు ఉన్నట్లు నిరూపిస్తే ఎలాంటి శిక్షకైనా సిద్ధమని మాజీ మంత్రి వైఎస్సార్‌సీపీ నేత జోగి రమేష్ సిఎం చంద్రబాబునాయుడికి సవాల్ విసిరారు. ఈ విషయంలో చిత్తశుద్ధి నిరూపించుకోవాల్సిన విసం తనకు లేదని...అయితే తీవ్ర ఆరోపణల నేపథ్యంలో లై డిటెక్టర్ పరీక్షలకు తకూడ తాను సిద్ధమని అన్నారాయన. బుధవారం తాడేపల్లి లోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ...నారా వారి సారాను చంద్రబాబు ఏరులై పారిస్తున్నారు. టీడీపీ నేతలు నకిలీ మద్యాన్ని కటీర పరిశ్రమలా నడిపిస్తున్నారు. టీడీపీ నేత జనార్ధన్‌రావుతో నేనను ఎలాంటి ఛాటింగ్ చేయలేదు.

## అటవీ అభివృద్ధి సంస్థ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల నియామకం

**విజయవాడ,అక్టోబరు 16,ప్రభాత వార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వం పునన్నియమించింది. అటవీ అభివృద్ధి సంస్థ ఎండీ, అటవీశాఖ ముఖ్య కార్యదర్శి ఉత్పత్తి విభాగం పీసీసీఎఫ్,ఆర్థిక శాఖ కార్యదర్శి,కేంద్ర పర్యావరణ,అటవీ మంత్రిత్వశాఖకు చెందిన డిప్యూటీ డైరెక్టర్ జనరల్‌ను దీనిలో అధికారిక డైరెక్టర్లుగా నియమించింది. పాతపట్నం నియోజకవర్గానికి చెందిన గేదెల చైతన్య,మంగళగిరి నియోజకవర్గానికి చెందిన జి.నాగేశ్వరరావు,పాలకొల్లుకు చెందిన మల్లా వెంకటమురళీ,రాయచోటికి చెందిన ఎర్రగొల్ల రెడ్డయ్య,విజయవాడ తూర్పు నియోజక వర్గానికి చెందిన గద్దె వెంకటేశ్వరప్రసాద్‌ను అధికారేతర డైరెక్టర్లుగా నియమించింది. ఈ మేరకు మొత్తం 10 మందితో బోర్డు ఏర్పాటు చేస్తూ అటవీశాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

## ఎపిలో ఒక్కసారిగా మారిన వాతావరణం

- 48గంటల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు

**విజయవాడ,అక్టోబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. దేశవ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు నిష్క్రమించినట్లు వాతావరణ శాఖ ప్రకటించింది. ఈ క్రమంలో ఏపీ సహా దక్షిణాది రాష్ట్రాల్లోకి ఈశాన్య రుతుపవనాలు ప్రవేశించినట్లు అధికారులు చెబుతున్నారు.. ఈ మార్పు ప్రభావంతో రాబోయే రెండు రోజులు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇదే సందర్భంలో దక్షిణ భారతదేశం దాని ప్రక్కనే ఉన్న మధ్య బంగాళాఖాతంలో తూర్పు , ఈశాన్య గాలులు ప్రారంభమవడంతో పాటు, ఈశాన్య రుతుపవనాల వర్షపాతం అదే సమయంలో ఆగ్నేయ ద్వీపకల్ప ప్రాంతంలో ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఈ సమయంలో బంగాళాఖాతంలో తుఫానులు ఏర్పడే అవకాశం ఉంటుంది అన్నారు. ఈ సీజన్‌లో దక్షిణ కోస్తా ఆంధ్ర ప్రదేశ్ , రాయలసీమ అధిక వర్షాలు ఉంటాయి అన్నారు. ఈశాన్య రుతుపవనాల రాకతో ఆంధ్రప్రదేశ్, యానాం మీదుగా తూర్పు, ఈశాన్య గాలులు వీస్తున్నాయి. ఈ ఈశాన్య రుతుపవనాలు సందర్భంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకూ ఆంధ్రప్రదేశ్, యానాంలలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు, ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశం ఉందని విశాఖ వాతావరణ శాఖ అధికారి తెలుపుతున్నారు. భారీ వర్షాలు ఒకటి, రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. వాతావరణ శాఖ సూచనల ప్రకారం, రానున్న 48 గంటల్లో దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు పడనున్నాయి. ముఖ్యంగా ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. అలాగే, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు నమోదవుతాయని పేర్కొంది. దక్షిణ కోస్తా తీరం వెంబడి గంటకు 35 నుంచి 45 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం ఉందని అధికారులు అప్రమత్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాల హెచ్చరికలు జారీ చేశారు. తమిళనాడు తీర ప్రాంతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం కారణంగా వాతావరణం ఒక్కసారిగా మారిపోతోందని తెలిపారు. ఈ ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురవనున్నాయని హెచ్చరించారు. వాతావరణ శాఖ అధికారుల వివరాల ప్రకారం, రానున్న నాలుగు రోజుల పాటు దక్షిణ కోస్తా ప్రాంతం నుంచి ఉత్తరాంధ్ర జిల్లాల వరకూ పలు చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉంది.

## మద్యం షాపుల జియో కోఆర్డినేషన్ చేసే బాధ్యత గ్రామ సచివాలయాలకు !

**విజయవాడ,అక్టోబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం షాపుల భౌగోళిక అక్షాంశం, రేఖాంశ స్థానాలను జియో కోఆర్డినేషన్ చేసే బాధ్యతల నిర్వహణపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో గ్రామ, వార్డు సచివాలయ శాఖకు ప్రభుత్వం అప్పజెప్పింది. ఈ నేపథ్యంలో డిజిఒ, డిడిఒ, ఎంపిడిఒ, మున్సిపల్ కమిషనర్లు అందరూ రాష్ట్రంలోని అన్ని మద్యం షాపుల జియో కోఆర్డినేషన్ పనిని వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని గ్రామ, వార్డు సచివాలయశాఖ డైరెక్టర్ శివప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.

## డిజిపి నియామకంలో కోర్టు ధిక్కరణ: ప్రభుత్వానికి సుప్రీం నోటీసులు

**విజయవాడ,అక్టోబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** డీజీపీ నియామకం విషయంలో దాఖలైన కోర్టు ధిక్కరణ కేసులో సుప్రీం కోర్టు ఆంధ్రప్రదేశ్ ప్రభుతానికి నోటీసులు జారీ చేసింది. ప్రకాష్‌సింగ్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు విరుద్ధంగా వ్యవహరించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపై కోర్టు ధిక్కరణ కింద చర్యలు తీసుకోవాలని కోరుతూ కాకినాడలోని హెల్ప్ ది పీపుల్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,మేనేజింగ్ ట్రస్టీ కేతినీడి అఖిల్ శ్రీగురుతేజ దాఖలు చేసిన పిటీషన్పై వాదనలు విన్న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్,జస్టిస్ వినోద్‌చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. డీజీపీల నియామకం రాష్ట్రాలు అనుసరించాల్సిన విధివిధానాలను నిర్ధేశిస్తూ సుప్రీం కోర్టు ఓ కేసులో స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేవలం రెండు నెలల సర్వీసు ఉన్న వ్యక్తిని డీజీపీగా నియమించినట్లు పిటీషనర్ తరపు న్యాయవాది సుప్రీంకోర్టు దృష్టికి తెచ్చారు.

## చెవిరెడ్డి బెయిల్ పిటిషన్‌పై సుప్రీం కోర్టు స్పష్టత

- మెరిట్స్ ప్రాతిపదికన విచారణకు ట్రయల్ కోర్టుకు అనుమతి

**విజయవాడ,అక్టోబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:**మద్యం కేసులో అరెస్ట్ అయిన వైసిపి మాజీ ఎంఎల్ఏ చెవిరెడ్డి భాస్కరరెడ్డి బెయిలు పిటీషన్‌పై సుప్రీంకోర్టు స్పష్టతనిచ్చింది. ఆ పార్టీ ఎంపీ మిథున్‌రెడ్డి బెయిల్‌ను రద్దుచేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ దాఖలు చేసిన పిటీషన్‌పై తుది నిర్ణయం వెలువరించేంతవరకూ ట్రయల్ కోర్టులో మిగతా నిందితుల బెయిలు పిటీషన్‌లపై విచారణ చేపట్టరాదన్నారు.

## అమరావతిలో పర్యాటక భవన్ కేటాయింపునకు కేంద్రం సానుకూలం : మంత్రి కందుల దుర్గేష్



**విజయవాడ,అక్టోబరు 16,ప్రభాతవార్తప్రతినిధి** :ఏపీ రాజధాని అమరావతిలో పర్యాటక భవన్,తిరుపతిలో కలినరీ ఇనిస్టిట్యూట్, రాజమహేంద్రవరంలో నేషనల్ డ్రామా స్కూలు కేటాయించాలన్న ప్రతిపాదనలపై కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షేకావత్ సానుకూలంగా స్పందించారని రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఉదయపుర్‌లో నిర్వహించారు. వివిధ రాష్ట్రాల పర్యాటక శాఖల మంత్రుల సదస్సులో పర్యాటక రంగ అభివృద్ధికి ప్రతిపాదనలను చేశారన్నారు.

# తిరుమల సమాచారం

## కొనసాగుతున్న పెరటాసి రద్దీ

- కాలినడకన భారీగా గోవిందమాల భక్తులు

**తిరుమల,అక్టోబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** భక్తులకు పవిత్రమైన పెరటాసి శనివారం చివరివారం రానుండటంతో గురువారం సాయంత్రానికి తిరుమలలో భక్తులు పెరిగారు. పెరటాసి మాసం చివరి వారం కావడంతో భక్తుల రద్దీ తిరుమలలో కొనసాగుతోంది. ముఖ్యంగా శనివారం మరింతమంది భక్తులు తమిళనాడు, కర్నాటక నుండి తరలివచ్చారు.. కొండపై దర్శనానికి రావచ్చనేది టిటిడి వర్గాల అంచనా. తిరుమలలో యాత్రికుల వసతి సముదాయం వెంకటాద్రినిలయం అందుబాటులోకి రావడంతో నాలుగువేలమంది సామాన్యభక్తులకు వసతి కల్పించేందుకు సులభమైంది. వైకుంఠం క్యూకాంప్లెక్స్-2లోకి ప్రవేశించే భక్తుల సంఖ్య ఎక్కువైంది. సాయంత్రంవరకు 41వేలమంది భక్తులు మహాలఘులో గోవిందుని దర్శనం చేసుకున్నారు.

## రవాణా విభాగంలో ఆయుధపూజ



**తిరుమల,అక్టోబర్ 16ప్రభాత వార్తప్రతినిధి:** టిటిడి రవాణ విభాగంలో తిరుపతి,తిరుమలలోని ఆ కార్యాలయాల్లో ఆయుధపూజ ఘనంగా నిర్వహించారు. తొలుత వర్కుషాపుల్లో యంత్రాలకు, అనంతరం టిటిడి అన్ని వాహనాలకు పూజలు చేసి పూలతో అలంకరించారు. ప్రతి ఏడాది దసరా తరువాత ఈ ఆయుదపూజ చేయడం ఆనవాయితీ. ఈ కార్యక్రమంలో రవాణా జిఎం శేషారెడ్డి,డిఎంలక్ష్మీప్రసన్న, డిప్యూటీ ఇఒలు లోకనాథం, భాస్కర్, రాజేంద్ర, ఓఎస్‌డి సత్రానాయక్ పాల్గొన్నారు. టిటిడి రవాణావిభాగంలో 340 వాహనాలు, 90 ద్విచక్రవాహనాలుకు పూజలు చేశారు.

## శ్రీవారి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలి



**తిరుమల,అక్టోబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన పెరటాసి మాసంలో శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని,స్వామివారి ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని పలువురు ప్రముఖులు తెలిపారు. గురువారం ఉదయం కె.ర్యాంప్ చిత్ర బృందం దర్శకుడు జైన్స్ నాని,నటుడు కిరణ్‌అబ్బవరం బృందం, పద్మశ్రీ అంజయ్య, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కుటుంబసభ్యులతో కలిసి తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

## తిరుమల కొండపై వర్షం



**తిరుమల,అక్టోబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో అల్పపీడనం ,ఈశాన్యరుతుపవనాల ప్రభావంతో గురువారం మధ్యాహ్నం ఉన్నఫళంగా అర్ధగంట తిరుమలలో వర్షం కురిసింది. ఒక్కసారిగా కురిసిన వర్షంతో తిరుమల ఆలయం ముందు, మాఢవీధులు వర్షపునీటితో నిండిపోయాయి. వర్షంతో తిరుమల పూర్తిగా వాతావరణం మారిపోయింది. ఆలయంలోనికి వెళ్ళే భక్తులు వర్షానికి తడుస్తూ స్వామివారి దర్శనానికి చేరుకోవాల్సి వచ్చింది. ఆలయం నుండి వెలుపలకు వచ్చిన భక్తులు తడిసి ముద్దయ్యారు. గదులకు చేరుకోవడానికి ఇబ్బందులు పడ్డారు. చిరుజల్లులతో, ఇటీవల కురుస్తున్న వర్షాలతో వాతావరణం పూర్తిగా మారిపోయి చల్లటిగాలులు వీస్తున్నాయి. భక్తులు సాయంత్రం 3గంటలనుండే గదుల నుండి బయటకు రావాలంటే వణుకుతున్నారు.

## చికెన్ దుకాణాలకు లైసెన్సులు

- ప్రతి కోడి ఏ ఫారం నుంచి వచ్చిందో ట్రాక్ చేసేలా ప్రయోగం
- రాష్ట్ర మాంసాభివృద్ధి సంస్థ బోర్డు నిర్ణయాలు

**విజయవాడ,అక్టోబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** చికెన్ వ్యాపారంలో అక్రమాలను అరికట్టేందుకు పటిష్ట చర్యలు తీసుకోవడంతో పాటు,కొత్తగా లైసెన్సింగ్ విధానాన్ని తీసుకురావాలని రాష్ట్ర మాంసాభివృద్ధి సంస్థ నిర్ణయించింది. ప్రతి చికెన్ దుకాణానికీ లైసెన్స్ ఇవ్వాలి. ఏ ఫారం(పౌల్ట్రీ) నుంచి కోళ్ళు వచ్చాయి. దుకాణదారుడు వాటిని ఎవరికి అమ్మారు...అనే అంశాలను ట్రాక్ చేసేలా పకడ్బందీ వ్యవస్థను తీసుకురావాలి'అని మాంసాభివృద్ధి సంస్థ బోర్డు నిర్ణయించింది. విజయవాడ లోని పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఈ మేరకు తీర్మానించారు. వైకాపా హయాంలో జరిగిన మాంసం మాఫియా అక్రమాలను బయటకు తీసి, భాధ్యులపై చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. సంస్థ చైర్మన్ చంద్ర దండు ప్రకాష్ నాయుడు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో డైరెక్టర్లు ప్రవీణ,అజ్మద్దీన్,పశు సంవర్ధక శాఖ సంచాలకులు టి.దామోదర్ నాయుడు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలివీ...చికెన్,మటన్ దుకాణాలను క్రమబద్ధీకరించడం,

మున్సిపాలిటీల్లో మాంసం దుకాణాలపై ఆకస్మిక దాడులు చేపట్టే అక్రమాలపై వెంటనే చర్యలు తీసుకోవడం. గుర్తింపు పొందిన చికెన్ షాపుల నుంచే హోటళ్ళ నిర్వాహకులు మాంసం కొనేలా ప్రోత్సాహించడం. స్టెరాయిడ్లు వాటిని కోళ్ళ అమ్మకాలను పూర్తిగా నియంత్రించడంచికెన్ దుకాణాల వ్యర్థాలను తీసుకువెళ్ళి చేపలకు ఆహారంగా వాడుతున్న మాఫియాను అరికట్టడంచికెన్ దుకాణాల వ్యర్థాలను సేకరించి ప్రజారోగ్యానికి ఇబ్బంది కల్గని రీతిలో డిస్పోజ్ చేయడం.

## తిరుమల తరహాలో వాడపల్లి వెంకన్న భక్తులకు కల్యాణం లడ్డు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 16,(ప్రభాత వార్త ):** తిరుమల తరహాలో కళ్యాణం లడ్డు భక్తులకు అందించాలని దేవస్థానం డిప్యూటీ కమీషనర్, ఈఓ నల్లం సూర్య చక్రదరరావు, చైర్మన్ ముదునూరి వెంకటరాజు తలపెట్టిన 450 గ్రాముల బరువుతో ఉన్న కళ్యాణం లడ్డు రూ.100 లకు భక్తులకు అందించేవిధంగా గురువారం నుంచి దేవస్థానం అధికారులు అందుబాటులోకి తీసుకువచ్చారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు.

కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ దేవి భూదేవి శ్రీ వెంకటేశ్వరస్వామి వారి 13వ వార్షిక బ్రహ్మోత్సవాలలో పాల్గొని స్వామివార్ని దర్శించుకున్నారు. భక్తులకు దేవస్థానం నూతనంగా తీసుకువచ్చిన కళ్యాణం లడ్డూను ఆయన ఆవిష్కరించారు. గురువారం నుండి భక్తులకు అందుబాటులో ఉన్నాయని 450గ్రాముల లడ్డు రూ, 100లు గా రేటు నిర్ణయించినట్లు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నిట్ నెం.37-39/టిఓ/2025-26 తేది: 13.10.2025
ప్రకాశం జిల్లా రహదారులు మరియు భవనముల శాఖ మార్కాపురం డివిజన్ క్రింద 3 పనుల కోసం ఇ-ప్లాట్ ఫారం క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. అంచనా వ్యయం : రూ.18.50 లక్షలు. టెండర్ డాక్యుమెంట్లు ఇ-మార్కెట్ ప్లేస్ www.tender.apeprocurement.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. టెండర్ సమర్పించు చివరి తేది: 03.11.2025. ఫోన్ నెం. 9440818993.
సం/-, కార్యనిర్వాహక ఇంజనీరు, రహదారులు & భవనముల శాఖ, మార్కాపురం.
DIPR.NO. 17790/CL/ADVT/1/1/2022-23 తేది: 16.10.2025

వార్త

కృషిపైనే అభివృద్ధి ఆధారపడి ఉంటుంది. దానంతట అది ఏదీ మన దగ్గరకు రాదు.

-ఫ్రాంక్లిన్

# చట్టం అందరికి సమానమేనా?

'దొ రతనంబునందు దొంగతనంబునందు భాగ్యవంతునికి ఏదైనా బాధలేదు' అన్నారు పెద్దలు. ఏ సందర్భంలో ఏ అనుభవంతో ఎవరిని ఉద్దేశించి ఈ లోకోక్తి పుట్టిందో కానీ ప్రస్తుత పరిస్థితులను పరిశీలిస్తే వారు చెప్పింది అక్షరాలా నిజమేననిపిస్తున్నది. కానీ మన రాజ్యాంగ నిర్మాతలు ఇవేమీ దృష్టిలో పెట్టుకోకుండా కుల, మత,వర్గ,లింగ బేధాలు లేకుండా అందరికి సమానంగా వర్తించే విధంగా శాసనాలతో రాజ్యాంగాన్ని రూపొందించారు. అవి నిష్పక్షపాతంగా అమలు చేస్తారని భావించారు. కానీ దురదృష్టవశాత్తు అమలు చేయాల్సిన కొందరు అధికారులు రాజకీయ ఒత్తిడిలకు లొంగో లేక దక్షిణ ప్రలోభంలో పడి చట్టాన్ని తమకు అనుకూలంగా మలుచుకుంటారని నాటి రాజ్యాంగ నిర్మాతలు ఊహించలేకపోయారు. ఫలితంగా వందలాది కరుడుగట్టిన నేరస్తులు చట్టం నుంచి తప్పించుకోగలుగుతున్నారు. అన్నింటికంటే మించి ప్రజలను వంచించి కోట్లాది రూపాయలు దోచుకుంటున్న వైట్‌కాలర్ నేరస్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బయటపడగలుగుతున్నారు. సమర్థవంతంగా దర్యాప్తు చేసి పటిష్టమైన రికార్డులు తయారు చేసి అవసరమైన సాక్ష్యాలను సేకరించి న్యాయస్థానాల ముందు నిలబెట్టి రుజువు చేయడంలో సంబంధిత అధికారులు ఘోరంగా విఫలమవుతున్నారు. కొన్నిసార్లు పరిస్థితుల ప్రభావం వల్ల దర్యాప్తు సక్రమంగా జరగకపోతే మరికొన్ని సందర్భాల్లో ఆశ్చర్యకరంగా అధికారులే స్వయంగా కేసులు వీగిపోయే విధంగా రికార్డులు తయారు చేస్తున్నారు. అందుకు వారికి ఉన్న కారణాలు వారికి ఉన్నాయి. ఇంకొన్ని సందర్భాల్లో అధికారులుసకల అవస్థలు పడి కోర్టుల ముందు రుజువులు సర్వం సిద్ధం చేసినప్పుడు కొందరు పాలకులే ఏకంగా కేసులకు మోకాలొడ్డుతున్నారు. ఇలాంటి సందర్భాల్లో సమర్థవంతంగా దర్యాప్తులు చేసే అధికారుల్లో నిస్పృహ నిరాశా పెంచుతున్నారు. దీనికితోడు ఏనాడో తయారు చేసిన చట్టాలు నిబంధనల్లో ఉన్న లొసుగులను నేరస్తులు ఉపయోగించుకోగలుగుతున్నారు. అందుకే అప్పటి పరిస్థితులకు అనుగుణంగా ఆనాటి బ్రిటిష్ ప్రభువులు తయారు చేసిన సిఆర్‌పిసి, ఐపిసి నిబంధనలను కాలాగుణంగా సవరించాలనే పోలీసుల వాదన కూడా సమంజసమే. ఇటీవల మూడు చట్టాలను కూడా కేంద్రప్రభుత్వం సవరించింది. అయితే ఉన్న నిబంధనలను, చట్టాలను ఏమేరకు నిష్పక్షపాతంగా అమలు చేస్తున్నారనేదే ప్రశ్న. ధనిక, పేదతేడా లేకుండా ఎంతవరకు చిత్తశుద్ధితో వ్యవహరించగలుగుతున్నారనేదే ముఖ్యం. ఏ అండా లేని నిరుపేదలు పోలీసు స్టేషన్‌కు వస్తే ఎలా వ్యవహరిస్తారో ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం లేదు. కిందిస్థాయి పోలీసు ఉద్యోగుల్లో ప్రవర్తనలో మార్పులు తీసుకువచ్చేందుకు గత రెండు, మూడు దశాబ్దాలుగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. కొంతమేరకు ఫలితాలు కన్పిస్తున్నా ఆశించిన స్థాయిలో ఇవి జరగడంలేదనే చెప్పొచ్చు. ఇందుకు కిందిస్థాయి అధికారులను నియమించేకంటే ఉన్నతస్థాయిలో ఉన్న అధికారుల్లో కొందరు రాజకీయ నాయకులు ఒత్తిడికి తలొగ్గడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయనే ఆరోపణలను తోసిపుచ్చలేం. ప్రధానంగా పోలీసుల్లో కొందరు ఉన్నతాధికారులు రాజకీయనేతలతో మమేకం కావడం వల్లనే కిందిస్థాయి ఉద్యోగులు పెదవి విప్పలేకపోతున్నారు. దేశవ్యాప్తంగా కానీ, తెలుగురాష్ట్రాల్లో కానీ ఈ బోగస్ ఫైనాన్స్ కంపెనీలు పెట్టి కోట్లాదిమంది అమాయకుల కష్టార్జితాన్ని కోట్లల్లో కొల్లగొట్టి బోర్డులు తిప్పేస్తే జీవితకాలంపాటు సంపాదించుకున్న డబ్బుపోగొట్టుకొని న్యాయం చేసేవారు లేక బాధితుల వేదనఅరణ్యరోదనగా మారుతున్నది. కొందరు బాధితులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు తరచుగా చోటుచేసుకుంటున్నాయి. ఇలా మోసపోయిన వారి సంఖ్య ఇటీవల కాలంలో పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. తెలుగురాష్ట్రాల్లో గత దశాబ్దంలో పరిశీలిస్తే అధికారికంగా, అనధి కారికంగా లెక్కలు చూసినా దాదాపు ఇరవై వేలకోట్లకుపైగా బోగస్ ఫైనాన్స్ కంపెనీలు, చిట్‌ఫండ్ కంపెనీలు ప్రజలను మోసం చేసి దోచుకున్నట్లు అంచనా. ఇందులో కొన్నింటిలో రికవరీ ఏదో కొద్దిశాతం ఉన్నా ఇలా నిలువునా ప్రజలను మోసం చేసిన దగాకోర్లపై నిర్దిష్టమైన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. మరోకపక్క మోసపోయిన వారు బాధితుల సంఘాలంటూ ఏర్పడినిరసనలు, ధర్నాలు, రాస్తారోకోలు, తదితర ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇంకొక పక్క ఏదోరకంగా డబ్బుసంపాదించగలిగితే తమనుఎవరు ఏమీ చేయలేరనే భావన మోసగాళ్లల్లో పెరిగిపోతున్నది. ఈ విషయంలో కొందరు బాధితులు పోలీసు స్టేషన్‌కు వెళ్లితే న్యాయం సంగతి ఎలాఉన్నా అసలుకేసులు నమోదు చేసుకోవడానికి అధికారులు ఇష్టపడడంలేదు. మమ్మల్ని అడిగి ఇచ్చారా? ఇచ్చేటప్పుడు తెలివిలేదా? లాభం వస్తే మా వద్దకు వచ్చేవారా? అంటూ ప్రశ్నల వర్షం కురిపించి మళ్లీ పోలీసు స్టేషన్‌కు రాకుండా చేసి పంపుతున్నారు. అంతేకాదు ఇది సివిల్ తగాదా అని జోక్యం చేసుకోవడానికి వీలులేదని, న్యాయస్థానాలకు వెళ్లి వసూలు చేసుకోమని సలహాలు ఇస్తున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఇలాంటి ఫిర్యాదులన్నీ నమోదు చేస్తే పోలీసులు వేరే పనిచేయలేరనే వాదనను తోసిపుచ్చలేం. పెరిగిన నేరాలతో పాటు పోలీసులకు బాధ్యత కూడా విపరీతంగా పెరిగిపోయిందనడంలో సందేహంలేదు. అయితే ఇలాంటిమోసాలు పెద్దఎత్తున జరగడం ప్రభుత్వ ప్రతిష్టను, పోలీసువ్యవస్థపై ప్రజలకు ఉన్న గౌరవాలను తగ్గిస్తున్నది. పాలకుల పట్ల వ్యతిరేకతను ఏర్పరుస్తున్నది. పాలకులు ఆ కోణంలో ఆలోచించాలి. ఈ దగా, భారీ మోసాలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి.

వాడని ఇనుము తుప్పు పడుతుంది. కదలని నీరు స్వచ్ఛతను కోల్పోతుంది. బద్ధకం మెదడును నిస్తేజం చేస్తుంది.



దావిన్సి

విద్య లేకుండా ఊహలున్నవాడు, కాళ్లు లేకుండా రెక్కలున్న పక్షితో సమానం.



మహాత్మా గాంధీ

# సామాన్యులకు అధికార ఫలాలు దక్కేదెన్నడు?

**సమాజంలో కీలకంగా సేవలందించే నాయీబ్రాహ్మణ, విశ్వబ్రాహ్మణ, శాలివాహన(కుమ్మరి), రజక, మహేంద్ర (మేదర) వంటి వందకుపైగా బీసీ కులా లకు చెందిన వారు స్వాతంత్య్రం వచ్చి 75 సంవత్సరాలు దాటినా నేటి వరకు చట్టసభలలో ప్రవేశించలేకపోయారు. కనీసం వీరికి నామినేటెడ్ పదవులలో కూడా వీరికి తగిన స్థానం లభించడం లేదు. కీలకమైన నామినేటెడ్ పోస్టుల పంపిణీ కూడా ఏ కులానికి చెందినవారు అధికారంలో వుంటే ఆ కులానికి చెందినవారికే దక్కుతున్నాయి. అందుకు ఒక చిన్న ఉదాహరణ రాష్ట్రంలోని కనకదుర్గ గుడి, శ్రీశైలం, కాణిపాకం, అన్నవరం వంటి ప్రధాన దేవాలయాల ట్రస్టు బోర్డు ఛైర్మన్ పదవులన్ని ఒకే సామాజికవర్గానికి దక్కాయి. కాకపోతే భార్యకు భోజనం పెట్టి సమాజాసేవ చేస్తున్నా మని చెప్పిన చందంగా ఇతర కులాలవారికి వంద రూపా యలు నిధులు కూడా లేని కార్పొరేషన్ ఏర్పాటు చేసి, ఆయా కులాలకు చెందిన వారిని ఆయా కార్పొరేషన్లకు అధ్యక్షులను, డైరక్టర్లను నియమిస్తున్నారు.**



అన్నవరపు బ్రహ్మయ్య

ప్రాచీన కాలం సంగతి ఎలా ఉన్నా స్వాతంత్య్రం వచ్చిన 76 ఏళ్ల తర్వాత కూడా కులాలపై మాట్లాడవలసిరావడం బాధాకరం. 5జి నుంచి 6జికి పరుగులు పెడుతున్న రోజులలో మనుషులు ఏ మాత్రం శాస్త్రీయతలేని కులం కౌగిలి నుంచి బయటకు రాలేకపోవడానికి కారణం ఏమిటో ఎవరికి వారు ఆత్మ పరిశీలన చేసుకోవాలి. ఎదుటి మనిషికే చెప్పేటందుకు నీతులు వున్నాయి అని ఒక సినిమా కవి అన్నట్టుగా ప్రస్తుతం ఎవరివారు కులం పోవాలని చెప్తున్నారు, కానీ తాము ఆచరించటం లేదు. అందుకు ఉదాహరణ ఇటీవల ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో అనంతపురం శాసన సభ్యులు, సినీనటుడు బాలకృష్ణ చేసిన ప్రసంగం నేపథ్యంలో ప్రధానంగా సోషల్ మీడియా వేదికగా మూడు కులాల మధ్య జరుగుతున్న కుమ్ములాట. రాష్ట్రంలో కులాలంటే ఆ మూడు(రెడ్డి, కమ్మ, కాపు) కులాలే కులాలని, ఇతర కులాలేవి లేనట్టుగా, ఏ రాజకీయం చేయాలన్న తాముమాత్రమే చేయగలమనే అధిపత్య ధోరణి వారిలో కనిపిస్తోంది. సినీ నటుడు, శాసన సభ్యుడు బాలకృష్ణ అసెంబ్లీలో మెగాస్టార్ చిరంజీవిని అవమాన పర్చారంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ సోషల్ మీడియానే కాకుండా కాపు సామాజికవర్గానికి చెందిన నేతలు, కొంత మంది జనసేన పార్టీ కార్యకర్తలు తీవ్రంగా స్పందించారు. వాస్తవానికి కమ్మ, కాపు, సామాజికవర్గాల మధ్య రాజకీయంగా పోటీతత్వం ఎన్నోఏళ్లుగా కొనసాగుతోంది. అయినప్పటికీ గత ఎన్నికల్లో అనుకోని రీతిలో చంద్రబాబు, పవన్ కళ్యాన్ మధ్య బంధం ఏర్పడం, పవన్ కళ్యాన్ మధ్యవర్తిత్వంతో తెలుగుదేశంపార్టీ, బిజెపిల మధ్య పొత్తు కుదిరింది. పర్యావసానంగా తెలుగుదేశం, జనసేన, బిజెపిల మధ్య పొత్తుకుదిరి కూటమిగా ఏర్పడం వల్ల తిరుగులేని మెజారిటీని సాధించారన్నది వైఎస్ఆర్ కాంగ్రెస్ నేతల భావన. ఈ నేపథ్యంలోనే పొత్తును దెబ్బతీయడానికి ఆ పార్టీ నేతలు ఏ చిన్న అవకాశాన్ని కూడా వదిలి పెట్టడంలేదు. అయితే రాజకీయంగా తలపండిన తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, బాలకృష్ణ కారణంగా తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీల మధ్య బాలెన్స్ దెబ్బతినకుండా వుండేందుకు కృషిచేస్తున్నారు. ఆ కృషిలో భాగంగానే ఇటీవల చంద్రబాబు జనసేన నేత పవన్ కళ్యాన్ ఇంటికి వెళ్లారని అర్థం అవుతోంది. అయితే ఈ సందర్భంగా జనసేన నేత పవన్ కళ్యాన్ పరిణితితో వ్యవహరించారని చెప్పవచ్చు. ప్రతి రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు కులం కూడు పెట్టదని, కుల నిర్మూలన జరగాలని అంటారు. రాజకీయ పార్టీలకు చెందిన నేతలైతే అధికారంలోకి రావాలంటే కేవలం ఒక కులంవారు ఓటు వేస్తే చాలదని, మిగిలిన కులాలకు చెందినవారు ఓట్ల మీదనే ఆధారపడాలని సన్నాయి నొక్కులు నొక్కుతారు. వాస్తవంలో కూడా రాష్ట్రంలో ఈ మూడు కులాల సంఖ్య నామమాత్రమే. గత ప్రభుత్వంలో అనధికారికంగా నిర్వహించిన సర్వే ప్రకారం ఆంధ్రప్రదేశ్ మొత్తం జనాభాలో రెడ్డి సామాజిక వర్గం 5శాతం కానీ, వారికి దక్కిన శాసన సభస్థానాలు 32. కమ్మ సామాజిక వర్గం 3.5 శాతం, కానీ వారికి దక్కిన శాసనసభ స్థానాలు 35. కాపుల సామాజికవర్గం 10శాతం, కానీ వారికి దక్కిన శాసన సభస్థానాలు 18. బీసీ సామాజిక వర్గాల జనాభా 45శాతం, కానీ వారికి దక్కిన సీట్లు కేవలం 40 స్థానాలు, అసెంబ్లీలోని మొత్తం175 స్థానాలలో జనాభా నిష్పత్తి ప్రకారం 5 శాతం వున్న రెడ్డి సామాజికవర్గానికి 8స్థానాలు మాత్రమే దక్కాలి, కానీ 35మంది శాసన సభ్యులు వున్నా



రు. మొత్తం జనాభాలో 3శాతం వున్న కమ్మ సామాజిక వర్గానికి 5 స్థానాలు మాత్రమే దక్కాలి, కానీ 32 మంది శాసన సభ్యులు వున్నారు. ఇదే సమయంలో మొత్తం జనాభాలో45శాతం వున్న బీసీ సామాజిక వర్గాలకు 80 స్థానాలు దక్కాలి, కానీ కేవలం 40 మంది శాసన సభ్యులు మాత్రమే వున్నారు. సమాజంలో కీలకంగా సేవలందించే నాయీబ్రాహ్మణ, విశ్వబ్రాహ్మణ, శాలివాహన(కుమ్మరి), రజక, మహేంద్ర (మేదర) వంటి వందకుపైగా బీసీ కులాలకు చెందిన వారు స్వాతంత్య్రం వచ్చి 75 సంవత్సరాలు దాటినా నేటి వరకు చట్టసభలలో ప్రవేశించలేకపోయారు. కనీసం వీరికి నామినేటెడ్ పదవులలో కూడా వీరికి తగిన స్థానం లభించడం లేదు. కీలకమైన నామినేటెడ్ పోస్టుల పంపిణీ కూడా ఏ కులానికి చెందినవారు అధికారంలో వుంటే ఆ కులానికి చెందినవారికే దక్కుతున్నాయి. అందుకు ఒక చిన్న ఉదాహరణ రాష్ట్రంలోని కనకదుర్గ గుడి, శ్రీశైలం, కాణిపాకం, అన్నవరం వంటి ప్రధాన దేవాలయాల ట్రస్టు బోర్డు ఛైర్మన్ పదవులన్ని ఒకే సామాజికవర్గానికి దక్కాయి. కాకపోతే భార్యకు భోజనం పెట్టి సమాజాసేవ చేస్తున్నా మని చెప్పిన చందంగా ఇతర కులాలవారికి వంద రూపాయలు నిధులు కూడా లేని కార్పొరేషన్ ఏర్పాటు చేసి, ఆయా కులాలకు చెందిన వారిని ఆయా కార్పొరేషన్లకు అధ్యక్షులను, డైరక్టర్లను నియమిస్తున్నారు. కొంతమంది ఈ మూడు కులాలవారి గురించి మాట్లాడే సమయంలో పాలక వర్గాలని, అధిపత్య కులాలని ప్రస్తావిస్తారు. అసలు పాలక లేదా ఆధిపత్య కులాలుగా మారడానికి అర్హత ఏమిటి? నిజానికి ఈ మూడు కులాలకంటే ముందు బ్రాహ్మణ సామాజికవర్గానికి చెందిన రాజాజీ, ప్రకాశం పంతులు, బూర్గుల రామకృష్ణయ్య పంతులు, పి.వి. నరసింహారావు వంటి వారు ముఖ్యమంత్రులుగా పనిచేసినా వారు పాలక వర్గంగా చెలామణి కాలేదు. బ్రాహ్మణ ముఖ్యమంత్రులకు, ఈ మూడు కులాల నాయకులకు మధ్య వున్న తేడాడబ్బు. దీనిని బట్టి పాలక లేదా అధిపత్య కులాలుగా మారడానికి డబ్బే ప్రధాన అర్హత అనిపిస్తోంది. స్వాతంత్య్రం వచ్చిన తొలినాళ్లలో రాజకీయ పార్టీల సిద్ధాంతాలు, నాయకుల సామర్థ్యాన్ని బట్టి రాజకీయాలు నడిచేవి. కానీ ప్రస్తుతం డబ్బు చుట్టూ రాజకీయాలు తిరుగుతున్నాయి. ఎంఎల్ఎ టిక్కెట్ కావాలంటే ఎన్నికోట్లు ఖర్చుపెట్టగలవు? పార్టీకి ఎన్నికోట్లు చందా ఇవ్వగలవు అని ప్రశ్నిస్తున్నారు. ఈ కారణంగానే రాజకీయాలు, ఎన్నికలు అత్యంత ఖరీదైన వ్యవహారంగా మారాయి అని చెప్పడం కంటే మార్చారు అని చెప్పాల్సి వుంటుంది. శాసన సభ్యునిగా లేదా పార్లమెంటు సభ్యునిగా సామాన్యులెవ్వరూ పోటీచేసే అవకాశం లేకుండా పోయింది. ఎన్నికలలో కోట్లు ఖర్చుపెట్టి, అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్టిన ఖర్చుకు కొన్ని వందల రెట్లు అదనంగా సంపాదించడమే రాజకీయాలకు అర్హతగా మారింది. గతంలో తహశీల్దారు, సబ్ కలెక్టరు/ఆర్డిఒ కార్యాలయాలు అర్జిదారులతో కిటకిటలాడేవి. కానీ ప్రస్తుతం శాసన సభ్యుల, పార్లమెంటు సభ్యుల కార్యాలయాలు కిటకిటలాడుతున్నాయి. గతంలో కంట్రాక్టు పనులు, వ్యాపారాలు, పరిశ్రమలకు లైసెన్సులు పొందం వంటి సమయాలలో మాత్రమే శాసన సభ్యుల ప్రమేయం వుండేది. కానీ ప్రస్తుతం ఇంటి ప్లాన్ ఆమోదం నుంచి రోడ్డు పక్కన బడ్డీ షాపు పెట్టుకోవడం వంటి చిన్నచిన్న వ్యవహారాలకు కూడా శాసన సభ్యుల అనుమతి కాల్సి వస్తోంది. ఇక నియోజకవర్గంలో ఏ ఉద్యోగి అయినా, అధికారి అయినా పనిచేయాలన్నా, బదిలీ కావాలన్నా శాసన సభ్యుని అనుమతి కావాల్సిందే. చివరికి ఉన్నతాధికారులు కూడా తమ కింద ఉద్యోగులను బదిలీ చేయడానికి స్థానిక శాసన సభ్యుల లేఖలు జతచేయాలని కోరుతున్నారు. రాష్ట్ర స్థాయిలో ఏదైన నిర్ణయం చేయాలంటే ముఖ్యమంత్రి కనీసం కేబినెట్ సమావేశంలో ఏర్పాటు చేయాల్సి వుంటుంది. శాసన సభ్యులకు తన నియోజకవర్గంలో ఎవరి అనుమతి అవసరం లేదు. తాను అనుకుంటే ఏదైన చేయగలడు. ఈ మూడు సామాజిక వర్గాల నేతలు అధికారం కోసం పరస్పరం విమర్శలు చేసుకొంటూనే మరో వైపు వైవాహిక సంబంధాలను కలుపుకుంటున్నారు. అధికార రాజకీయాలకోసం ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తున్న నాయకుల ఆధిపత్య ధోరణిని ఇతర సామాజిక వర్గాలకు చెందిన ప్రజలు గమనిస్తున్నారు. ఉందిలే మంచి కాలం ముందు ముందునా..అందరూ సుఖపడాలి నంద నందనా అనిమహా కవి శ్రీశ్రీఅన్నట్టుగా ప్రజాచైత్యన్యంతో భవిష్యత్తులోఅందరికి అధికార ఫలాలు అందేరోజులు వస్తాయని ఆశిద్దాం. •

# ప్రజలకు ప్రాణసంకటంగా మారిన కల్తీ మద్యం!

బుగ్గన మధుసూదనరెడ్డి

ఈ మధ్యకాలంలో రాష్ట్రవ్యాప్తంగా కూడా విచ్చలవిడిగా కల్తీ మద్యం ఏరులై పారుతూ ప్రజలప్రాణాలతో ఆటలాడుకుంటున్న విషయం మనందరికీ విధితమే. కేవలం స్పిరిట్, రసాయనాలతో తయారుచేసి, పాపులర్ బ్రాండ్‌లను తలపించేలా బాటిళ్లపై నకిలీలేబుల్స్ అతికించి మరీ యధేచ్ఛగా సరఫరా చేస్తూ కల్తీమద్యం తయారీదారులు ఈ మందు ప్రియులను బురిడీ కొట్టిస్తూ తమ వ్యాపారాన్ని మూడుపువ్వులు ఆరుకాయలుగా వర్ధిల్లేటట్లు చేసుకుంటున్నారు అనే మాట అక్షర సత్యం. అయితే ఇది కల్తీ మద్యం అని తెలియని అమాయక ప్రజలు వీటిని సేవించి తమ ఆరోగ్యాన్ని చేజేతులారా పాడుచేసుకుంటున్నారు. ముఖ్యంగా కల్తీ మద్యం సేవనం మూలాన వీటిని తీసుకున్న ప్రజలకు అవయవ వైకల్యం ప్రాప్తించడం, వారికి వినికిడి సమస్యలు తలేత్తడం, దృష్టిలోపం ఏర్పడటం, వారి మూత్రపిండాలు దారుణంగా దెబ్బతిని, చివరకు వారి కాలేయాలు సైతం వైఫల్యానికి గురిఅయ్యి, వారి ప్రాణాలకే ముప్పు ఏర్పడే దయనీయ పరిస్థితులు సైతం వారికి సంప్రాప్తించడం ఎంతైనా ఈసమాజానికి సంబంధించి అత్యంత ఆందోళన రేకెత్తించే విషయం. అయితే ఇంత జరుగుతున్న ఎందుకనో రాష్ట్రవ్యాప్తంగా ఎక్సైజ్ శాఖ అధికారులు ఈ కల్తీమద్యం తయారీకి అడ్డుకట్ట వేయడంలో మాత్రం ఘోర వైఫల్యం చెందుతూనే వున్నారు. అంతేకాదు ఈకల్తీ మద్యం కేసు నిగ్గు తెల్చేందుకు ఈ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఈ కేసును సి.బి.ఐ వారికి అప్పగించాలని కూడా వైస్సార్సీపీ గట్టిగా డిమాండ్ చేశారు. ఏదిఏమైనా ఈ కల్తీ మద్యంలో మీథాయిల్, సీసం, ఇతర విష రసాయనాలు కలవడం మూలాన వీటిని సేవించిన మద్యం ప్రియులు తీవ్ర ఆనారోగ్యాల బారినపడి ఇటు ఆర్థికంగా నష్టపోవడంతో పాటు, అటు వారి కుటుంబాలను సైతం వారు ఈ మద్యం వ్యసనం మూలాన అధోగతిపాలు చేయడంతో పాటు వారిని రోడ్డు మీద పడేలాచేస్తున్నారు అనేమాట అక్షర సత్యం. ఇక మన రాష్ట్ర ప్రభుత్వం వారైతే 'ఆదాయమే ఏకైక పరమావదిగా భావిస్తూ ప్రజలు ఏమైపోతే మాకేంటి' అనే నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడం మూలాన మందు ప్రియుల జీవితాలు రోజురోజుకు నరకప్రాయంగా మారిపోతున్నాయి అనడంలో ఎలాంటి సందేహానికి తావు లేదు. ఏమైనా మన ప్రజలు ఇప్పటికయినా విచక్షణ జ్ఞానంతో వ్యవహరించి 'ఈ కల్తీ మద్యం వద్దు, తమకు తమప్రాణాలే ముద్దు' అనే నీతి నానుడికి పెద్దపీట వేసి, అంతిమంగా తమ కుటుంబాల బాగోగులు, శ్రేయస్సే తమకు ప్రధానమని తక్షణమే భావించి వారి ఆరోగ్యాలను సర్వనాశనం చేసే, గుల్ల గావించే ఈ మద్యం అనే పాడు, చెడు అలవాటుకు వీలైనంత త్వరగా గుడ్ బై చెప్పగలిగితే వారంతా ఎలాంటి ఇబ్బందుల పాలు కాకుండా వారు, వారిని నమ్ముకున్న వారి కుటుంబాలుసైతం అత్యంత సుఖ, సంతోషాలతో నిండు నూరేళ్లు జీవించగలుగుతారు అనడంలో ఎలాంటి సందేహంలేదు. కాబట్టి ఒక్కసారి ఆలోచించుకోండి మీకు మీ ఆరోగ్యం, మీ కుటుంబ బాగుదల ముఖ్యమా ఈ మద్యం అనే దురలవాటు ముఖ్యమా? ఇక నిర్ణయం తీసుకోవడం మీ వంతు. అంటే మీరు మద్యం అనే చెడుఅలవాటుకు మంగళం పాడిమంచి మార్గంలో వెళ్లడమా లేకచెడుమార్గంలో పయనింపచేసుకోవడమా? అన్నింటికి తుది నిర్ణయంమాత్రం ముమ్మాటికీ మీదే. •

# పేదరిక నిర్మూలనకు ఏవీ చర్యలు?

డి. జయరాం

దారిద్రం అనేది కేవలం తగినంత డబ్బు లేకపోవడాన్ని సూచించదు. ఇది ఆరోగ్య సంరక్షణ, విద్య, శుభ్రమైన నీరు, నిర్ణయాత్మక స్వేచ్ఛ వంటి ప్రాథమిక మానవ హక్కులు, అవకాశాలకు దూరంగా ఉండటాన్ని సూచిస్తుంది. ఆర్థికవేత్త అమర్త్యసేన్ అభిప్రాయం ప్రకారం పేదరికం అనేది 'సామర్థ్యాల కొరత'. ఇది సమాజంలోని అట్టడుగు వర్గాల ప్రజలు తమ పూర్తి సామర్థ్యాన్ని చేరుకోకుండా నిరోధించే ఒక సంక్లిష్టమైన సామాజిక ఆర్థిక రుగ్మత. దారిద్ర్యాన్ని స్థూలంగా నిరపేక్ష పేదరికం అంటే కనీస జీవనాధార అవసరాలు తీరనిస్థితి. సాపేక్ష పేదరికం అంటే సమాజం లోని సగటు స్థాయికంటే తక్కువ ఆదాయంగా వర్గీకరిం చవచ్చు. నేడు, ఆరోగ్యం, విద్య, జీవన ప్రమాణాలు వంటి అంశాలను కొలిచే బహుముఖ పేదరిక సూచిక ద్వారా సమస్య లోతును సమగ్రంగా అంచనా వేస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా పేదరిక నిర్మూలనకు కృషి జరుగుతున్నప్పటికీ, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో భాగంగా 2030నాటికి అత్యంత పేదరికాన్ని నిర్మూలించాలనే లక్ష్యం కోవిడ్19మహమ్మారి, అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితుల కారణంగా సవాలుగా మారింది. ప్రపంచబ్యాంకు దారిద్యరేఖను రోజుకు 2.15 డాలర్ల కొనుగోలు శక్తికంటే తక్కువ ఆదాయంగా నిర్ణయించింది. ప్రపంచ నివేదికల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా దాదాపు 110 కోట్లకు పైగా ప్రజలు నేటికీ ఆరోగ్య, విద్య, జీవన ప్రమాణాలకు సంబంధించిన బహుముఖ లోపాలను ఎదుర్కొంటున్నారు. మన దేశం గత దశాబ్దంలో పేదరిక నిర్మూలనలో అద్భుతమైన పురోగతిని సాధించింది. ప్రపంచ బ్యాంకు అంచనాల విశ్లేషణ ప్రకారం, 2011-12 నుండి 2022-23 మధ్య కాలంలో మనదేశంలో అత్యంత పేదరికం 27.1 శాతం నుండి 5.3 శాతానికి గణనీయంగా తగ్గింది. ఈ చారిత్రక కాలంలో సుమారు 27కోట్ల మంది ప్రజలు తీవ్ర పేదరికం నుండి బయటపడ్డారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో పేదరికం తగ్గడం ప్రభుత్వ మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాల ప్రభావవంతమైన అమలును సూచిస్తుంది. నీతిఆయోగ్ జాతీయ బహుమితీయ పేదరిక సూచిక నివేదిక కూడా ఇదే విషయాన్ని ధృవీకరిస్తూ విద్యుత్, వంట ఇంధనం, పారిశుధ్యం, గృహ వసతి వంటి అంశాలలో మెరుగుదల కారణంగా కోట్లాది మంది ప్రజలు పేదరికం నుండి బయటపడ్డారని స్పష్టం చేసింది. పేదరికం అనేది అనేక వ్యవస్థాపరమైన అంశాల కలయిక. దారిద్ర్యానికి ప్రధాన కారణాలలో ఒకటి సంపద, ఆదాయ అసమాన పంపిణీ. ఆర్థిక వృద్ధి జరుగుతున్నప్పటికీ, దాని ఫలాలు సమాజంలోని సంపన్న వర్గాలకు మాత్రమే చేరడం వలన అసమానతలు పెరుగుతున్నాయి. ఈ అసమానతలు నిరుద్యోగం, ఉపాధి అవకాశాల కొరతతో మరింత తీవ్రమవుతాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయంపై అధికంగా



ఆధారపడటం, పట్టణాల్లో అసంఘటిత రంగంలో తక్కువ వేతనాలు, సామాజిక భద్రత లేని ఉద్యోగాలు పేదరిక వలయాన్ని కొనసాగిస్తున్నాయి. అంతేకాకుండా నాణ్యమైన విద్య, ఆరోగ్య సంరక్షణ లేకపోవడం దారిద్ర్యానికి వ్యవస్థాపరమైన మూలాలుగా నిలుస్తాయి. నిరక్షరాస్యత, అసంపూర్ణ విద్య వలన శ్రామికులు అధిక వేతన ఉద్యోగాలు పొందలేరు. అదే సమయంలో, పేద కుటుంబాలు అనారోగ్యం పాలైనప్పుడు, చికిత్స కోసం అధికంగా అప్పు చేయవలసి వస్తుంది. ఇది వారిని మరింత అప్పుఊబిలోకి నెట్టివేస్తుంది. వీటితోపాటు, అధిక జనాభా పెరుగుదల, సామాజిక, లింగ వివక్ష, ప్రభుత్వసంక్షేమ పథకాల అమలులో అవినీతి, లీకేజీలు కూడా పేదరికాన్ని సుస్థిరంచేస్తాయి. పేదరిక నిర్మూలన ప్రక్రియలో అనేక నిర్మాణాత్మక సవాళ్లు ఎదురవుతున్నాయి. వాటిలో అత్యంత ముఖ్యమైనది 'పేదరిక వలయం'ను ఛేదించడం. ఈ వలయంలో, తక్కువ ఆదాయం, పేలవమైన ఆరోగ్యం, తక్కువ విద్య తరాల నుండి కొనసాగుతూ, కుటుంబం ఎప్పటికీ మెరుగుపడకుండా నిరోధించబడతాయి. రెండవ ప్రధాన సవాలు వాతావరణ మార్పుల ప్రభావం. అకాల వర్షాలు, కరువులు వంటి ప్రకృతి వైపరీత్యాలు వ్యవసాయాధారిత పేదవారి జీవనోపాధిని నాశనం చేసి, వారిని తిరిగి అత్యంత పేదరికంలోకి నెట్టేస్తాయి. మూడవది, సాంకేతిక పరిజ్ఞాన వేగవంతమైన మార్పు వలన నైపుణ్యం లేని శ్రామికులు ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉంది. ఈ మార్పులకు అనుగుణంగా నైపుణ్యాలను మెరుగుపరచుకోలేని పేదలు పోటీ ప్రపంచంలో వెనుకబడిపోతారు. నాలుగవ సవాలు గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాలకు పెరుగుతున్న వలసలు కారణంగా పట్టణ మురికివాడల్లో పేదరికం, వనరుల కొరత కేంద్రీకృతం కావడం. ఈ సవాళ్లు పేదరిక నిర్మూలనకు ఉద్దేశించిన ఏకపక్ష విధానాల అమలును సంక్లిష్టం చేస్తాయి. మొదటిగా ప్రతి పౌరుడికి నాణ్యమైన సార్వత్రిక విద్యఆరోగ్యం అందించడం అత్యవసరం. ఎందుకంటే ఇవి పేదరిక వలయాన్ని ఛేదించే అంశాలలో ప్రధానమైనది. రెండవది వ్యవసాయేతర రంగాలలో, ముఖ్యంగా తయారీ, సేవారంగంలో ఉత్పాదక స్థిరమైన ఉపాధి అవకాశాలను సృష్టించడం. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు మద్దతుఇవ్వడం ద్వారా ఉద్యోగాలుసృష్టించవచ్చు. ఈలక్ష్యాల కోసం కేంద్రప్రభుత్వం అనేక విధానాలను అమలు చేస్తోంది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పేదలకు కనీసవేతన ఉపాధి హక్కును కల్పిస్తుంది. దీన్ దయాళ్ అంత్యోదయ యోజన స్వయం సహాయక బృందాలద్వారా ఆర్థికసహాయం అందించి గ్రామీణ పేదలకు స్థిరమైన జీవనోపాధిని సృష్టిస్తుంది. ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన ద్వారా ఆర్థికచేరికను సాధించి, ప్రత్యక్ష ప్రయోజన బదిలీ ద్వారా పథకాల ప్రయోజనాలను లీకేజీలు లేకుండా నేరుగా బదిలీ చేయడం జరుగుతోంది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, ఉజ్వలయోజన వంటి పథకాలు గృహవసతి, శుభ్రమైన ఇంధనాన్ని అందించి బహుముఖ పేదరికాన్ని తగ్గించడంలో ముఖ్యపాత్ర వహిస్తు న్నాయి. పేదరికం అనేది కేవలం ఒక ఆర్థికసూచిక మాత్రమేకాదు. అన్యాయం, అసమానతలకు అద్దంపట్టే మానవీయ సంక్షోభం. భారతదేశం ఇటీవల సాధించిన పేదరిక తగ్గింపు విజయాలు, లక్షిత విధానాలు, సాంకేతికత ఆధారిత పాలన శక్తిని స్పష్టంగా నిరూపిస్తున్నాయి. ఈపురోగతిని నిలకడగా కొనసాగించడం, మిగిలిన పేదరికాన్ని నిర్మూలించడం, ముఖ్యంగా గ్రామీణ, పట్టణ అసమానతలను తగ్గించడం ద్వారానే మనదేశం నిజమైన ఆర్థికసామాజిక న్యాయాన్ని సాధించి, అభివృద్ధి చెందిన దేశంగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకోగలుగుతుంది. •

# ప్రజావాక్కు



## వెండి ధర బంగారాన్ని మించిపోనుందా!

ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం వెండి ధరలు వినియోగదారులనువ్యాపారులను ఆశ్చర్యపరుస్తున్నాయి. ఈ ఏడాది ఆరంభంలో కిలో వెండి ధర సుమారు లక్ష రూపాయలు వుండగా, రాబోయే దీపావళి సమయానికి ఏకంగా 2,0,6000 రూపాయల మార్కును చేరుకుంది. అంటే కేవలం కొన్ని నెలల వ్యవధిలోనే వెండి విలువ దాదాపు90శాతంపెరిగింది. సామాన్యప్రజలు, ముఖ్యంగా మధ్యతరగతి వర్గాలు, బంగారం తర్వాత తమ సంపదను కాపాడుకోవడానికి, పెంచుకోవడానికిఎంచుకోవాల్సిన ఉత్తమ మార్గాలలో వెండికూడా ఒకటిగా ఇప్పుడు నిరూపితమవుతోంది. పెద్దపెద్ద సంస్థలుభవిష్యత్ అవసరాల కోసం పెద్దమొత్తంలో వెండినికొనుగోలు చేసినిల్వ చేసుకుంటున్నాయి. ఈ కారణాల వల్ల, వాస్తవ సరఫరా తగ్గి, ధరలు అమాంతంగా పెరుగుతున్నట్లు కథనాలు వస్తున్నాయి.

- దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

## చెత్త చెదారంతో కొత్తగూడెం పట్టణం

భద్రాద్రి కొత్త గూడెం జిల్లా కేంద్రం అయిన కొత్త గూడెం జిల్లా దుమ్ము ధూళితో అపరిశుభ్రంగా ఉంది. బస్‌స్టాండ్ చుట్టూ ప్రధాన వీధుల గుండా ప్లాస్టిక్ కవర్స్ దుమ్ముతో నిండి వుండి అపరిశుభ్రంగా వుంది. నిత్యం కొత్త గూడెంకి ఎంతోమంది వివిధపనుల నిమిత్తం వస్తుంటారు బొగ్గ గనులు వుండడం చుట్టూ పక్కన వున్న ఇల్లందు భద్రాచలం ఖమ్మంల నుండి జన సంచారం వుండడం వల్ల కొత్తగూడెం వ్యాపార కేంద్రంగా వుంది. కొత్త వారు వివిధ పనుల నిమిత్తం వస్తే రోడ్స్ మీద ఉన్న చెత్త చెదారంతో ఇబ్బంది పడుతూ వున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి కొత్త గూడెం పట్టణానికి క్లీన్ సిటీగా మార్చాలి.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

## బాధ్యత విస్మరించరాదు

తల్లిదండ్రులు మనకు జన్మనిచ్చి, పసితనంలో మనల్ని ప్రేమతో పెంచి, చదువులు నేర్పించి మన భవిష్యత్తును నిర్మించారు. మన జీవితంలో వారు మొదటి గురువులు, నిజమైన దేవుళ్లు. చిన్నప్పుడు వారు నిద్ర మానుకుని మన కోసం కష్టపడ్డారు. మన భవిష్యత్తుకోసం తమ సుఖాలను త్యాగం చేశారు. అలాంటి తల్లిదండ్రులు వృద్ధాప్యంలో ఉన్నప్పుడు వారిని నిర్లక్ష్యం చేయడం పెద్దపాపం.

- నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

## చెత్త చెదారంతో కొత్తగూడెం పట్టణం

భద్రాద్రి కొత్త గూడెం జిల్లా కేంద్రం అయిన కొత్త గూడెం జిల్లా దుమ్ము ధూళితోఅపరిశుభ్రంగాఉంది. బస్‌స్టాండ్ చుట్టూ ప్రధాన వీధుల గుండా ప్లాస్టిక్ కవర్స్ దుమ్ముతో నిండి వుండి అపరిశుభ్రంగా వుంది. నిత్యం కొత్త గూడెంకి ఎంతో మంది వివిధ పనుల నిమిత్తం వస్తుంటారు బొగ్గ గనులు వుండడం చుట్టూ పక్కన వున్న ఇల్లందు భద్రాచలం ఖమ్మంల నుండి జన సంచారం వుండడం వల్ల కొత్త గూడెం వ్యాపార కేంద్రంగా వుంది. కొత్త వారు వివిధ పనుల నిమిత్తం వస్తే రోడ్స్ మీద ఉన్న చెత్త చెదారంతో ఇబ్బంది పడుతూ వున్నారు.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

## తగ్గుతున్న విద్యార్థుల సంఖ్య

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలు ప్రతీ సంవత్సరం తగ్గుతున్నాయి. అన్ని విద్యార్హతలు ఉన్న ఉపాధ్యాయులు ప్రభుత్వపాఠశాలల్లో ఉన్నప్పటికీ, గ్రామీణ ప్రాంతాలలో సైతంప్రైవేటు పాఠశాలలపట్ల ఆకర్షితులవుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేటుకు దీటుగా అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నారు. పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, బ్యాగులు, యూనిఫామ్, బెల్ట్, షూ, ఉపకారవేతనాలు, మధ్యాహ్న భోజనపథకాన్ని ప్రభుత్వం అందిస్తోంది. గ్రామాల్లో తల్లిదండ్రులు ఎక్కువగా ప్రైవేటు పాఠశాలల పట్ల ఆకర్షితుల వడంతో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో చేరికలు ప్రతీ సంవత్సరం తగ్గుతున్నట్లు గణాంకాల ద్వారా తెలుస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగటా నికి కృషి చేయాల్సిన అవసరం ఉంది.

- వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

## ప్రజలు, స్వర్ణకారులు సతమతం

ఇటీవల కాలంలో బంగారం ధరలు గణనీయంగా పెరుగుతున్నాయి. దేశీయంగా, అంతర్జాతీయంగా ఆర్థికపరిస్థితులు మార్పుకు లోనవుతుండటమే దీనికి ప్రధాన కారణంగా చెప్పవచ్చు. అమెరికా డాలర్ విలువ మార్పులు, అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరల పెరుగుదల, అలాగే భవిష్యత్తుపై ఉన్న అనిశ్చితి కారణంగా బంగారంవైపుమొగ్గు చూపుతున్నారు. భారతదేశంలో బంగారం కేవలం ఆభరణంగా కాకుండా పెట్టుబడి సాధనంగా భావించబడుతుంది. పండుగలు, పెళ్లిళ్ల వంటి సంద ర్భాల్లో అధిక డిమాండ్ కూడా ధరలను మరింతగా పెంచుతోంది.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

## మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి స్వగృహంలో వైభవంగా అఖండ జ్యోతి ప్రజ్వలన

### - శ్రీశ్రీశ్రీ సిద్ధ యోగిని గురు మాతాజీ ఆధ్వర్యంలో సప్త సప్తాహ పారాయణ మహాయజ్ఞం ప్రారంభం

**కనిగిరి, అక్టోబర్ 16, ప్రభాతవార్త**



కనిగిరి పట్టణంలోని కొత్తపేటలో గురువారం ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి స్వగృహంలో శ్రీశ్రీశ్రీ సిద్ధ యోగిని గురు మాతాజీ ఆధ్వర్యంలో సప్త సప్తాహ పారాయణ మహాయజ్ఞం, అఖండ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన ఈ మహాయజ్ఞం 49 రోజుల పాటు, 7 వారాల సాయి సచ్చరిత్ర పారాయణంగా కొనసాగనుంది. ఈ సందర్భంగా మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి, సతీమణి ఆదిలక్ష్మమ్మ దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ షిర్డీ సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించి పారాయణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. భక్తుల నామస్మరణలతో గృహం ఆధ్యాత్మిక కాంతులతో కళకళలాడింది. ఈ వేడుకకు సాయిబాబా భక్తులతో పాటు అయ్యప్ప స్వామి భక్తులు, శివ స్వామి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తి పారవశ్యంతో పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ శ్రేణులకు ఐవీఆర్ఎస్ కాల్స్

### - జిల్లా అధ్యక్షుడు ఎంపికపై అభిప్రాయ సేకరణ

**ఒంగోలు, ప్రభాతవార్త**

పార్టీ జిల్లా అధ్యక్షుల ఎంపికపై తెలుగుదేశం పార్టీ అధిష్టానం దృష్టి సారించింది. సంస్థాగత ఎన్నికల్లో భాగంగా ఇప్పటికే జిల్లాకు త్రిసభ్య కమిటీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలు తెలుసుకుంది. అధ్యక్ష పదవి రేసులో ఉన్న వారి నుంచి త్రిసభ్య కమిటీ బయోడేటా సేకరించింది. ఎవరైతే అధ్యక్ష పదవికి పోటీ పడుతున్నారో వారు అప్పట్లోనే త్రిసభ్య కమిటీని కలిసి పార్టీకి అందిస్తున్న సేవలను వివరించి తమ పేర్లను పరిశీలించాలని విన్నవించుకున్నారు. ఆ కమిటీ పార్టీ అధిష్టానానికి వారిక బలబలాలు పార్టీ శ్రేణుల మనోగతం ఎలా ఉందో నివేదించింది. చివరిగా గత మంగళవారం నుంచి జిల్లాలోని పలువురు పార్టీ శ్రేణులకు ఐవీఆర్ఎస్ కాల్స్ చేసి అభిప్రాయాలు తెలుసుకుంటుంది. ఇది పార్టీ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ప్రస్తుతం జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్న రాష్ట్ర టూరిజం అభివృద్ధి సంస్థ చైర్మన్, పార్టీ జిల్లా అధ్యక్షుడు నూకసాని బాలాజీని తొలగించి ఆయన స్థానంలో కొత్త వారిని నియమించేందుకు కసరత్తు ప్రారంభించారు. అందులో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, ఏపీ మారిటైం చైర్మన్ దామచర్ల సత్య, దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మీ పేర్లు వినిపిస్తున్నాయి. వారిలో దామచర్ల జనార్ధన్‌కే ఎక్కువ అవకాశాలు ఉన్నట్లు పార్టీ వర్గాలు అంటున్నాయి. మొత్తంగా ఐవీఆర్ఎస్ కాల్స్ రావడంతో త్వరలోనే పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎంపిక ప్రక్రియ కొలిక్కి వస్తుందని ఆశాభావంతో ఉన్నారు.

## మందుబాబులకు గుడ్‌న్యూస్ - అమల్లోకి కొత్త నిబంధనలు

**ఒంగోలు, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ నకిలీ మద్యం వ్యవహారం కలకలం సృష్టించింది. దీంతో మనం తాగేది అసలైన లిక్కరేనా..? నకిలీ తాగేస్తున్నామా..? అనే అనుమానాలు మొదలయ్యాయి. దీని ప్రభావం లిక్కర్ అమ్మకాలపై స్పష్టంగా కనిపిస్తుంది. నకిలీ మద్యం వ్యవహారం వెలుగులోకి వచ్చిన తరువాత ఎక్సైజ్ శాఖ ఆదాయం తగ్గిపోయింది. రాష్ట్రంలో రోజుకు రూ.70 నుంచి రూ.80 కోట్ల రూపాయలు వ్యాపారం జరిగేది. దీంతో నకిలీ మద్యానికి చెక్ పెట్టేందుకు సిద్ధమైంది ఏపీ సర్కార్ నకిలీ మద్యం నిర్మూలనకు మరిన్ని చర్యలు చేపట్టింది. మద్యం దుకాణాలు బార్లలో నాణ్యమైన మద్యాన్నే విక్రయించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. నకిలీ మద్యం నివారణకు నిబంధనలు అమల్లోకి తెచ్చింది ఎక్సైజ్ శాఖ. ఇకపై క్యూఆర్ కోడ్ స్కానింగ్ చేశాకే మద్యం అమ్మేలా నిబంధన పెట్టింది ఎక్సైజ్ శాఖ. ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా మద్యం సీసాపై కోడ్ స్కాన్ చేయాలని నిబంధన పెట్టింది. ప్రతి దుకాణం, బార్ వద్ద ప్రత్యేకంగా బోర్డులు ప్రదర్శించాలని ఆదేశాలు జారీ చేసింది. విక్రయించే మద్యం నాణ్యమైనది ధృవీకరించుకునేట్టు బోర్డులు పెట్టాలని నిబంధనలు పెట్టింది. మద్యం సీసాపై సీల్, క్యాప్, హోలోగ్రామ్, ప్రామాణికత తనిఖీ చేయాలని నిబంధనల్లో పేర్కొంది. ప్రతి దుకాణం బార్‌లో డైలీ లిక్కర్ వెరిఫికేషన్ రిజిస్టర్ అమలు చేయాలని ఆదేశించింది. ఎక్సైజ్ సిబ్బంది రోజు మద్యం దుకాణాల్లో రాండంగా తనిఖీ చేయాలని, తనిఖీ వివరాలు దుకాణంలోని రిజిస్టర్‌లో నమోదు చేయాలని స్పష్టం చేసింది. డిపో నుంచి మద్యం అందాక కనీసం 5శాతం సీసాలు స్కాన్ చేయాలని నిబంధన పెట్టింది. తనిఖీల్లో నకిలీ మద్యం గుర్తిస్తే ఎక్సైజ్ సిబ్బందికి ఫిర్యాదు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. మరో వైపు నకిలీ మద్యం దొరికితే లైసెన్స్ రద్దు చేసి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. ఎక్సైజ్ శాఖ నకిలీ మద్యంపై ఫిర్యాదులకు పర్యవేక్షణ వ్యవస్థ తేవాలని పేర్కొంది. ఫిర్యాదులను 24 గంటల్లో విచారించి నివేదించాలని ఆదేశించినట్లు సమాచారం. మొత్తంగా నకిలీ మద్యం వ్యవహారంలో లిక్కర్లు దూరమవుతున్న వారిలో నమ్మకం కలిగించేలా తాము తాగేది అసలైన లిక్కరే అని తెలుసుకునే విధంగా కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. మందు బాబులకు గుడ్ న్యూస్ చెప్పింది ఏపీ ఎక్సైజ్ శాఖ.

## విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఇచ్ఛాపురం నుండి హిందూపురం వరకు జరుగుతున్న బస్సు జాత జయప్రదం చేయండి

### - ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కుల్లాయి స్వామి రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయికుమార్

**ఒంగోలు, ప్రభాతవార్త**



రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఇచ్ఛాపురం నుంచి హిందూపురం వరకు అక్టోబర్ 22 నుంచి నవంబర్ 12వరకు జరుగుతున్న బస్సు జాత జయప్రదం చేయాలని గురువారం ఒంగోలు పట్టణంలో సీపీఐ కార్యాలయం లింగయ్య భవన్ నందు గోడ పత్రికలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కుల్లాయి స్వామి రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయి కుమార్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఇచ్ఛాపురం నుంచి హిందూపురం వరకు జరుగుతున్న బస్సు జాతకు విద్యార్థిలోకం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పీపీపీ విధానాన్ని ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రకాశం జిల్లా మార్కాపురం మెడికల్ కళాశాలను పీపీపీలో భాగంగా ప్రైవేటీకరణ చేయడానికి తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ చదువుకున్న విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు 6400 కోట్లు విడుదల చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యను కాపాడాలి మూసివేసిన పాఠశాలలను పునః ప్రారంభించాలని తెలిపారు. ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీ అరికట్టి ఫీజు నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరారు. పేద విద్యార్థులకు ఉన్నత చదువుకున్న దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విశ్వ విద్యాలయంలో ఖాళీగా ఉన్న 3480 ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వ బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ హాస్టల్లో మౌలిక వసతులు కల్పించి పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రతి మండలంలో జూనియర్ కళాశాల నియోజవర్గంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ జూనియర్ డిగ్రీ విశ్వవిద్యాలయంలో విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న బస్సు జాతాలో భాగంగా నవంబర్ 2వ తేదీన ఒంగోలు పట్టణంలోకి రావడం జరుగుతుంది. విద్యార్థులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నాయకులు తహీద్, ఇఫ్రాజ్, లోకేష్, స్టాలిన్‌సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## వన్యప్రాణిని వేటాడిన కేసులో వ్యక్తి అరెస్ట్

**బేస్తవారిపేట, అక్టోబరు 16, ప్రభాతవార్త**



వన్యప్రాణిని వేటాడిన కేసులో మండలానికి చెందిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసినట్లు బేస్తవారిపేట అటవీశాఖ అధికారులు గురువారం తెలిపారు. మండలంలోని పోగుల్ల గ్రామం పరిధిలో జరిగిన ఘటనలో తుపాకీతో అడవి జంతువును కాల్చిన మేకల తిమ్మయ్యను బేస్తవారిపేట అటవీశాఖ అధికారులు అరెస్ట్ చేశారు. తిమ్మయ్య అక్రమంగా అడవిలోకి వెళ్లి వన్యప్రాణిని వేటాడినట్లు తేలడంతో, అధికారులు అతనిపై వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద కేసు నమోదు చేసినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. అడవి జంతువులకు హానిచేయడం తీవ్ర నేరమని ఇలాంటి అక్రమ వేట చర్యలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## నేడు మైనంపాడు హైస్కూల్లో జిల్లా స్థాయి హాకీ బాల బాలికల జట్లు ఎంపికలు

**సంతనూతలపాడు, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

సంతనూతలపాడు మండలం మైనంపాడు హైస్కూల్లో ఈనెల 15న శుక్రవారం నాడు అండర్-14, 17 విభాగాల బాల బాలికల హాకీ జట్టు ఎంపిక జరగనున్నట్లు జిల్లా కార్యదర్శి సీహెచ్ వెంకటేశ్వర్లు, ఏ.శిరీషలు గురువారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపిక పక్రియలో పాల్గొనే క్రీడాకారులు తప్పనిసరిగా స్టడీ సర్టిఫికేట్, లీప్ యాప్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుని ఈనెల 17వ తేదీ శుక్రవారం ఉదయం 9.30గంటల లోపు రిపోర్టు చేయాలని తెలిపారు. ఈ ఎంపికలకు అండర్-14 విభాగంలో పాల్గొనే వారు 1-1-2012 తరువాత జన్మించిన వారై ఉండాలని వారు పేర్కొన్నారు. వివరాలకు పీఈటీలు, డీడీ శ్రీనివాసరావు, తిరుమలశెట్టి రవికుమార్‌లు మొబైల్ నెంబర్లు 7989440879, 9951578357 లను సంప్రదించాలని వారు వెంకటేశ్వర్లు, శిరీషలు కోరారు.

ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

## శ్రీ శైలం మల్లన్న సన్నిధిలో భక్తి శ్రద్దలతో తీర్థం తీసుకుంటున్న ప్రధాని నరేంద్రమోడీ

**పెద్దదోర్నాల, అక్టోబర్ 16, ప్రభాతవార్త**



ప్రధాని నరేంద్ర మోడీ గురువారం శ్రీశైలంలో శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి దేవాలయం గురువారం దర్శించుకున్నారు. ప్రత్యేక హారతులు అనంతరం ప్రధానికి ఆలయ అర్చకులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. ఆలయ వేద పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనాలు అందించగా తలవంచి భక్తి పారవశ్యంతో ప్రధాని నరేంద్ర మోడీ తీర్థం స్వీకరించారు. శ్రీశైల మహా పుణ్యక్షేత్రంలో తీర్థం తీసుకోవడం అదృష్టంగా భావిస్తున్నాను. దేశానికి ఆధ్యాత్మిక శక్తిని ప్రసాదించే దివ్యమైన స్థలంగా భావించి ఆదర్శంగా నిలిచారు. భక్తిపారవశ్యంగా తీర్థం తీసుకుంటూ ప్రధాని నరేంద్ర మోడీ భక్తుల హృదయాలలో నిలిచిపోయారు.



# రాష్ట్రీయ పోషణ మాసోత్సవాలు

**ఒంగోలు, ప్రభాతవార్త**

పుట్టినటువంటి పిల్లలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం, ఆ గ్రామం, రాష్ట్రం దేశం అభివృద్ధి చెందుతుందన్న ఉద్దేశం, లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రీయ పోషణ మాసోత్సవాలు వంటి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు పేర్కొన్నారు. గురువారం ఉదయం ఒంగోలులోని అంబేద్కర్ భవనంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ వారి ఆధ్వర్యంలో జరిగిన 8వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవాల ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజాబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన సమాజం ఉన్నప్పుడే ముఖ్యంగా పిల్లలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆ కుటుంబం, ఆ గ్రామం రాష్ట్రం దేశం అభివృద్ధి చెందుతుందన్న ఉద్దేశ్యం, లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ స్థాయి నుండి అంగన్‌వాడీ వ్యవస్థను తీసుకురావడం జరిగిందన్నారు. దేశం యొక్క సంపద, అభివృద్ధి ఆదేశంలోని మానవాళి అభివృద్ధిపై ఆధారపడి ఉంటుందన్నారు. ఉదాహరణకు ఒక కుటుంబంలో నలుగురు పిల్లలు ఉంటే, ఆ నలుగురు పిల్లలు అనారోగ్యంతో ఉంటే ఆ కుటుంబం ఆర్థికంగా నష్టపోవడం జరుగుతుందన్నారు. దేశ పరిస్థితి కూడా అదేనని, ఆ పరిస్థితి ఉండరాదన్న ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రీయ పోషణ మాసోత్సవాలు వంటి అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో తీసుకెళ్లి అమలు చేయాల్సిన బాధ్యత మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ సిబ్బందిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకుంటూ ఆరోగ్యంగా ఉండాలి. ఆరోగ్యకరమైన సమాజంతోనే దేశాభివృద్ధి ముడి పడి ఉందన్నారు. ఆరోగ్యకరమైన సమాజంతోనే దేశాభివృద్ధి ముడిపడి ఉందన్నారు. ఆరోగ్యకరమైన పౌష్టికాహారలోపం లేని పిల్లలను సమాజానికి అందించాల్సిన బాధ్యత ఐసీడీఎస్ సిబ్బందిపై ఉందన్నారు. ఆరోగ్యంగా ఉన్న ప్రజలు ఏ ప్రాంతంలో ఉంటారో వాళ్ళు నాలెడ్జి పరంగా, శక్తి పరంగా ఏదో ఒక రకంగా దేశ అభివృద్ధిలో భాగస్వాములు అవడంతో ఆ దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు. 6 సంవత్సరాల లోపు పిల్లలకు సరైన బలవర్ధకమైన ఆహారం, పోషకాలు సమపాళ్ళలో పౌష్టికాహారం అందినప్పుడే వాళ్ళ బ్రెయిన్ వృద్ధి చెంది దాని ప్రభావం వారి జీవితంపై పడి వారు ఆరోగ్యపరంగా శక్తి పరంగా ఉంటారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పౌష్టికాహార, ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటూ గర్భవతులు, బాలింతలు ఆరోగ్యమైన జీవనం సాగించాలన్నారు. అలాగే బిడ్డ పుట్టిన మొదటి రోజు నుండి మంచి పౌష్టికాహారం తీసుకుంటూ వైద్యుల సలహాలు సూచనలు తప్పక పాటిస్తూ ఆరోగ్యకరమైన బిడ్డలను సమాజానికి అందించాల్సిన బాధ్యత ప్రతి తల్లిపై ఉందన్నారు. నేను అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లాలి అని ఉత్సాహం, భావనను పిల్లల్లో పెంపొందేలా వాళ్ళు ఇష్టంగా తినగలిగేలా పౌష్టికాహారం అందించాల్సిన బాధ్యత అంగన్‌వాడీ కేంద్రాల సిబ్బందిపై ఉందని, ఈ విధంగా పని చేయాలని జిల్లా కలెక్టర్, ఐసీడీఎస్ సిబ్బందికి సూచించారు. వీలైనంత వరకు పిల్లల తల్లిదండ్రులను కూడా ఇలాంటి కార్యక్రమాల్లో భాగస్వాములను చేసినప్పుడు మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ సువర్ణ, మెప్మా పీడీ శ్రీహరి, ఆర్బీఎస్‌కే ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ భాగీరథ, విజయ చారిటబుల్ ఫౌండేషన్ న్యూట్రిషన్ స్పెషలిస్టు డాక్టర్ రవీంద్ర కుమార్ తదితరులు ప్రసంగిస్తూ రాష్ట్రీయ పోషణ మాసోత్సవాల ఉద్దేశంను, పౌష్టికాహారం యొక్క ఆవశ్యకతను తెలియజేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలోని పిల్లలు జనరల్ నాలెడ్జి ప్రశ్నలకు సమాధానాలు చెప్పడం, రైమ్స్ పాడటాన్ని జిల్లా కలెక్టర్ ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా పౌష్టికాహారంపై అవగాహన కల్పించడంలో భాగంగా రూపొందించిన పోస్టర్స్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. విశేష కృషి చేసిన 9 మంది సూపర్‌వైజర్లకు జిల్లా కలెక్టర్ బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నప్రసాన సామూహిక శ్రీమంతాల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీవెస్ శాఖ అధికారులు, సిబ్బంది, ప్రదం స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, అంగన్‌వాడీ పిల్లల తల్లిదండ్రులు, గర్భవతులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ మెడికల్ కళాశాలల నిర్మాణం, నిర్వహణ బాధ్యత ప్రభుత్వానిదే

### - వైఎస్సార్‌సీపీ కోటి సంతకాల సేకరణలో మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు

**మార్కాపురం రూరల్, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

"ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణం, నిర్వహణ పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే అని గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి అన్నా వెంకట రాంబాబు అన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయడాన్ని నిరసిస్తూ, ఆ జీవోలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కోటి సంతకాల ప్రజా ఉద్యమంలో భాగంగా మార్కాపురంలో ప్రత్యేక కార్యాచరణ కొనసాగుతోంది. ఈ ఉద్యమంలోభాగంగా గురువారం మార్కాపురం పట్టణంలోని 35వ వార్డులో మాజీ ఎమ్మెల్యే మరియు వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు పాల్గొన్నారు. స్థానిక ప్రజలను వ్యక్తిగతంగా ఆయన కలసి, ప్రభుత్వ జీవోల వ్యతిరేకంగా సంతకాలు తీసుకుంటూ ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అన్నా రాంబాబు మాట్లాడుతూ ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేసేలా జీవోలు జారీ చేయడం తగదని అన్నారు. ఇది పేద విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టే చర్యగా మేము భావిస్తున్నామన్నారు. ప్రజా ఉద్యమం ద్వారా ఈ ప్రభుత్వానికి కనువిప్పు కలగాలనేది మా ఆశయమని అన్నారు. పట్టణంలోని ప్రజలు నుండి ఈ కార్యక్రమానికి విశేష స్పందన వచ్చిందని తెలిపారు. వందలాది మంది తమ సంతకాల ద్వారా ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా తమ నిరసనను తెలియజేశారు. సంతకాల సేకరణతో పాటు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వంతీసుకుంటున్న అన్యాయ నిర్ణయాలపై అవగాహన కల్పించారు. ప్రజల భాగస్వామ్యంతో ఈ ఉద్యమాన్ని మరింత విస్తృతం చేస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజల ఆశల్ని త్రోసిపుచ్చే విధంగా నిర్ణయాలు తీసుకుంటే, వాటిని వెనక్కి తీసుకునే వరకు తమ పోరాటం ఆగదన్నారు. మెడికల్ విద్య అందరికీ అందుబాటులో ఉండాలి గానీ కొన్ని కార్పొరేట్ సంస్థల లాభాల కోసమే ఉండకూడదని అన్నారు. కార్యక్రమంలో పలు వార్డుల ప్రజలు, పార్టీ నాయకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా కొనసాగు తున్నదనీ, తదుపరి రోజుల్లో మరింత ఉత్సాహంగా ముందుకు తీసుకెళ్లనున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.





## ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయంలో జిఎస్టి సూపర్ సేవింగ్స్‌పై సదస్సు

**ఒంగోలు, ప్రభాతవార్త**




ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి రిజిస్టర్ హరిబాబు ఆదేశాల మేరకు విద్యాలయంలో సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ అనే అంశంపై విద్యాలయ కళాశాల ప్రిన్సిపల్ నిర్మలమణి సదస్సును నిర్వహించారు. ప్రిన్సిపల్ నిర్మలమణి మాట్లాడుతూ భారతదేశ ప్రస్తుత ఆర్థిక పరిస్థితి అమెరికా విధించిన ప్రపంచ సుంఖాల ప్రభావము, ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన మేకింగ్ ఇండియా, ఆత్మా నిర్భర్ భారత్ వంటి దాశనిక కార్యక్రమాలపై ఆమె ప్రసంగించారు. వారి మాటలు విద్యార్థులలో అవగాహన మరియు దేశభక్తిని రేకెత్తించాయి. భారతదేశము యొక్క ఆర్థిక స్థితిస్థాపకతా మరియు ఆవిష్కరణ ఆధారిత భవిష్యత్తును నొక్కి చెప్పారు. ప్రొఫెసర్ రాజమోహన్ మాట్లాడుతూ భారతదేశ భారతదేశ భవిష్యతు ఆర్థిక ధోరణులు 2.0 సంస్కరణలు మరియు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అవేర్నెస్ పై ప్రసంగించారు. అధ్యాపకులు డాక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ డిజిటల్ ఎకానమీ, సూపర్ జీఎస్టీ, ఏ వన్ ఆటోమేషన్, సూపర్ సేవింగ్, గ్రీన్ గ్రోత్, స్మార్ట్ టాక్సేషన్, స్థిరమైన వినియోగం, ప్రపంచ వాణిజ్య మార్పులు, ఆదాయ అసమానత విద్యార్థులకు స్ఫూర్తినిచ్చాడు. జీఎస్టీ 2.0 భవిష్యత్తు వెర్షన్ రియల్ టైమింగ్ ట్రాకింగ్ వేగవంతమైన రిఫండ్లు తక్కువ కాగితపు పని మరియు మెరుగైన మోసపు గుర్తింపు కోసము ఏ వన్ మరియు బ్లాక్ చేసి ఉపయోగించి పూర్తిగా డిజిటల్‌గా ఉంటుందన్నారు. ఏం రవీంద్రకుమార్ మాట్లాడుతూ జీఎస్టీ మరియు సూపర్ జీఎస్టీ మరియు సూపర్ సేవింగ్స్ పై విద్యార్థులకు వివరించారు. జీఎస్టీ పై అవగాహన కోసం ఈ క్రింది విధంగా వివరించారు చౌకైన యంత్రాలు మరియు బయో ఫెస్టివల్స్ పై తక్కువ రేట్లు ఉన్న రైతులకు ఖర్చులను తగ్గించడానికి మరియు స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడానికి సహాయపడతాయి. కార్యక్రమంలో అధ్యాపకులు బి పద్మజ, సురేషు అశ్వత్ నారాయణ, అధ్యాపకేతర సిబ్బంది ఏడుకొండలు, ప్రసన్నకుమార్. వి కాశీ విశ్వనాధ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## జై భీమ్‌రావు భారత్ పార్టీ రౌండ్‌టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలి

**ఒంగోలు, ప్రభాతవార్త**



జైభీమ్‌రావు భారత్ పార్టీ ఆధ్వర్యంలో జరుగునున్న రౌండ్ టేబుల్ సమావేశంనకు సంబంధించి న పాంప్లెట్ ఆవిష్కరణ కార్యక్రమం గురువారం ఒంగోలు కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా ఉన్న బౌద్ధధర్మ ప్రచార కేంద్రం దగ్గర జరిగింది. ఈ కార్యక్రమం పార్టీ జిల్లా అధ్యక్షుడు కేవీ కృష్ణారావు దళిత మహాసభ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు పాలడుగు విజయేందర్ బహుజన్, దళిత కళా మండలి రాష్ట్ర కన్వీనర్ చిట్టి మాల సంపత్ కుమార్, బీసీ నాయకులు పిన్నిక శ్రీనివాస్, ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్, తదితర సంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రౌండ్ టేబుల్ సమావేశం ఈనెల 18 శనివారం సాయంత్రం నాలుగు గంటలకు అంబేద్కర్ భవన్ నందు నిర్వహించ బడుతుందని ఆ పార్టీ సభ్యులు తెలిపారు. కావున ఈ కార్యక్రమమునకు ప్రజాస్వామిక పోరాట నాయకులు, డాక్టర్లు, లాయర్లు, ఉద్యోగ సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు, ప్రతిపక్ష రాజకీయ పార్టీల నాయకులు, మేధావులు ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం రౌండ్‌టేబుల్ సమావేశ పాంప్లెట్‌ను ఆవిష్కరించారు.

## ఘనంగా శిద్దా సుధీర్ కుమార్ జన్మదిన వేడుకలు

### - జిల్లా వ్యాప్తంగా సామాజిక సేవ కార్యక్రమాలు

### - జ్యోతి గ్రానైట్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

**చీమకుర్తి,అక్టోబర్ 16, ప్రభాతవార్త**





పారిశ్రామిక వేత్త, చాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ సెంట్రల్ జోన్ ఉపాధ్యక్షులు, మాజీమంత్రి శిద్దా రాఘవరావు తనయులు శిద్దా సుధీర్ కుమార్ జన్మదిన వేడుకలు గురువారం వేడుకగా జరిగాయి. ఒంగోలు లోని వారి నివాసంలో అభిమానుల కోలాహలం నడుమ అట్టహాసంగా నిర్వహించారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలపడానికి అభిమానులు,పార్టీ నాయకులు, యువత, వ్యాపార వర్గాల నాయకులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఈ వేడుకలలో అభిమానులు, వ్యాపార, వాణిజ్య,గ్రానైట్ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొని శిద్దా సుధీర్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతుల సమక్షంలో ఒంగోలు లోని వారి నివాసంలో లక్ష్మి గ్రానైట్ మేనేజర్ ఉప్పుటూరి కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేకును శిద్దా సుధీర్ కుమార్ దంపతులు కుటుంబ సభ్యులతో కలసి కట్ చేశారు. తొలుత శిద్దా రాఘవరావు దంపతులు శిద్దా సుధీర్ కుమార్‌కు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉప్పుటూరి కృష్ణ, ఆధ్వర్యంలో భారీ గజమాలతో శిద్దా సుధీర్ కుమార్ దంపతులు శిద్దా రాఘవరావు దంపతులను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొగ్గవరపు సుబ్బారావు, పల్లపోతు వెంకటేశ్వర్లు, జలదంకి కృష్ణారావు జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు భారీ కేక్ మరియు గజమాలతో శిద్దా సుధీర్ కుమార్ దంపతులను, శిద్దా రాఘవరావు దంపతులను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా సంతకాల సేకరణ

**కొత్తపట్నం, అక్టోబర్ 16, ప్రభాతవార్త**




కొత్తపట్నం మండలం మోటుమల గ్రామంలో వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైఎస్ఆర్సిపి ఒంగోలు నియోజకవర్గం సమన్వయకర్త, చుండూరు రవిబాబుపాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేట్ సంస్థలకు అప్పచెప్పడాన్ని వైఎస్ఆర్సిపి తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలియజేశారు. ప్రైవేటీకరణ జరిగితే పేద విద్యార్థులకు వైద్య విద్య అందనంత దూరంలో ఉంటుందని, ఫీజులు తీవ్రస్థాయిలో పెరుగుతాయని దీనివల్ల ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్యం అందుబాటు కాదని తెలియజేశారు. కొత్తగా నిర్మిస్తున్న ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటు వ్యక్తులకు అప్పచెప్పకూడదని డిమాండ్ చేశారు. అలాగే ప్రజా నిధులతో నిర్మిస్తున్న భవనాలు ఆసుపత్రులను పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొని రావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త చుండ్రు రవిబాబు వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు లంకపోతు అంజిరెడ్డి, ఈతముక్కల ఎంపిటిసి సభ్యులు రవి, స్థానిక సర్పంచ్ గోపి, గ్రామ పార్టీ అధ్యక్షులు వెంకటరెడ్డి, గ్రామ నాయకులు శ్రీనివాసులు రెడ్డి, సిహెచ్ బ్రహ్మయ్య, వెంకటేశ్వర్ రెడ్డి, శివారెడ్డి మరియు పార్టీ సభ్యులు మహిళ జిల్లా రాష్ట్ర, జిల్లా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి మాల ధారణ స్వాములకు అన్నదాన కార్యక్రమం



**కొరిశపాడు, అక్టోబరు 16, ప్రభాతవార్త**
శ్రీ గణపతి మురుగన్ అయ్యప్ప స్వామి సేవా సమితి మేదరమెట్ల వారి ఆధ్వర్యంలో మాల ధారణ స్వాములకు శుక్రవారం నుంచి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. గ్రామంలోని పాత గుంటూరు రోడ్డులో నిర్మాణంలో ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయం నందు గత కొన్ని సంవత్సరాలుగా గ్రామ పెద్దలు ప్రజల సహకారంతో ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈనెల 17 శుక్రవారం నుంచి నవంబర్ నెల 27వ తేది నుండి 42 రోజులపాటు స్వాములకు ఈ అన్నదాన కార్యక్రమం జరుగుతుందన్నారు. అయ్యప్ప స్వామి మాలధారులు, శివ స్వాములు, భవాని మాతలు, గోవింద స్వాములు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరారు. మేదరమెట్ల గ్రామ స్వాములే కాక పరిసర గ్రామ స్వాములు కూడా ఈ అన్నదాన ప్రసాదాలను స్వీకరించాలన్నారు. ప్రతిరోజు ఇప్పటివరకు 32 సార్లు మాల ధారణ చేసి మణికంఠను దర్శించుకున్న కర్నాటి సుబ్రహ్మణ్యస్వామి ఆధ్వర్యంలో జరుగు అయ్యప్ప స్వామి పూజలలోను భజనలలో మాల ధారణస్వాములు అయ్యప్ప స్వామి భక్తులు విరివిగా పాల్గొనవలసిందిగా సేవా సమితి వారు కోరారు.

## నేడు వివాహానికి హాజరు కానున్న అశోక్ కుమార్



**అద్దంకి, అక్టోబరు 16, ప్రభాతవార్త**
అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ మండలంలోని కొటికలపూడి గ్రామ పంచాయతీ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీలో శుక్రవారం సాయంత్రం 7.30గంటలకు తిప్పాబత్తిన వారి వివాహ వేడుకలలో పాల్గొంటారని పార్టీ కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

## మంత్రాలయం పూజలలో పాల్గొన్న మంత్రి గొట్టిపాటి



**అద్దంకి, అక్టోబరు 16, ప్రభాతవార్త**
రాష్ట్ర విద్యుత్‌శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ మంత్రాలయంలోని శ్రీగురు రాఘవేంద్ర స్వామి ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ పూజలలో మంత్రితోపాటు ఉమ్మడి ప్రకాశం జిల్లా శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, అశోక్ రెడ్డి, నారాయణరెడ్డి, తదితరులు వున్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో పేదలకు బియ్యం పంపిణీ



**అద్దంకి ,అక్టోబరు 16 ,ప్రభాతవార్త**
ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ సింగర్ కొండ అద్దంకి ఆధ్వర్యంలో కట్టెబోయిన రవీంద్ర బాబు ఆర్థిక సౌజన్యతో, అద్దంకిలోని ఇద్దరు పేద మహిళలకు,రెండు టిక్కీలు బియ్యం పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు బాచిన శివధర పూర్ణచంద్రరావు తదితరులు వున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**అద్దంకి ,అక్టోబరు 16, ప్రభాతవార్త**
అద్దంకి పట్టణంలోని ద్వారాక నగర్‌లో కొత్తగా నిర్మించిన విద్యుత్ సబ్‌స్టేషన్ కొరకు నూతన లైన్ ఏర్పాటు పనుల నిమిత్తం గోపాలపురం, తిమ్మాయిపాలెం గ్రామాలకు ఉదయం 9గంటలనుండి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. అదే విధంగా అద్దంకి పట్టణంలోని కాకానిపాలెం, మౌలానగర్, కలవకూరు రోడ్డు, ద్వారాకనగర్, ఆటో నగర్, సింగరకొండ నుంద మధ్యాహ్నం 12గంటల నుండి సాయింత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఎడిఇ ఎం. దామోదర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## సూపర్ జీఎస్టి, సూపర్ సేవింగ్స్‌పై

### అద్దంకిలో అవగాహన ర్యాలీ







**అద్దంకి ,అక్టోబరు 16, ప్రభాతవార్త**
రవాణా శాఖ బాపట్ల జిల్లా అధికారుల ఆధ్వర్యంలో అద్దంకి లో గురువారం ఉదయం నామ్ రోడ్డు కలవకూరు రోడ్డు ప్రారంభం నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు రవాణా శాఖ అధికారులు, జీఎస్టి అధికారులు ఆటో ఓనర్స్, డ్రైవర్స్, వ్యవసాయదారులు తో ప్రత్యేక ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అద్దంకి పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ర్యాలీకి అద్దంకి తహశీల్దార్ జి శ్రీచరణ్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ఒకే దేశం ఒకే పన్ను విధానంతో రాష్ట్ర, దేశ ప్రజలందరికీ జీఎస్టీ తగ్గింపు ఫలాలు అందరూ అందిపుచ్చుకునే విధంగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు చారిత్రాత్మక జీఎస్టీ సవరణ చేశాయని అందరూ ఆనందంతో ఆస్వాదించాలని అన్నారు. డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ బి మల్లికార్జున రావు మాట్లాడుతూ చిన్న, మధ్యతరగతి, ప్రజలకు, వ్యవసాయదారులకు, రవాణా రంగానికి, ఆత్యవసర ఔషధాలపై దాదాపు 90 శాతం వస్తువులపై పది నుండి 18 జీఎస్టిని తగ్గించి దేశ ప్రజలందరికీ దీపావళి కానుకనిచ్చిన రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ జీఎస్టి సవరణలను అందరూ ఉపయోగించుకోవాలన్నారు. డీలర్స్ ఎవరైనా జీఎస్టి తగ్గింపు సవరణలు అమలు చేయకుండా ఉంటే 1915 నెంబర్ కు కాల్ చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐ బి కిషోర్, ధూళిపాల సుబ్బారావు, స నరేంద్ర, అంకమ్మరావు, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ చక్రవర్తి, సురభి రాంబాబు, డి రాజా, తిరుపతయ్య, దస్తగిరి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అద్దంకిలో కోటి సంతకాల ఉద్యమం ప్రారంభం

### -1,2 వార్డులలో ఇంటింట సంతకాలు సేకరణ





**అద్దంకి, అక్టోబరు 16, ప్రభాతవార్త**
అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు అద్దంకి పట్టణ వైసిపి అధ్యక్షులు కాకాని రాధ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో 1వ వార్డు కౌన్సిలర్ కొత్తగోర్ల వెంకటసుబ్బారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కస్తూరిబాయి ఆనంతలక్ష్మి పర్యవేక్షణలో గురువారం సాయంత్రం 1, 2 వార్డులలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ విడుదల చేసిన బ్రోచర్ ను అవిష్కరించడంతో పాటు ఇంటింటి తిరిగి సంతకాల సేకరణ నిర్వహించారు. జగనన్న మంజూరు చేసిన మెడికల్ కాలేజీలను ప్రైవేట వ్యక్తులకు అప్పగించే నిర్ణయానికి వ్యతిరేకంగా ఈ కోటి సంతకాల సేకరణను రాష్ట్రవ్యాప్తంగా పార్టీ నిర్వహిస్తుంది. తదనుగుణంగా అద్దంకి పట్టణంలో కూడ ఈ ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అద్దంకి పట్టణ వైసిపి నేతలు, వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉచితంగా ఎముకల పటుత్వ పరీక్ష

**దర్శి, అక్టోబర్ 16, ప్రభాతవార్త**
శ్రీ ఆదిత్య హేరత ఆయుర్వేద వైద్యశాల దర్శి నందు( అద్దంకి రోడ్డులో ఉన్న శ్రీ పద్మావతి కళ్యాణ మండపం పక్కన) బీఎండీ క్యాంపు ఈనెల 17వ తేదీ ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు జరుగుతుంది. ఈ యొక్క క్యాంపు నందు ఎముకల పటుత్వ పరీక్ష ఉచితంగా చేయబడుతుంది. 2500 రూపాయల విలువ గల ఈ పరీక్ష ఉచితంగా చేయబడుతుంది. కాబట్టి దర్శి ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని డాక్టర్ ఎం.జోషి, రాజేష్ బీఏఎంఎస్ తెలిపారు. ఈ పరీక్ష ద్వారా ఎముకల యొక్క సాంద్రత తెలుస్తుంది. వెన్నునొప్పి, నడుము నొప్పులు, మోకాళ్ళ నొప్పులు కలిగిన వారు, మెడలు నొప్పులు కలిగిన వారు తప్పనిసరిగా చేయించుకోవాలని డాక్టరు తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ ఉపయోగించుకోవాలన్నారు.

## క్రికెట్ చిచ్చర పిడుగు మొగిలి వీర వెంకటశివ నాగ సిద్దార్ధకు

### సీబీఐటీ విద్యాసంస్థల యాజమాన్యం సత్కారం



**అద్దంకి రూరల్ , అక్టోబరు 16 , ప్రభాతవార్త**
క్రికెట్ ఆటలో అంగర్ – 14లో జాతీయ స్థాయి పోటీల కు ఎంపికైన మాగులూరు మండలం కొప్పరం గ్రామానికి చెందిన అంగన్వాడీ కార్యకర్త మొగిలి తిరుమల పాత్రికేయుడు సుబ్బారావుల కుమారుడు మొగిలి వీర వెంకటశివ నాగ సిద్దార్థ ను తను 7వ తరగతి చదవుతున్న పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట లోని ప్రముఖ విద్యా సంస్థ సీబీఐటీ విద్యా సంస్థల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. సంస్థ చైర్మన్ పుబ్బగిరి యోగిరెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ డి.భారతి లు సంస్థ తరపున విద్యా సంస్థ బోదన , బోదనేతర సిబ్బంది, మొగిలి వీర వెంకటశివ నాగ సిద్దార్థ ను సహచర విద్యార్థుల సమక్షంలో ఘనంగా జ్ఞాపికతో సత్కరించారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ యోగిరెడ్డి మాటాల్డుతూ తమ విద్యాసంథలో చదువుకునే విద్యారులు వివిధ రంగాలలో ప్రతిభలను గుర్తించి తగిన ప్రోత్సాహం అందిస్తామన్నారు. సంతమాగులూరు మండలం కొప్పరం గ్రామానికి చెందిన మొగిలి వీర వెంకటశివ నాగ సిద్దార్థ క్రికెట్ లో అండర్ –14లో ప్రతిభ కనబరచి జాతీయ స్థాయి ఎంపిక పోటీలకు అర్హత సాదించడం తమకు తమ సంస్థకు ఎంతో గర్వకారణమన్నారు. సిద్దార్థ కు అన్ని విదాల అండగా నిలుస్తామని యోగిరెడ్డి తెలిపారు.

## జగనన్న పేద విద్యార్థులకోసం సాధించిన మెడికల్ కళాశాలలు

## ప్రవేటు సంస్థలకు అప్పగించడాన్ని విరమించుకోవాలి

### - సంతమాగులూరు మండలంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ఊట్ల నాగేశ్వరరావు



**సంతమాగులూరు ,అక్టోబరు 16 ,ప్రభాతవార్త**
వైసీపీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి పేదల అభ్యున్నతే లక్ష్యంగా పరిపాలన సాగించిన వై యస్. జగన్మోహనరెడ్డి పరిపాలనలో పేద విద్యార్థుల కు ఉన్నత విద్యను అందుబాటులోక ఇతీసుకు వచ్చేందుకు తన ఐదేళ్ల పాలనలో రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సాదించిన 17 మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం కుట్ర పూరితంగాప్రవేటు సంస్థలకు అప్పగించడాన్ని విరమించుకోవాలని వైసీపీ సంతమాగులూరు మండల కన్వీనర్ ఊట్ల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. పార్టీ పిలుపు మేరకు మెడికల్ కళాశాలల ప్రవేటీకరణకు వ్యతిరేకంగా సంతమాగులూరు మండలంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఊట్ల నాగేశ్వరరావు ప్రారంభించారు. మొదటి రోజు గురిజేపల్లి , చవటిపాలెం, తంగేడుమల్లి, మిన్నెకల్లు గ్రామాలలో పార్టీ మండల నేతలు పర్యటించి ప్రజల నుండి సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుండి మంచి ఆదరణ లభించినట్లు నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఊట్ల నాగేశ్వరరావు, యర్రం బ్రహ్మారెడ్డి,ఎంపీటీసీ అడవి శ్రీనివాసరవు,ఎంపీటీసీలు నాగేశ్వరరావు,వెంకటేశ్వర్లు, బండి కోటిరెడ్డి,పెరుమాళ్ల రాజు,హోటల్ బుజ్జి,రంగయ్య, చిరంజీవి, సైదా,నాగమల్లి తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ వీరుడు సిద్దార్థను సత్కరించిన సంతమాగులూరు ప్రెస్ క్లబ్



**అద్దంకి రూరల్ ,అక్టోబరు 16 , ప్రభాతవార్త**
క్రికెట్ ఆటలో అంగర్ –14 లో జాతీయ స్థాయి పోటీల కు ఎంపికైన సంతమాగులూరు మండలం కొప్పరం గ్రామానికి చెందిన అంగన్వాడీ కార్యకర్త మొగిలి తిరుమల పాత్రికేయుడు సుబ్బారావుల కుమారుడు మొగిలి వీర వెంకటశివ నాగ సిద్దార్థ ను సంతమాగులూరు ప్రెస్ క్లబ్ సభ్యులు కొప్పరం గ్రామంలోని సిద్దార్థ ఇంటికి వెళ్లి ఘనంగా సత్కరించారు. పాత్రికేయుని కుమారునిగా సిద్దార్ద జాతీయ పోటీలకు ఎంపిక కావడం అభినందనీయమని ఈ సందర్భంగా వక్తలు మొగిలి వీర వెంకటశివ నాగ సిద్దార్థ ను క్రికెట్ లో మెళుకువలు నేర్పిన కోచ్ గంటెనపాటి ఇశ్రాయిల్ అలియాస్ అఖిల్ ను కొనియాడారు. మొగిలి వీర వెంకటశివ నాగ సిద్దార్థ తల్లిదండ్రులను ప్రోత్సాహన్ని అభినందించారు. ఈ సందర్భంగా సిద్దార్థను కోచ్ అఖిల్ ను సిద్దార్ద కుటుంభ సభ్యుల సమక్షంలో దుశ్శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంతమాగులూరు ప్రెస్ క్లబ్ అద్యక్షులు కంచర్ల సుబ్బారావు, కార్యదర్శి షేక్ కాలేషా, ఉపాధ్యక్షులు ఓర్సు కొండలరావు, సహయ కార్యదర్శి షేక్ నాగూర్, కార్యవర్గ సభ్యులు బాలాంజనేయులు,క్రీడీకారుని తండ్రి సంతమాగులూరు ప్రెస్ క్లబ్ కోశాధికారి మొగిలి సుబ్బారావు, క్రీడాకారుని తల్లి తిరుమల కుటుంభ సభ్యులు బలుపునూరి వెంగళరెడ్డి,సీనియర్ జర్నలిస్ట్ ఏపీయూడబ్ల్యుజే ఉమ్మడి ప్రకాశం జిల్లా మాజీఉపాధ్యక్షులు బలుపునూరి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మాసోత్సవాలు - సీడీపీఓ సుధ

### - ముఖ్య అతిధిగా పాల్గొన్న సంతమాగులూరు ఏఎంసీ చైర్మన్ రమేష్



**సంతమాగులూరు ,అక్టోబరు 16 ,ప్రభాతవార్త**
పోషణ మాసోత్సవాల కార్యక్రమ ముగింపు వేడుకలు గురువారం ఐసిడిఎస్ ప్రాజెక్టు, సంతమాగులూరు పరిధిలో ఘనంగా నిర్వహించారు ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మాసోత్సవాలు సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 16 వరకు సంతమాగులూరు మరియు బల్లికురవ మండలాల్లో నెల నుండి వివిధ కార్యక్రమాలు నిర్వహించి ఈరోజు ప్రాజెక్టు స్థాయిలో చేస్తున్నట్లు సిడిపిఓ డి సుధా తెలియజేశారు.ఈ సంవత్సరం పోషణ మాసోత్సవాల్లో భాగంగా నవజాత శిశువులకు తల్లిపాల ప్రాముఖ్యత, ఆరు నెలలు నిండాక పిల్లలకు తల్లిపాలతో పాటు ఎటువంటి ఆహారం ఇవ్వాలి, పిల్లల్లో వచ్చే ఊబకాయం వాటి నష్టాలు, గర్భవతులు బాలింతలు పిల్లల సంరక్షణలో పురుషుల భాగస్వామ్య ప్రాముఖ్యత, 36 సంవత్సరాల పిల్లలకు అపార్ ఐడి నమోదు కార్యక్రమం, బాల్యారంభ విద్యా ప్రాముఖ్యత, సంప్రదాయ ఆరోగ్యకరమైన వంటల పోటీలు, విద్యార్థులకు పోషకాహారం గురించి పోటీలు నిర్వహించడం జరిగింది అని ఈ సందర్భంగా సిడిపిఓ తెలియజేశారు.ప్రతి అంగన్వాడీ కేంద్రంలో తండ్రులు పిల్లల సంరక్షణలో భాగస్వామ్యం అయ్యేలా సెల్ఫీ పాయింట్స్ ద్వారా అవగాహన కల్పించడం జరిగినది దీనిలో పురుషులు ఆసక్తికరంగా పాల్గొన్నారు అని చెప్పారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంతమాగులూరు మండలం ఏఎంసీ చైర్మన్ తేలప్రోలు రమేష్ గారు విచ్చేసి అంగన్వాడీల ద్వారా ప్రజలకు పోషకాహారాన్ని అందిస్తున్నారని దానికి లబ్ధిదారుల సక్రమంగా వినియోగించుకోవాలని తెలియజేశారు. అంగన్వాడీ టీచర్లు ఏర్పాటు చేసిన న్యూట్రిషన్ స్టాల్ ను సందర్శించి రాగులు, సజ్జలు, జొన్నలు, కొర్రలు వంటి చిరుధాన్యాలతో చేసిన వంటలను రుచి చూసి కొనియాడారు. అనంతరం చిన్నారుల మహిళల హెల్ప్ లైన్ నెంబర్స్ పోస్టర్ని ఆవిష్కరించి ప్రజలను అంగన్వాడీ టీచర్లకు ఇవ్వడం జరిగింది. అనంతరం సీమంతాలు నిర్వహించి గర్భిణీలకు సారె అందజేయడం జరిగింది. అంగన్వాడీ కేంద్రాల ద్వారా సేవలు చక్కగా అందించిన వారికి ప్రతి సెక్టార్ నుండి ఒక ఉత్తమ అంగన్వాడీ టీచర్లు గుర్తించి వారిని మెమెంటో మరియు శాలువాతో సత్కరించడం జరిగినది.కార్యక్రమానికి ఐసిడిఎస్ సిబ్బంది, మెడికల్ సిబ్బంది, రెండు మండలాల అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రికెట్ చిచ్చర పిడుగు సిద్దార్థ తల్లి తిరుమలకు

### ఐసీడీఎస్ ఆద్వర్యంలో ఘన సన్మానం



**సంతమాగులూరు ,అక్టోబరు 16,ప్రభాతవార్త**
కొప్పరం నెహ్రూ నగర్ అంగన్వాడీ కార్యకర్త మొగిలి తిరుమల 13 సంవత్సరాల కుమారుడు సిద్దార్థ అండర్ 14 జట్టు కింద అంతర్రాష్ట్ర క్రికెట్ జట్టులో అవకాశం కలిగి గెలిచినందుకు తిరుమలని ఏం సి చైర్మన్ తేలప్రోలు రమేష్, సిడిపిఓ సుధ ఐసిడిఎస్ సిబ్బంది శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో సిద్దార్ద తల్లి అంన్వాడీ కార్యకర్తగా పనిచేస్తుండగా కుమారుడు సిద్దార్దను విద్యాలోనూ ,క్రీడల్లోనూ రాణించే విధంగా ప్రోత్సహం అందిస్తున్నారు. అంగన్వాడీ కార్యకర్త మొగిలి తిరుమల పాత్రికేయులు సుబ్బారావు దంపతుల ను కొనియాడారు. కార్యక్రమానికి ఐసిడిఎస్ సిబ్బంది, మెడికల్ సిబ్బంది, రెండు మండలాల అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు

## ఈమట్ ఆన్‌లైన్ ఎగ్జామ్ జిల్లా కోఆర్డినేటర్‌గా రమేష్



**కొనకనమిట్ల, అక్టోబర్ 16, ప్రభాతవార్త**
ఈమట్– ఎడ్యుకేషనల్ ఎపిఫనీ మెరిట్ టెస్టు అనే ఎన్జీవో సంస్థ మన ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 7, 10వ తరగతుల ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సాహించడం కోసం ఆన్‌లైన్ పరీక్ష నిర్వహించి ప్రతిభ కనపరిచిన జిల్లా, రాష్ట్ర స్థాయిలో మొదటి ముగ్గురికి నగదు, ప్రశంసా పత్రంతో ప్రోత్సహించడం జరుగుతుందని ఈమెట్ ఎడ్యుకేషనల్ ఏపీ ఫని మెరిట్ టెస్ట్ జిల్లా కోఆర్డినేటర్ వి.రమేష్ తెలిపారు. ఈ ఎగ్జామ్ రెండు స్థాయిలో జరుగుతుంది ప్రియంస, మెయిన్స్‌గా జరుగుతుంది. ఈ ఎగ్జామ్ ప్రతి మండలంలో మండల కోఆర్డినేటర్ సహాయంతో నిర్వహించడం జరుగుతుంది. మన జిల్లాకి కోఆర్డినేటర్‌గా నియమించినట్లు చింతకుంట హెచ్‌డబ్ల్యూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.రమేష్ తెలిపారు. జిల్లా కోఆర్డినేటర్‌గా నియమించడం పలువురు నాయకులు, ఉపాధ్యాయులు అభినందించారు.

## వీధి కుక్కల దాడిలో 15 గొర్రెలు మృతి



**బల్లికురవ, అక్టోబర్ 16, ప్రభాతవార్త**
మండలంలోని వి.కొప్పెరపాడు గ్రామంలో బుధవారం రాత్రి గొర్రెల దాడిలో వీధి కుక్కలు దాడి చేయడంతో 15 గొర్రెలు మృతి చెందాయి. గ్రామంలోని బీసీ కాలనీలో నివసిస్తున్న షేక్ వలి తన గొర్రెల మందను రోజు మాదిరిగానే రాత్రివేళ దొడ్డిలో తోలి ఇంటికి వెళ్ళాడు. తెల్లవారుజామున వచ్చి చూసేటప్పటికి గొర్రెల మొత్తం రక్తపు మడుగులో పడి ఉన్నాయి. దీంతో గుండెలు అవిసేలాగా బావురుమన్నాడు. దాదాపు 2 లక్షలకు పైగా నష్టం వాటిల్లింది. రెక్కాడితే డొక్కాడని కూలి బతుకుల్లో వీధి కుక్కల రూపంలో కనికరం లేకుండా కర్కశం చూపాయి. ఫలితంగా గొర్రెల ఆదాయంపై ఆధారపడ్డ వలి కుటుంబం జీవనాధారమైన గొర్రెలను కోల్పోయి పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. సర్వం కోల్పోయిన తనను ప్రభుత్వం ఆదుకోవాలని వలి కుటుంబం వేడుకుంటుంది.

## శిద్దా సుధీర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన యువనేత









**బల్లికురవ, అక్టోబర్ 16, ప్రభాతవార్త**
ప్రముఖ పారిశ్రామికవేత్త, గెలాక్సీ గ్రానైట్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, చాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షులు శిద్దా సుధీర్ కుమార్ జన్మదినోత్సవం సందర్భంగా గురువారం అద్దంకి పట్టణానికి చెందిన పలువురు ఆర్యవైశ్య యువ నేతలు ఒంగోలు తరలి వెళ్లారు. అద్దంకి పట్టణానికి చెందిన యువనేత భోజనపల్లి అరుణ్‌కుమార్ తన మిత్ర బృందంతో కలిసి వెళ్లి ఒంగోలులోని సుధీర్ నివాస గృహంలో ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అంతే కాకుండా అద్దంకి వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బల్లికురవలో లక్ష్మీ గ్రానైట్ ఇన్‌చార్జి ఉప్పుటూరు కృష్ణారావు స్థానిక ఈర్ల గంగమ్మ తల్లి దేవాలయంలో సుధీర్ జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిమానులకు మిఠాయిలు పంచారు. అనంతరం ఒంగోలు తరలి వెళ్లి సుధీర్ బాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు. అద్దంకి, బల్లికురవ, దర్శి ప్రాంతాలతో శిద్దా కుటుంబానికి విడదీయలేని అనుబంధం ఉంది. పలు ధార్మిక కార్యక్రమాలకు మేమున్నామంటూ సింహం భాగంలో సహాయం చేస్తూ అన్నింటా తమ వంతు పాత్రను ప్రత్యేకంగా పోషిస్తుంటారు. ప్రతి గ్రామంలోనూ శిద్దా కుటుంబ అభిమానులు తమ ప్రత్యేకతను చాటుకుంటుంటారు.

## 25 శాతం రాయితీపై శనగ విత్తనాలు పంపిణీకి సిద్ధం

### - వ్యవసాయాధికారి ప్రకాష్‌రావు



**కొనకనమిట్ల, అక్టోబర్ 16, ప్రభాతవార్త**
మండలంలో రబీలో సాగు చేసే రైతులకు 300 క్వింటాలు శనగ విత్తనాలు మంజూరయ్యాయని మండల వ్యవసాయాధికారి కే.ప్రకాష్‌రావు తెలిపారు. 25 శాతం రాయితీపై అందించడం జరుగుతుందన్నారు. కావాల్సిన రైతులు దగ్గరలో ఉన్న రైతు సేవ కేంద్రంలో సంప్రదించి పాసు పుస్తకం, ఆధార్ కార్డు తీసుకెళ్లి రిజిస్ట్రేషన్ చేయించుకుంటే వాళ్లకి 25 శాతం రాయితీ ద్వారా శనగలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రైతుకు ఒక ఎకరానికి 40 కిలోల చొప్పున 5 ఎకరాలకి విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. కాక్ –2, జేజి–11 అనే రకం విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. శనగల ధరలు జేజి–11 విత్తనం కిలో రూ.78 కాగా సబ్సిడీ రూ.19.50పైసలు పోను రూ.58.50 పైసలు రైతులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఒక బ్యాగు ధర రూ.1170 రూపాయలు, ఒకబ్యాగ్‌కి 20 కేజీలు విత్తనాలు వస్తాయి కాబట్టి కావాల్సిన రైతులందరూ త్వరగా రిజిస్ట్రేషన్ చేయించుకుని సకాలంలో విత్తనాలు పొందాలని కోరారు.

## ప్రధాని శ్రీశైలం పర్యటన.. శభాష్ అనిపించిన పోలీసు భద్రతా చర్యలు





**పెద్దదోర్నాల, అక్టోబర్ 16, ప్రభాతవార్త**
ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శ్రీశైలం పర్యటన సందర్భంగా పెద్దదోర్నాలలో పోలీసు విభాగం భద్రత ఏర్పాట్లు ఆదర్శప్రాయమంగా నిలిచాయి. పోలీసు అధికారులు ప్రతి అంచను జాగ్రత్తగా పరిశీలిస్తూ, భద్రత కవచంఅమలు చేసిన తీరు శభాష్ అనిపించేలా ఉందని ప్రజలు ప్రశంసించారు. శ్రీశైలం చేరుకునే మార్గాలన్నీ అడుగడుగునా తనిఖీలు నిర్వహించి కట్టుదిట్టమైన కట్టడీలతో నిండి కనిపించాయి. శ్రీశైలం వైపు వెళ్లే వాహనాలను దోర్నాలలోని మల్లిఖార్జున నగర్‌లో నిలిపివేయడంతో శ్రీశైల మార్గం వాహనాలతో నిండిపోయింది. బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, పెట్రోలింగ్ పార్టీలతో సమగ్ర పరిశీలన జరిపారు.ఏ లోపం చోటు చేసుకోకుండా మార్కాపురం డీఎస్పీ యు.నాగాజు ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు అమలు పరిచారు. ఎక్కడెక్కడ పోలీసు సిబ్బందిని డ్యూటీకి నియమించారో అక్కడ శక్తి వంచన లేకుండా సమన్వయంతో పని చేసి భద్రతా వ్యవస్థను పటిష్టం చేశారు. ప్రజల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ కూడా సమర్థవంతంగా నిర్వహించబడింది. ప్రధాని పర్యటన సాఫీగా ఎటువంటి అవాంతరాలు లేకుండా ముగియటంతో పోలీసు శాఖ కృషికి నిదర్శనమని అధికారులు పేర్కొన్నారు. మార్కాపురం డీఎస్పీ యు.నాగరాజు పర్యవేక్షణలో యర్రగొండపాలెం సీఐ ప్రభాకరరావు, ఎస్సై వి.మహేష్, పలువురు సీఐలు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రోటరీక్లబ్ సేవలు అభినందనీయం



**మార్టూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త**
ఏపీజే అబ్దుల్‌కలాం పుట్టిన రోజు సందర్భంగా మార్టూరులోని నేతాజీ నగర్‌లో సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్ నందు పిల్లలతో కలిసి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల ధరించి నివాళులర్పించడం జరిగింది. అబ్దుల్ కలాం గురించి పిల్లలకు వివరించి అలాంటి మంచి బాటలో నడిస్తే మంచిగా ఎదుగుతారని చెప్పారు. అనంతరం పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు స్కూల్ రైటింగ్ పాడ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మార్టూరు పంచాయతీ ఈవో శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రోటరీ క్లబ్ సేవలను కొనియాడారు. హాస్టల్ నందు సదుపాయాల గురించి రోటరీ క్లబ్‌కు తెలిపి అక్కడ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు మాదాల సాంబశివరావు, కోశాధికారి గోనుగుంట్ల రవికుమార్, రొటేరియన్స్ వంకాయలపాటి వెంకట శేషుబాబు, మోటుపల్లి అంకయ్య, హాస్టల్ హెడ్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలి

### - తువ్వపాడులో అవగాహన

### - జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు



**కొనకనమిట్ల, అక్టోబర్ 16, ప్రభాతవార్త**
పర్యావరణకు పెను ముప్పు అయినా ప్లాస్టిక్ వాడకానిన నిషేధించాలని జిల్లా పంచాయతీ అధికారి ఎం.వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం మండలంలోని తువ్వపాడు గ్రామ పంచాయతీని సందర్శించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే నష్టంపై ఎస్సీ కాలనీలోని ప్రజలకు అవగాహన కల్పించారు. సోర్స్ లెవల్లో సెగ్రిగేషన్ చేయుచున్న విధానంను పరిశీలించి తడి, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరించాలని క్లాప్ మిత్రలకు సూచనలు చేశారు. ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్‌ను మరమ్మత్తులు చేయించి వాడుకలోకి తీసుకుని రావాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ప్లాస్టిక్ వాడకం నిషేదిద్దాం, గుడ్డ సంచులను వినియోగిద్దాం అంటూ గ్రామ ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజలకు సీజనల్ వ్యాధులు రాకుండా శానిటేషన్ విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. స్వర్ణ పంచాయతీ కింద ఇంటి పన్నులు, నాన్ టాక్స్‌కు సంబంధించిన అరియర్ మొత్తం ఈనెల చివరి లోపు వసూళ్లు చేయాలని సూచించారు. రక్షిత మంచినీటికి సంబంధించి డైలీ క్లోరినేషన్ చేయించాలని సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్‌ని ఆదేశించి వాటర్ టెస్టింగ్ రిపోర్టును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డి.ఈశ్వరమ్మ, డిప్యూటీ ఎంపీడీవో జి.శ్రీదేవి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

7_7.qxd 10/17/2025 12:33 AM Page 1



## పేదలకు వైద్య విద్యను దూరం చేస్తున్న కూటమి ప్రభుత్వం

### - వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దద్దాల



**హనుమంతునిపాడు, అక్టోబర్ 16, ప్రభాతవార్త**
కూటమి ప్రభుత్వం పేదలకు వైద్య విద్యను దూరం చేస్తుందని కనిగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జీ దద్దాల నారాయణయాదవ్ అన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు మండల పార్టీ అధ్యక్షులు యక్కంటి శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రమైన హనుమంతునిపాడు గ్రామం వైఎస్సార్ పార్టీ కార్యాలయం నందు కోటి సంతకాల సేకరణలో భాగంగా రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కనిగిరి నియోజకవర్గం వెస్సార్‌సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ఉపయోగపడే ప్రభుత్వ కళాశాల, వైద్య శాలలను కూటమి ప్రభుత్వం కుట్ర పూరితంగా ప్రైవేటీకరణ చేస్తామనటం దుర్మార్గమన్నారు. ప్రభుత్వాలు ఎప్పుడూ నిరుపేద, పేద, మధ్య తరగతి కుటుంబాల అభివృద్ధికి పని చేయాలని కానీ వారి అభివృద్ధి కుంటుపడే చర్యలకు పాల్పడటం సరికాదన్నారు. పార్టీ అధ్యక్షులు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం వేగవంతం చేయాలని ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లాఅధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, నందనవనం ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణస్వామి, కొదమల బెంజిమెన్, నియోజకవర్గ పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షులు సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, నియోజకవర్గ బూత్ కమిటీ వింగ్ డాక్టర్ కస్తాల బాలాజీ, కటికల వెంకటరత్నం, కలికాయి నారాయణ, జిల్లా రైతు విభాగం ప్రధాన కార్యదర్శి శ్యామల సాంబిరెడ్డి, కేతిబోయిన వెంకట కాశయ్య, కత్తి రాజారావు, గొబ్బిళ్ళ శ్రీనివాస్ యాదవ్, ఇట్టేం కృష్ణ, కత్తి మరియబాబు, మేకల రాఘవరాజు,మహోషువ, కోల కొండయ్య, భీమవరపు చెన్నయ్య, భూతపాటి దేవయ్య, మల్లెల వెలుగొండయ్య, డబ్బుగొట్టు సుబ్బారావు, గోపి, పాపబత్తిన బాలస్వామి, కోటికల లింగేశ్వరరావు,వేశపోగు జక్రయ్య,మోర లక్ష్మీరెడ్డి, తప్పెట అనిత,కత్తి కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

### స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య



**హనుమంతునిపాడు, అక్టోబర్ 16, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన హనుమంతునిపాడు గ్రామంలో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ మక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు గ్రామ పార్టీ అధ్యక్షులు తాతిరెడ్డి, వీర నారాయణరెడ్డి అధ్యక్షతన గురువారం ప్రభుత్వం ఇటీవల నూతనంగా మంజూరు చేసిన క్యూఆర్ కోడ్ స్మార్ట్ ఏషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య పాల్గొని రేషన్ లబ్దిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్దిదారులకు రేషన్ సరుకులు సక్రమంగా అందించడానికి అదే విధంగా ఎటువంటి అవినీతి అక్రమాలు జరగకుండా నిరోధించేందుకు ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులు అందిస్తున్నట్లు విశ్వసనీయత పారదర్శక పాలనకు నిదర్శనంగా తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం ప్రజాపాలన అందిస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మొండెద్దు చిన్నపరెడ్డి, గంటా రవీంద్రారెడ్డి, జొన్నలగడ్డ హరిప్రసాద్, వీఆర్వో చిన్నయ్య, డీలర్ మాలకొండరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### విద్యావాలంటీర్స్‌కి నగదు అందజేసిన టీడీపీ మండల నాయకులు కూరాకు వెంకట్



**హనుమంతునిపాడు, అక్టోబర్ 16, ప్రభాతవార్త**
మండల పరిధిలోని వాలిచర్ల గ్రామం జడ్పీ హైస్కూల్ నందు ఉపాధ్యాయుల కొరత వలన విద్యార్థులకు భోజన విషయంలో ఆటంకం ఏర్పడకుండా విద్యా వాలంటీర్స్‌ని ఏర్పాటు చేశారు. ఇటీవల డీఎస్సీలో నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయుల నియామకం జరగడంతో ఇప్పటి వరకు పని చేసిన ముగ్గురు విద్యా వాలంటీర్స్‌కి ఒక్కొక్కరికి రూ.6వేలు చొప్పున టీడీపీ మండల నాయకులు కూరాకు ఫైనాన్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరక్టర్ కూరాకు వెంకట్ చేతుల మీదుగా వారికి నగదు అందజేశారు. ఈ సందర్భంగా వారిని పలువురు నాయకులు, పాఠశాల సిబ్బంది శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి, సహకార బ్యాంకు డైరక్టర్ కూరకు బాల నారాయణ యాదవ్, చీకటి వెంకట సుబ్బయ్య, పాఠశాల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### భూతలపల్లి వరలక్ష్మీ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న కదిరి బాబురావు



**సీఎస్‌పురం, అక్టోబర్ 16, ప్రభాతవార్త**
కనిగిరి పట్టణానికి చెందిన మాజీ ఎమ్మెల్యే భూతలపల్లి రామసుబ్బారెడ్డి కోడలు భూతలపల్లి వరలక్ష్మీ దశదినకర్మ కార్యక్రమం గురువారం కనిగిరిలో జరిగింది. ఈ కార్యక్రమంలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబూరావు పాల్గొని వరలక్ష్మీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి, వైసీపీ రాష్ట్ర రైతు అధ్యక్షుడు వైఎం ప్రసాద్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ షేక్ ఫయాజ్, ముత్యాల ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**సీఎస్‌పురం, అక్టోబర్ 16 ,ప్రభాతవార్త**
విద్యార్థులు తమ జీవిత ప్రగతిని ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కదిరి పార్థసారధి అన్నారు. గురువారం ఆవరణంలోని మినీ ఆడిటోరియంలో జరిగిన గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు ముఖ్య అతిథిగా కదిరి పార్థసారథి పాల్గొని వ్యవసాయ డిప్లొమా కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు డిగ్రీ పట్టాలు అందజేశారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకను ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్థసారధి మాట్లాడుతూ విద్యార్థులు డిగ్రీ తరువాత పోస్ట్‌గ్రాడ్యుయేట్, వ్యవసాయ రంగాలకు చెందిన కోర్సులు చదివి ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. అదే విధంగా ప్రస్తుత వ్యవసాయ కోర్సులు చదువుతున్న విద్యార్థులకు డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత స్థాయిలో రాణించాలని తెలిపారు. కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్న గౌడ్ మాట్లాడుతూ ఉద్యోగాల పరంగా ప్రభుత్వ ఉద్యోగాల మీద ఆధారపడకుండా ప్రైవేట్ రంగంలో కూడా ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని వాటిని ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎస్‌పురం మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ రాజాల కొండారెడ్డి, వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్న గౌడ్, కనిగిరి కెనరా బ్యాంకు సీనియర్ మేనేజర్ వి.సుదీప్ ప్రశాంత్, మేనేజర్ కే.విజయలక్ష్మీ, మాజీ ఎంపీటీసీలు మునగాల నారాయణరెడ్డి, మారం కొండారెడ్డి, ఉప సర్పంచ్ టి.బాబురావు, కొట్టే శ్రీను, నున్నా నారాయణ, టి.లక్ష్మీ నారాయణ, కేవీఎస్ ఎల్ ప్లేస్ కళాశాల చైర్మన్ మురారమస్వామిరెడ్డి,ప్రధానోపాధ్యాయులు బి.ప్రసాద్,ఉపాధ్యాయులు కొట్టెంఅంకయ్య,సుంకరి అంజనాద్రి, వ్యవసాయ కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రముఖ పారిశ్రామికవేత్త శిద్దా సుధీర్‌ను సత్కరించిన మాజీ సర్పంచ్ అంకారావు



**సంతనూతలపాడు, అక్టోబర్ 16, ప్రభాతవార్త**
చీమకుర్తి హరిహర క్షేత్రంలో గురువారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ప్రముఖ పారిశ్రామికవేత్త టీడీపీ మాజీ డైరెక్టర్ శిద్దా సుధీర్ కుమార్ జన్మదినోత్సవ వేడుకల్లో భాగంగా సంతనూతలపాడు మాజీ సర్పంచ్ బాపట్ల పార్లమెంట్ టీడీపీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రావులపాటి అంకారావు ఆధ్వర్యంలో పలువురు ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ అంకారావు పారిశ్రామికవేత్త శిద్దా సుధీర్‌కుమార్‌కు జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి మున్సిపల్ మాజీ చైర్మన్ శే.రాఘవ, చీమకుర్తి మండల కూటమి నాయకులు పప్పెడి వెంకన్న తదితరులు కలిసి శిద్దా సుధీర్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

## మార్కాపురంలో జీఎస్టీపై అవగాహన ర్యాలీ





**మార్కాపురం రూరల్, అక్టోబర్ 16, ప్రభాతవార్త**
మార్కాపురం పట్టణంలో గురువారం రవాణా శాఖ ఆధ్వర్యంలో జీఎస్టీ పన్నుల తగ్గింపుపై భారీ అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఎస్‌ఎస్‌పీ కళాశాల నుండి సెవెన్ హిల్స్ వరకు వాహనాలతో కూడిన ఈ ర్యాలీకి ప్రజలు, వ్యాపారవేత్తలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ర్యాలీకి సిటిఐ నరసింహారావు, ఆర్టీఓ వందన, కందుల రామిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణలు దేశ ఆర్థిక వర్గాలలో ఒక మైలురాయిగా నిలిచాయని తెలిపారు. నిత్యావసర వస్తువులు, మందులపై జీరో జీఎస్టీ విధింపు, వ్యవసాయ పరికరాలపై పన్ను తగ్గింపు వంటి నిర్ణయాలు ప్రజలకు ఉపశమనం కలిగిస్తున్నాయని తెలిపారు. ర్యాలీలో భాగంగా జీఎస్టీపై ప్రజల్లో అవగాహన పెంచేలా పలు ఫ్లెక్సీలు, ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.

## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న మాదాసి వెంకయ్య



**పొన్నలూరు,అక్టోబర్ 16, ప్రభాతవార్త**
మండలంలోని బాలిరెడ్డి పాలెం గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు తిప్పులూరి ప్రతాప్ రెడ్డి తండ్రి తిప్పులూరి పెద్ద రంగారెడ్డి దశదిన కార్యక్రమంలో వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, కొండపి నియోజకవర్గం మాజీ సమన్వయకర్త, పి.డి.సి.సి బ్యాంక్ మాజీ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య గురువారం పాల్గొన్నారు. స్థానిక నాయకులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ముందుగా పెద్ద రంగారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు , రాష్ట్ర ఆర్టీఐ వింగ్ సెక్రటరీ పిల్లి తిరుపతి రెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలి



**తాళ్లూరు, అక్టోబర్ 16,ప్రభాతవార్త**
గ్రామ సచివాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తూ కార్యాలయంలో అందుబాటులో ఉండాలని ఎంపీడీవో పి. అజిత ఆదేశించారు. మండలంలోని మల్కాపురం గ్రామ సచివాలయాన్ని ఎంపీడీవో అజిత గురువారం తనిఖీ చేశారు. కార్యాలయంలో రికార్డులను పరిశీలించి సచివాలయ సిబ్బందికి సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో సమస్యలను ప్రజల నుంచి తెలుసుకుని సత్వరమే పరిష్కరించాలని, అర్జీదారుల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. వివిధ సర్వే లు త్వరగా పూర్తిచేయాలన్నారు. బయోమెట్రిక్ తప్పనిసరిగా వేయాలన్నారు. పారిశుధ్య పనులు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. నిరుపయోగంగా ఉన్న ఎస్ డబ్ల్యూ పీఎస్ షెడ్ ను వినియోగంలోకి తీసుకురావాలన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ షేక్ వలి, పంచాయతీ కార్యదర్శి ఈవీ.శేషమ్మ,వీఆర్వో నాగర్ బీ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## రేపటి మంత్రి కార్యక్రమ వివరాలు



**అద్దంకి, అక్టోబరు 16, ప్రభాతవార్త**
రాష్ట్ర విద్యుత్ శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ శనివారం నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు మంత్రి క్యాంపు కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10గంటలకు కొరిశపాడు మండలంలోని, తమ్మవరం గ్రామంలో బిటి రోడ్డు ప్రారంభిస్తారని, ఉదయం 11గంటలకు అద్దంకి పట్టణంలోని శింగరకొండ రోడ్డులో గల జిల్లా పరిషత్ ప్రాధిమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచిత సైకిళ్ళు పంపిణీ నిర్వహిస్తారని, మధ్యాహ్నం 12గంటలకు అద్దంకి పట్టణంలో సూపర్ జిఎస్‌టి, సూపర్ సేవింగ్స్‌పై బంగ్లారోడ్డులో నిర్వహించనున్న అవగాహన కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

### సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్ ద్వారా పేద, బడుగు వర్గాలకు ఉపశమనం

### - అవగాహన ర్యాలీలో పాల్గొన్న ముత్తుముల కృష్ణకిశోర్ రెడ్డి

**గిద్దలూరు, అక్టోబరు 16, ప్రభాతవార్త**
సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ ద్వారా పేద, బడుగు వర్గాలకు ఉపశమనం కలుగుతుందని గిద్దలూరు నియోజకవర్గ టిడిపి నాయకులు ముత్తుముల కృష్ణకిశోర్‌రెడ్డి అన్నారు. గిద్దలూరు పట్టణంలో సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్‌పై గురువారం అవగాహన ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్తుముల కృష్ణకిశోర్ రెడ్డి మాట్లాడుతూ సూపర్ జిఎస్టి 2.0 రైతులకు ట్రాక్టర్‌పై మరియు స్పేర్ పార్ట్స్‌పై గతంలో జిఎస్టి 12% ఉండగా నేడు 5% కు తగ్గిందిని తార్డ్ పార్టీ ఇన్సూరెన్స్ 12 నుండి 5శాతంకు, లైట్ మోటర్ వెహికిల్స్ ఎల్‌జివికు ఇంకా సిసి బస్‌లు మినీ బస్‌లకు కూడా 28% నుండి 18%కు తీసుకురావడం జరిగిందని తెలిపారు. జిఎస్టిపై అవగాహన ర్యాలీలో పాల్గొని వాటి యొక్క ప్రాముఖ్యతని క్లుప్తంగా వివరించారు. సూపర్ జిఎస్టి వంటి మంచి పథకం అమలు చేసిన ప్రధానమంత్రి మోడీకి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మా గిద్దలూరు నియోజకవర్గ ప్రజల తరుపున ధన్యవాదాలు తెలిపారు. అనంతరం జెండాను ఊపి ర్యాలీని ప్రాంభించారు. కార్యక్రమంలో వీరితోపాటు మార్కాపురం ఆర్టీఓ శ్రీచందన, ఎంవిఐ మాధవరావు, ఒంగోలు ఎంవిఐ జి భాస్కర్ రావు, మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, మండల అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఇవి రమణబాబు, సొసైటీబ్యాంక్ చైర్మన్ బాల ఈశ్వరయ్య, పట్టణ అధ్యక్షులు శెనాషా వలి, 11వ వార్డ్ కౌన్సిలర్ లోక్కు రమేష్ ,2వ వార్డ్ కౌన్సిలర్ బూనబోయిన చంద్రశేఖర్, బిజెపి పిడతల రమేష్ రెడ్డి, మండల, వార్డ్ ఇంచార్జ్‌లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొనిదెన ఎస్‌బీఐ పూర్వ మేనేజర్‌పై కేసు నమోదు

**బల్లికురవ, అక్టోబర్ 16, ప్రభాతవార్త**
మండలంలోని కొనిదెన గ్రామంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌లో రూ.13లక్షలు నిధుల దుర్వినియోగంపై ఆ బ్యాంకు పూర్వ మేనేజర్ అయ్యప్ప పై గురువారం స్థానిక పోలీసు స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగరాజు తెలియజేశారు. ఎస్సై నాగరాజు కథనం ప్రకారం 2022-23 ఆర్థిక సంవత్సరంలో అప్పటి బ్యాంకు మేనేజర్‌గా విధులు నిర్వహించిన అయ్యప్ప ఇతర ఖాతాలలోని నిధులను తన సొంత ఖాతాలకు మళ్లించుకోవడం, తద్వారా వాటిని రసీదు లేకుండా సొంతం చేసుకుని స్వాహా చేశారు. ఈ విషయమై బ్యాంకు పరిధిలో శాఖా పరంగా విచారణ కూడా పూర్తి చేశారు. నిధులు దుర్వినియోగమైన విషయాన్ని గుర్తించారు. ప్రస్తుత బ్యాంకు మేనేజర్ రమేష్ ఫిర్యాదు మేరకు అయ్యప్పపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగరాజు వివరించారు.

### మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ దుర్మార్గపు చర్య - ఇన్‌చార్జి దద్దాల



**సీఎస్‌పురం, అక్టోబర్ 16, ప్రభాతవార్త**
రాష్ట్రంలో టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పేద విద్యార్థులకు వైద్య విద్యను పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని దూరం చేసేందుకే ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తోందని ఇది ఒక దుర్మార్గపు చర్య అని వైసీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ సీఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వ కుటీల తత్వంపై ప్రజలను చైతన్యం చేస్తూ గురువారం వైసీపీ ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణలో భాగంగా రచ్చబండ కార్యక్రమాన్ని ఇన్‌చార్జి దద్దాల నారాయణ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ నాడు ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 17 మెడికల్ కళాశాలలకు అనుమతులు సాధించి నిర్మాణాలు చేపట్టారన్నారు. ఒక్క మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేసినా సహించేది లేదని ప్రజల నుండి సేకరించిన కోటి సంతకాలను గవర్నర్‌కు అందజేసి ప్రజాభిష్టాన్ని తెలియజేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం దీనిని ఉపసంహరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, పార్టీ టీయూసీ జిల్లా అధ్యక్షుడు మితికాల గురవయ్య, మాజీ ఎంపీపీ భువనగిరి వెంకటయ్య, బైరెడ్డి తిరుపతిరెడ్డి, మన్నేపల్లి పెద్దన్న, మిరియం వెంకటేశ్వర్లు, బత్తుల దేవరాజ్, ముడియాల నారాయణ రెడ్డి, నూరిపోగు అంథోని, మోరం మురార్జి, ఒడ లక్ష్మీరెడ్డి, పాలుగుళ్ల సూర్యనారాయణరెడ్డి, ఆశం చిన్న బాలిరెడ్డి, అంబాల శేఖర్‌రెడ్డి, రేగులగడ్డ చిన్న నరసింహులు, పద్మనాభం, కుర్రా చిరంజీవి, దనెంకుల వెంకటరాజు, ఎంబడి ప్రవీణ్ కుమార్, గాదంశెట్టి లక్ష్మీ నరసయ్య, గోగుల బాలయ్య, గిద్దా మాలకొండయ్య, బలబద్ర పెద్దన్న, బక్కా జోసఫ్; షేక్ నాయబ్, బోయిన లక్ష్మయ్య, గొబ్బిళ్ల శ్రీనివాస యాదవ్, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూసార పరీక్షల ప్రయోజనాలపై విద్యార్థులకు అవగాహన



**గిద్దలూరు రూరల్, అక్టోబరు 16, ప్రభాతవార్త**
గిద్దలూరు పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ (బాలురు) నందు సహాయ వ్యవసాయ సంచాలకులు, గిద్దలూరు కే రాజశ్రీ ఆధ్వర్యంలో "భూసార పరీక్షల ప్రయోజనాలు, మట్టినమూనా సేకరణ"పై 9వ తరగతి పిల్లలకు గురువవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుచరిత,సహాయ వ్యవసాయ సంచాలకులు, ఒంగోలు భూసార పరీక్షా కేంద్రం వారు భూసార పరీక్షల ముఖ్య ఉద్దేశ్యమును తెలియజేశారు. నేలలో సహజంగా ఉన్న పోషకాలు స్థాయిని తెలుసుకొని సాగు చేయబోవు పంటలకు ఎరువుల మోతాదులను నిర్వహించుటకు చౌడు, ఆమ్ల గుణాల స్థాయిని నిర్ధారించి తద్వారా అధిక దిగుబడులు సాధించ వచ్చని తెలిపారు. మట్టి పరీక్షలలో ఆమ్ల, క్షార సూచిక, లవణ స్థాయి, సేంద్రియ కర్బనం, భాస్వరం,పోటాషియం లభ్యత మొదలైనవి ఏ నిష్పత్తిలో ఉన్నాయో తెలుసుకోవడం వలన నాటిన పైరుకు వయస్సు, కాలాన్ని బట్టి అవసరమైన ఎరువులను సరైన పాళ్ళలో అందించవచ్చని తెలిపారు. ఈ పరీక్షలు వలన ఆమ్ల గుణం ఉన్న నేలలను సున్నంతో, క్షార గుణం ఉన్న నేలలను జిప్సమ్‌తో బాగుచేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిద్దేశ్వరశర్మ, మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి, వ్యవసాయధికారి శైలజా రాణి, విస్తరణ అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఉపాధ్యాయులు పీరయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అవగాహన ర్యాలీ

### - ర్యాలీలో పాల్గొన్న రవాణా శాఖ, తెలుగుదేశంపార్టీ నాయకులు





**యర్రగొండపాలెం, అక్టోబరు 16, ప్రభాతవార్త**
యర్రగొండపాలెం పట్టణంలో రవాణ శాఖ, తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంపై గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ద్విచక్రవాహనాలు, ఆటోలు,కార్లు తరలి రావాడంతో పట్టణంలోని అర్ అండ్ బి అతిథి గృహం వద్ద నుంచి ప్రదాన రహదారి మీదుగా ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణం వరకు భారీ ర్యాలీ జరిగింది. ర్యాలీలో మార్కెట్ యార్డుచైర్మన్ చెకూరిసుబ్బరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎన్డీయే ప్రభుత్వ తగ్గించిన సూపర్ జీఎస్టి వలన పేద,మధ్య తరగతి కుటుంబాలకు చాలా వరకు నెలవారీ ఖర్చు తగ్గుతూ ఆర్థిక ప్రగతికి ఊతం ఇస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ సంస్కరణల ఫలితంగా పేద, మధ్యతరగతి కుటుంబాల వారికి మంచిరోజులు వచ్చాయని తెలిపారు. రాష్ట్రంలో సూపర్ జీఎస్టీ, సూపర్ సెవింగ్స్ పేరుతో ప్రజలకు చేకూరే లబ్ధిని తెలపడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనల మేరకు రష్టస్థాయిలో అవగాహన ర్యాలీలు జరుగుతున్న విషయం విధితమే అన్నారు. అందులో భాగంగా యర్రగొండపాలెం పట్టణంలోని అర్టీసీ బస్టాండ్ కూడలిలో బ్యానర్లు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులతో పాటు మండల కాపు నాయకులు తోట మహేశ్ నాయుడు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చిట్యాల వెంగల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు పెరుమాళ్ళ మల్లిఖార్జున, పుల్లలచెరువు నాయకులు రెంటపల్లి సుబ్బరెడ్డి, ఎస్టీ నాయకులు మంత్రునాయక్, బిసీనాయకులు సత్యనారాయణ గౌడ్,ముస్లీం నాయకులు షేక్ మస్తాన్ వలి, సయ్యద్ మాలిక్, యస్సీ నాయకులు చేదూరి కిశోర్ తదితరనాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ పర్యటనతో రాష్ట్రానికి ఏమి ప్రయోజనం

### - జీఎస్టీ సభలతో ప్రజాధనం వృధా అవుతోంది

### - కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు సయ్యద్ జావీద్ అన్వర్



**మార్కాపురం రూరల్, అక్టోబర్ 16, ప్రభాతవార్త**
పేద ప్రజలకు జీఎస్టీ తగ్గించామని కూటమి ప్రభుత్వం కర్నూలులో భారీ సభను నిర్వహించడం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన నిర్వహించడంపై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు సయ్యద్ జావీద్ అన్వర్ ప్రశ్నలు విసిరారు. ఈ సందర్భంగా గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఇటువంటి పర్యటనలు కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఖర్చు చేయడం తప్ప రాష్ట్రానికి ఆచరణాత్మకంగా ఎలాంటి లాభం లేదని అభిప్రాయపడ్డారు. ప్రధానమంత్రి గతంలో రాష్ట్రానికి ఇచ్చిన హామీలు ఇంకా నెరవేరనప్పటికీ, మరోసారి ఆర్భాటంగా సభలు నిర్వహించడం శోచనీయమన్నారు. శ్రీశైలం వంటి ప్రముఖ తీర్థక్షేత్రానికి కనీస రైల్వే కనెక్టివిటీ కూడా కల్పించలేకపోవడం స్థానిక నాయకుల అసమర్థతకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వకుండా, ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. జీఎస్టీ ద్వారా వసూలు చేస్తున్న ఆదాయాన్ని ప్రభుత్వం ఏ విధంగా ఉపయోగిస్తోంది అనే అంశంపై స్పష్టత లేదని పేర్కొన్నారు. ఎన్‌డిఏ కూటమి పాలనలో రాష్ట్ర అభివృద్ధి విషయంలో తార్కిక దిశా నిర్దేశం లేకుండా పోయిందని ఆయన వ్యాఖ్యానించారు.

## వాడరేవు విషాధం బాధాకరం - కరణం వెంకటేష్‌బాబు

### - కుటుంబ సభ్యులను పరామర్శించి చిత్రపటాలకు నివాళులు





**చీరాల టౌన్, అక్టోబర్ 16, ప్రభాతవార్త**
వాడరేవు సముద్ర తీరంలో జరిగిన విషాధ ఘటనలో అలల తాకిడికి విద్యార్థులు మృతి చెందటం అత్యంత బాధాకరమని వైసీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్‌బాబు అన్నారు. కొత్తపేట వడ్డీ సంఘం గ్రామానికి చెందిన యువకులు కూచన షారోన్, కోట గౌతమ్‌లు కుటుంబ సభ్యులను గురువారం ఆయన పరామర్శించారు. విద్యార్థుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కోట గౌతమ్, తల్లిని కూచన షారోన్ తల్లిని ఆయన పరామర్శించి కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. విషాధంలో ఉన్న కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వైసీపీ పార్టీ తరుపున సంతాపం ప్రకటించారు. ఆయన వెంట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

### భూసార పరీక్షల విధానంపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి



**రాచర్ల, అక్టోబర్ 16, ప్రభాతవార్త**
భూసార పరీక్ష విధానం గురించి విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా భూసార పరీక్ష కేంద్రం ఏఓడి స్వరూప అన్నారు. రాచర్ల మోడల్ స్కూల్ లో చదువుతున్న 9వ తరగతి విద్యార్థులకు పాఠశాల స్థాయి హెల్త్ ప్రోగ్రాం కార్యక్రమంలో భాగంగా గురువారం భూసార పరీక్షలపై అవగాహన కల్పించారు. మట్టి పరీక్షల విధి విధానాలపై వివరిస్తూ మొబైల్ అప్లికేషన్, టెస్టింగ్ పరికరాలు పనిచేసే విధానం గురించి ఆమె వారికి తెలియజేశారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి శేషమ్మ మట్టి నమూనా సేకరించి డెమో గురించి వివరించి చేసి చూపించారు. మండల వ్యవసాయ అధికారి షేక్ మహబూబ్ బాషా నేల ఆరోగ్యం ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మురళి, పాఠశాల సిబ్బంది. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### కంభంలో మట్టి నమూనా పరీక్ష విధానంపై విద్యార్థులకు అవగాహన



**కంభం, అక్టోబరు 16, ప్రభాతవార్త**
కంభం పట్టణంలోని ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల నందు 9వ తరగతి విద్యార్థులకు గురువవారం మట్టి నమూనా పరీక్ష విధానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు భూసార పరీక్షా కేంద్రం ఏవో స్వరూప స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రాం గురించి శిక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో మట్టి నమూనా సేకరణ పరీక్షా విధానం, మొబైల్ అప్లికేషన్, టెస్టింగ్ పరికరాలు మరియు పని చేసే విధానం గురించి వివరించారు. అలాగే జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి శేషమ్మ నేల ఆరోగ్యం ప్రాముఖ్యత, మట్టి నమూనా సేకరించే డెమో గురించి వివరించి చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో భూసార పరీక్ష ఏడిఏ సుచరిత, డి ఆర్ సి ఏవో శైలజ రాణి, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### - టీడీపీ మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి



**హనుమంతునిపాడు, అక్టోబర్ 16, ప్రభాతవార్త**
కుటుంబ సాధికార సభ్యులు కూటమి ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్దిని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని టీడీపీ మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి అన్నారు. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ మక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధిలోని లింగంగుంట్ల గ్రామంలో ఆ గ్రామ పార్టీ అధ్యక్షులు బుసి రామకోటిరెడ్డి అధ్యక్షతన కుటుంబ సాధికారిక సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికిముఖ్య అతిధిగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని కేఎస్ఎస్ సభ్యులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. అనంతరం మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి, మండల క్లస్టర్ కన్వీనర్ గాయం తిరుపతిరెడ్డి, సొసైటీ అధ్యక్షులు కుందురు నారాయణరెడ్డి, రెడ్డం తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో అదే గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ అభిమాని కేతిరెడ్డి బాలకొండారెడ్డి, టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు పసుపు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, కనిగిరి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు బాలసాని కోటయ్య, సింగిల్ విండో డైరక్టర్ వేసపోగు రాజేష్, లింగంగుంట గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు లక్కినేని అంకయ్య, దస్తగిరి, కేతిరెడ్డి, బాలకాశయ్య, నాగార్జున, పరదేశ్, కోలా పొట్టెయ్య, రామినేని శ్రీను, బుచి కోటిరెడ్డి, మాజీ సర్పంచ్ కొండారెడ్డి, కాసమ్మ, కేతిరెడ్డి నాగేంద్రరెడ్డి, పావులూరి శ్రీను, కోలా క్రీస్తు రాజు, ఎఫ్ఏ కేతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, రాపాతటి రమణయ్య, చికటి వెంకట సుబ్బయ్య, సుమిత్రి తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

8_8.qxd 10/17/2025 12:34 AM Page 1



## అనన్యబ్యాటరీస్ షోరూం ప్రారంభోత్సవానికి దద్దాలకు ఆహ్వానం



**కనిగిరి, అక్టోబర్ 16, ప్రభాతవార్త**
ఒంగోలు పట్టణంలోని కర్నూల్ రోడ్డులో వర్మ రెస్టారెంట్ ఎదురుగా ఏర్పాటు చేసిన అనన్య బ్యాటరీస్ షోరూం శుక్రవారం ఘనంగా ప్రారంభం కానుంది. ఎస్ఎఫ్ సోనిక్ బ్యాటరీస్ అధికారిక డీలర్గా వాకమల్ల రాజశేఖర్రెడ్డి ఈ షోరూం ప్రారంభోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రాజశేఖర్రెడ్డి, రామిరెడ్డి కలిసి కనిగిరి వైఎస్సార్సీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ని గురువారం కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాటరీ షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసి శుభాకాంక్షలతో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతున్నాము అని తెలిపారు. అలాగే జిల్లాలోని ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని వ్యాపార అభివృద్ధికి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాల విస్తరణకు తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు.

## కనిగిరి అభివృద్ధిలో బైపాస్ రోడ్డుతో కొత్త మైలురాయి

**- ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్గా ప్రారంభం**

**- థాంక్యూ పీఎం, థాంక్యూ సీఎం సార్ అంటూ టీడీపీ కృతజ్ఞతార్యాలీ**





**కనిగిరి, అక్టోబర్ 16, ప్రభాతవార్త**
కనిగిరి పట్టణ అభివృద్ధిలో చారిత్రాత్మక ఘట్టంగా నిలిచే బైపాస్ రోడ్డు గురువారం ప్రజలకు అంకితం చేయబడింది. సుమారు 70 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ రోడ్డు ప్రాజెక్టును భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కర్నూలులో జరిగిన కార్యక్రమం సందర్భంగా వర్చువల్గా ప్రారంభించారు. పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారంగా రూపుదిద్దుకున్న ఈ బైపాస్ రోడ్డు ప్రారంభం సందర్భంగా కనిగిరి తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఉత్సాహంగా థాంక్యూ పీఎం- థాంక్యూ సీఎం అంటూ భారీ కృతజ్ఞతార్యాలీ నిర్వహించారు. డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు అమరావతి గ్రౌండ్స్ నుండి బైపాస్ రోడ్డు వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, కూమి శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రోడ్డుపై మానవహారం(హ్యూమన్ చైన్) ఏర్పాటు చేసి అభివృద్ధి పట్ల తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. బైపాస్ రోడ్డును నిజం చేసినందుకు ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డిపై ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన నిరంతర కృషి ప్రభుత్వ స్థాయిలో చేసిన పట్టుదల ఫలితంగా ఈ కలల ప్రాజెక్ట్ సాకారం అయిందని నాయకులు పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి, ప్రాజెక్టును ప్రారంభించిన ప్రధాన నరేంద్ర మోడీకి ర్యాలీ ద్వారా ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా కనిగిరి టౌన్ టీడీపీ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ మాట్లాడుతూ బైపాస్ రోడ్డు కనిగిరి అభివృద్ధి చరిత్రలో ఒక మైలురాయి. ప్రధానమంత్రి చేతుల మీదుగా ప్రారంభం కావడం కనిగిరి ప్రజల గర్వకారణం అని అన్నారు. ర్యాలీలో మండల అధ్యక్షుడు కొండా కృష్ణారెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు అచ్చాల రవి, కార్యదర్శి మురళి, మనోహరరావు, ఉపాధ్యక్షుడు పోలంరెడ్డి రామకృష్ణారెడ్డి, గాయం తిరుపతిరెడ్డి, రీటా ఫయాజ్, తమ్మినేని వెంకటరెడ్డి, మాజీ కౌన్సిలర్ బుల్ల బాల బాబు, విజయలక్ష్మీ క్రాకర్స్ అధినేత కొల్లూరి శ్రీనివాసులు, పాతూరు నాగ, రామ సుబ్బారెడ్డి, కాటం అరుణమ్మ, షేక్ రెహమాన్, షేక్ మస్తాన్ బాబు, ఉండేల శ్రీనివాస్రెడ్డి, పిల్లి వెంకట కిరణ్ కుమార్రెడ్డి, మాల్యాద్రి, షేక్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## ఐడియల్ కంప్యూటర్ ఆధ్వర్యంలో అక్టోబర్ 22న జాబ్ మేళా



**కనిగిరి, అక్టోబర్ 16, ప్రభాతవార్త**
కనిగిరి పట్టణంలోని ఐడియల్ కంప్యూటర్స్ ఆధ్వర్యంలో అక్టోబర్ 22న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు జాబ్ మేళా నిర్వహించబడుతుంది. ఈ జాబ్ మేళాలో నిరుద్యోగ యువతీ, యువకులు, గృహిణులు, డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొనవచ్చు. జాబ్ మేళాలో స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్, న్యూట్రిషన్ కంపెనీలు తదితర సంస్థలు పాల్గొంటున్నాయని ఐడియల్ కంప్యూటర్స్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. కనీసం 10వ తరగతి పాస్, బస్సు 18 నుండి 45 సంవత్సరాల మధ్య ఉండాలి. ఎంపికైన వారికి అర్హతను బట్టి నెలకు రూ.20వేల నుండి రూ.40వేల వరకు జీతం లభించనుంది. జాబ్ మేళాకు హాజరయ్యే ప్రతి ఒక్కరూ తమ బయోడేటా ఫామ్ తీసుకుని ఐడియల్ కంప్యూటర్స్ వద్ద నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రతి అభ్యర్థికి ఉద్యోగావకాశం కల్పించడమే ఈ మేళా లక్ష్యమని ఆయన తెలిపారు.

## రేషన్ మాఫియాపై సంచలన నిర్ణయం





**పామూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త**
తెలుగుదేశం పార్టీ మహిళ నేత సయ్యద్ రజియా బేగం కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది పాలనలో సంక్షేమ అభివృద్ధి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత సిలిండర్లు, సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేసి కూటమి ప్రభుత్వం చరిత్రలో చెరగని ముద్ర వేసుకొని ఈ రోజు రేషన్ మాఫియాని చెక్ పెట్టేందుకు కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న గొప్ప సంచలన నిర్ణయమని, స్మార్ట్ కార్డు ద్వారా రేషన్ లబ్దిదారులకు మేలు జరుగుతుందని, కూటమి ప్రభుత్వంలో డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కనిగిరి నియోజకవర్గానికి అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు.

## తిరుమలశెట్టి కుటుంబానికి న్యాయం చేయండి

**- ఆకుపాటి వెంకటేష్**





**పామూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త**
రాష్ట్ర కాపు నాయకులతో కలిసి జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు ఆకుపాటి వెంకటేష్ అన్యాయంగా చంపబడిన కాపు యువ నాయకుడు తిరుమలశెట్టి చిత్రపటానికి ముందుగా పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం కాపు నాయకులు కందుకూరు డీఎస్పీ కార్యాలయంలో కలిసి ముద్దాయికి శిక్ష పడేలా చేసి న్యాయాన్ని కాపాడాలని, తిరుమలశెట్టి లక్ష్మీనాయుడు కుటుంబానికి న్యాయం జరిగేలా చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాపు నాయకులు ఆమంచి స్వాములు, ఏలూరి ప్రసాద్, రాయల్ పీపుల్ ఫ్రెండ్ రెడ్డి, శేఖర్ రాయల్, అమ్మ శ్రీనివాస్, బెల్లంకొండ విజయలక్ష్మీ, కొంకాల రామ్మోహన్, ఆర్.వంశీ, కళ్యాణ్, కాపు నాయకులు పాల్గొన్నారు.

### శిద్దా సుధీర్కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆర్యవైశ్య సంఘం నాయకులు



**దర్శి, అక్టోబర్ 16, ప్రభాతవార్త**
మాజీ మంత్రి శిద్దా రాఘవరావు కుమారుడు , యువ నాయకులు ప్రముఖ పారిశ్రామిక వేత్త శిద్దా సుధీర్ కుమార్ పుట్టిన రోజు సందర్భంగా ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బొగ్గవరపు సుబ్బారావు,పల్లపోతు వెంకటేశ్వర్లు,ముప్వల శ్రీనివాస రావు, రావిక్రింది లక్ష్మీ నరసింహారావు, జలదంకి కృష్ణ తదితరులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేయించి వారికి గజమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి భారీగా అభిమానులు పాల్గొన్నారు. దర్శి నుండి జమిలి నాగేశ్వరరావు, సింగంశెట్టి మల్లి, భూమా సుబ్బారావు, అచ్యుత ప్రకాష్, సత్యం, చీదెళ్ళ బసవయ్య, చల్లా లక్ష్మీ నారాయణ, ఒగ్గు ప్రదీప్ పాల్గొన్నారు.

### ఉల్లగల్లు పంచాయతీలో పోషణ ముగింపు మాసోత్సవం నిర్వహణ



**ముండ్లమూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త**
మండలంలోని ఉల్లగల్లు పంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో పెద్ద ఉల్లగల్లు-1 అంగన్వాడీ కేంద్రంలో గురువారం పంచాయతీ పోషణ ముగింపు మాసోత్సవం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరి, ఎంఎస్కే శిరీషలు మాట్లాడుతూ స్థానికంగా లోకాస్ట్ నో కాస్ట్లో దొరికే పోషకాలు ఉండే ఆహారాన్ని గర్భిణులు, బాలింతలు ఉపయోగించి ఆరోగ్యంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు రాధ, ప్రియ, చైతన్య భారతి, సావిత్రి, ప్రసన్న లక్ష్మీ, వెంకట రమణ, విజయలక్ష్మీ, బాలమ్మ, గాలెమ్మల ఆధ్వర్యంలో పోషకాహార ప్రదర్శన స్టాల్ని ఏర్పాటు చేశారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటు పరం పేద విద్యార్థులకు నష్టం

**- మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు నిరసనగా కోటి సంతకాల సేకరణ**

**- రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న దర్శి ఎమ్మెల్యే, వైసీపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్రెడ్డి, జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ**





**దర్శి, అక్టోబర్ 16, ప్రభాతవార్త**
ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పీపీపీ పద్దతిలో ప్రైవేటు వారికి కట్టబెట్టడానికి కూటమి ప్రభుత్వం చేస్తున్న చర్యలకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ కాంగ్రెస్పార్టీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ రచ్చబండ ద్వారా ప్రతి గ్రామంలో చేసి గవర్నర్కి అందించే కార్యక్రమం చేస్తున్నట్లు దర్శి ఎమ్మెల్యే ప్రకాశం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లిశివప్రసాద్రెడ్డి అన్నారు. గురువారం దర్శి మండలంలోని కొత్తరెడ్డిపాలెం గ్రామంలో రచ్చబండ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బూచేపల్లి శివప్రసాద్రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 17 మెడికల్ కాలేజీలు నిర్మాణం చేపట్టి 5 కాలేజీలు నిర్మాణం పూర్తి చేసి ఆసుపత్రులను కూడా ప్రారంభించడం జరిగిందన్నారు. చంద్రబాబు 15 సంవత్సరాలు అధికారంలో ఉంటే ఒక్క మెడికల్ కాలేజీ అయిన కట్టారా అని ప్రశ్నించారు. పేద విద్యార్థులకు మెడికల్ విద్యను దూరం చేయడానికి కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు వైద్యంఅందించాలి జగన్మోహన్రెడ్డి ముందు చూపుతూ మెడికల్ కాలేజీ నిర్మాణం చేపట్టారు అని అన్నారు. ప్రభుత్వం మెడికల్ కాలేజీలు ప్రైవేటు పరం అయితే పేదవాడికి వైద్యం అందని ద్రాక్షాగా మారుతుంది అన్నారు. స్వర్గీయ వైఎస్ రాజశేఖర్రెడ్డి ప్రకాశం జిల్లాలో రిమ్స్ మెడికల్ కాలేజీ నిర్మించి ఎంతో మంది పేద విద్యార్థులకు వైద్య విద్య అందించడమే కాకుండా ప్రజలకు వైద్యం అందేలా కృషి చేశారని అన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్రెడ్డి పాలనలో 104,108 పథకాలు మెరుగైనవిగా తయారు చేశారు. ఆరోగ్యశ్రీ, ఆరోగ్య రక్ష వంటి పథకాలతో రాష్ట్ర వ్యాప్తంగా వైద్యం సేవలు ప్రజలకు అందుబాటులో ఉంచారని అన్నారు. కార్పొరేట్ వైద్యాన్ని కూడా పేద ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన వ్యక్తి వైఎస్ జగన్మోహన్రెడ్డి అని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరిగే కోటి సంతకాల సేకరణలో దర్శి నియోజకవర్గంలో 60 వేల సంతకాలు సేకరించి గవర్నర్కు పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, రాష్ట్ర కార్యదర్శి బొట్ల రామారావు, దర్శి మండల పార్టీ అధ్యక్షులు వెన్నపూస వెంకటరెడ్డి, దొనకొండ మండల పార్టీ అధ్యక్షులు తూము వెంకట సుబ్బారెడ్డి, కురిచేడు మండల పార్టీ అధ్యక్షులు సుబ్బయ్య యాదవ్, కురిచేడు జడ్పీటీసీ నుసుం నాగిరెడ్డి, దొనకొండ ఎంపీపీ ఉషా మురళి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు దేవ ప్రసాద్, జిల్లా యూత్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు కొల్లా భాస్కర్, రాష్ట్ర మహిళా కార్యదర్శి మేడికొండ జయంతి, వైస్ ఎంపీపీ సోము దుర్గారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కేవీ రెడ్డి, ఎంపీపీలు వీరగంధం కోటయ్య, మోషే, దేవదానం, కౌన్సిలర్లు ఆవుల జ్యోతి, మోహన్రెడ్డి, బాబురావు, రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కార్యదర్శి సైదా, సర్పంచ్ల సంఘం అధ్యక్షులు కేసరి రాంభూపాల్రెడ్డి, ఎంపీటీసీ బండి గోపాల్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసాయి కృష్ణ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో దర్శి టీడీపీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ లలిత్ సాగర్





**దర్శి, అక్టోబర్ 16, ప్రభాతవార్త**
దర్శి పట్టణంలోని పొదిలి రోడ్డులో గురువారం శ్రీ సాయి కృష్ణ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో దర్శి టీడీపీ ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మీ, టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాల్లో పాల్గొనిదేవుని ఆశీర్వాదాలు అందు కున్నారు. అనంతరం పలు విభాగాల గదులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పీడీసీసీ బ్యాంకు చైర్మన్ కామేపల్లిసీతారామయ్య, జిల్లా డీఎంహెచ్ఓ, దర్శి సీఐ రామారావు, వారితో పాటు దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్యార్డుచైర్మన్ దారంనాగవేణి - సుబ్బారావు, దర్శి మండల టీడీపీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, ఎం.శోభారాణి, స్థానిక నాయకులు ఉన్నారు.

## దర్శిలో ఘనంగా శిద్దా సుధీర్ కుమార్ జన్మదిన వేడుకలు

**- పలు సేవా కార్యక్రమాలు, వృద్ధులకు, కార్మికులకు బట్టలు పంపిణీ**

**- వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం, దేవాలయాల్లో పూజా కార్యక్రమాలు**







**దర్శి, అక్టోబర్ 16, ప్రభాతవార్త**
దర్శి పట్టణంలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు కుమారుడు, యువనేత యువ పారిశ్రామిక వేత్త శిద్దా సుధీర్ కుమార్ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించిన అభిమానులు.ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలను, వృద్ధులకు,పంచాయతీ కార్మికులకు బట్టలు పంపిణీ చేసి అనంతరం పలు దేవాలయాల్లో పూజా కార్యక్రమాలు నిర్వహించి కేక్ కట్ చేయడం జరిగింది. ముందుగా దర్శిలోని కనకదుర్గమ్మ ఆలయంలో శిద్దా ప్రతినిధి మండాది సుబ్బారావు, శిద్దా అభిమానుల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అనంతరం షిర్డీ సాయి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం, బట్టలు పంపిణీ చేశారు. శిద్దా ప్రతినిధి ఇంటి వద్ద కేక్ కటింగ్ చేసి మున్సిపల్ కార్మికులకు అన్నదానం నిర్వహించి మహిళా కార్మికులకు చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బొగ్గవరపు సుబ్బారావు, అచ్యుత ప్రకాష్, జమినిమల్లి,అయిల్ శ్రీను,సత్యం,వీర,లోకేష్, విష్ణు,శ్రీనుబాబు, శివ,కొండా,అనిల్, శిద్దా అభిమానులు, నాయకులు పాల్గొన్నారు.

## పరిచయ పరీక్షల్లో పదిమంది ప్రథమ శ్రేణి



**ముండ్లమూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త**
2025 సెప్టెంబర్ 14వ తేదీన అద్దంకి కేంద్రంలో దక్షిణ భారత హిందీ ప్రచార సభ వారి పరిచయ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షలలో పరీక్ష రాసిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శంకరాపురం విద్యార్థులు 10మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అభినందించారు. శిక్షణ ఇచ్చిన హిందీ మాస్టర్ను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా సంతకాల సేకరణ- కరణం వెంకటేష్





**చీరాల టౌన్, అక్టోబర్ 16, ప్రభాతవార్త**
ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయటం విద్యా హక్కులపై దాడి చేయడమేనని వైసీపీ ఇన్చార్జి కరణం వెంకటేష్బాబు అన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీ ల్రప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న కోటి సంనతకాల కార్యక్రమంలో భాగంగా చీరాల మున్సిపాలిటీ పరిధిలో 7వ వార్డులో గురువారం సాయంత్రం రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలు పేదలకు ఆశగా మారాయి అని వాటిని ప్రైవేటీకరించడం ప్రజల విద్యా హక్కుపై దాడి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏడో వార్డు ప్రజలు విస్తృతంగా పాల్గొని సంతకాలు చేసి తమ వ్యతిరేకతను తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు యాదవ, మేరి బాబు, పలు కౌన్సిలర్లు పార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాయిబాబా దేవస్థానంలో అఖండ జ్యోతి ప్రజ్వలన

**- 49 రోజుల సప్త సప్తాహ పారాయణ మహాయజ్ఞానికి శ్రీకారం**





**కనిగిరి, అక్టోబర్ 16, ప్రభాతవార్త**
కనిగిరి శ్రీ షిర్డీ సాయిబాబా దేవస్థానంలో గురువారం సాయిబాబా అనుగ్రహంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. శ్రీశ్రీశ్రీ సిద్ద యోగిని గురు మాతాజీ ఆధ్వర్యంలో అఖండ జ్యోతి ప్రజ్వలన, సప్త సప్తాహ పారాయణ మహాయజ్ఞం ఘనంగా ప్రారంభమైంది. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన ఈ యజ్ఞం మొత్తం 49 రోజుల పాటు, 7 వారాల సాయి సచ్చరిత్ర పారాయణంగా కొనసాగనుంది. ఈ సందర్భంగా దేవస్థానం కమిటీ అధ్యక్షులు కొప్పరపు సత్యాలు,సతీమణి పరమేశ్వరితో కలిసి సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి భక్తులు భారీగా హాజరై బాబా ఆలయాన్ని కిటకిటలాడేలా చేశారు. ఈ సందర్భంగా దేవస్థానం కమిటీ కార్యదర్శి బాలు ఓబులురెడ్డి, సద్గురు సాయి సేవా సమితి అధ్యక్షులు దేవకి సుబ్రహ్మణ్యం, కోశాధికారి వాగిచర్ల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు సింగరాజు మాలకొండేశ్వరరావు, మండ్లా వెంకటేశ్వర్లు,వీసీ రామశాస్త్రి, శ్రీరాం మురళి, అంగులూరి చెంచులు, సభ్యులు బుసిరెడ్డి నాగేశ్వరరెడ్డి, దామిరెడ్డి నాగేంద్రరెడ్డి, టీవీ కృష్ణారెడ్డి, అగస్త్య రాజు, హనుమంతరావు, బొమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, మారెళ్ళ ఉమాకాంత్, పాల్వాది జగదీష్, పేర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు. దేవస్థానం ప్రాంగణం భక్తుల నామస్మరణలతో మార్మోగగా, జ్యోతి కాంతులతో ఆధ్యాత్మిక ప్రభ వెలసింది.

### జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన గురుకుల పాఠశాల విద్యార్థులు



**వేటపాలెం, అక్టోబర్ 16, ప్రభాతవార్త**
69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ డివిజన్ స్థాయి ఆటల పోటీలలో చీరాల డివిజన్ చెందిన వేటపాలెం గ్రామంలోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనపరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ నహిద తెలియజేశారు. అండర్-17 విభాగంలో 100, 400 మి.లో కాటంరాజు, 200 మి.లో కిషోర్, హైజంప్ లో రహీం, ఖోఖోలో కాలీషా, కబడ్డీలో కాటంరాజు, చెస్లో గోపికృష్ణ, వాలీబాల్లో కిషోర్ 5 కి.మీ, 3కి.మీ రన్నింగ్లో గృహత్, శ్రీను, అండర్-14 విభాగంలో 200 మీ, 400 మీ మరియు వాలీబాల్లో వినయ్ కుమార్, 400 మీలో సతీష్ కుమార్, చెస్లో దేవరాజు, ఖోఖోలో చందు మంచి ప్రతిభ కనపరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది క్రీడాకారులను, పీఈటీ మమతను అభినందించారు.

### పేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం - డాక్టర్ రాజ్ కుమార్

**- నవాబుపేటలో లతా హాస్పిటల్లో ఉచిత వైద్య శిబిరం**



**చీరాల టౌన్ ,అక్టోబ్ 16, ప్రభాతవార్త**
పట్టణంలోని నవాబుపేటలో పఠాన్ ఇంతియాజ్ ఖాన్ జన్మదిన సందర్భంగా ఎస్డీ బాజీ ఆధ్వర్యంలో లతా హాస్పిటల్ సహకారంతో గురువారం ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ నిరుపేదలకు నాణ్యమైన వైద్యం అందించడం మా హాస్పిటల్ ప్రధాన లక్ష్యం. సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా పేదల నివాస ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నాం అని తెలిపారు. ఈ క్యాంపులో డాక్టర్ శేఖర్ హాజరై ప్రజలకు రక్తపోటు, షుగర్, కంటి, హృదయ సంబంధిత పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. కాగా రానున్న శీతాకాలం నేపథ్యంలో ప్రజలు ఆరోగ్యపరంగా అప్రమత్తంగా ఉండాలని, సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ రాజేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఖాదర్ బై, నాయబ, యాసిన్, బుజ్జ, ఖాదర్ మొజన్ పలువురు పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గింపు పేదలకు ఎంతో లాభం

**- పట్టణంలో అవగాహన ర్యాలీలో చేసిన టాక్స్, రవాణా శాఖ అధికారులు**



**చీరాల, అక్టోబర్ 16, ప్రభాతవార్త**
కేంద్ర ప్రభుత్వం సంస్కరణలలో భాగంగా తీసుకువచ్చిన జీఎస్టీ 2.0 ధరల భారం తగ్గింపుపై అన్ని వర్గాల ప్రజలకు అవగాహన ఉండాల్సిన ఆవశ్యకత ఉందని జీఎస్టీ తగ్గింపు వలన పేదలకు ఎంతో లాభం చేకూరుతుందని వాహన కొనుగోలు దారులకు భారం తగ్గుతోందని మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలో పలు ప్రధాన కూడలిలో మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ చీరాల శాఖ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ చైతన్య ర్యాలీ నిర్వహించారు. అవగాహన ర్యాలీకు స్టేట్ టాక్స్ అసిస్టెంట్ కమీషనర్ ఆర్.శ్రీనివాసరావు, స్టేట్ టాక్స్ అధికారి స్టేట్ టాక్స్ అధికారి జమీర్ అహ్మద్, మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీఎస్టీ 2.0 సూపర్ జీఎస్టీ ధరల తగ్గింపుపై ప్రత్యేక ప్రదర్శనల ద్వారా ప్రజలకు అవగాహన కలుగుతుంది అన్నారు. జీఎస్టీ 2.0 పన్ను సంస్కరణల ద్వారా ఇటీవల అమలులోకి వచ్చిన పన్ను రేట్ల తగ్గింపుల ఫలితంగా అనేక వస్తువుల ధరలు తగ్గాయని తద్వారా సామాన్య, మధ్య తరగతి వస్తువుల ధరలు తగ్గాయని తద్వారా సామాన్య, మధ్య తరగతి వర్గాల ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని అన్నారు. ప్రజలకు ఆర్థిక భారం తగ్గి దీపావళి పండుగలను మరింత ఆనందంగా చేసుకునే సువర్ణ అవకాశం లభించిందని అన్నారు. జీఎస్టీ నాలుగు స్లాబ్ నుండి రెండు స్లాబ్లకు పరిమితం చేయడం జరిగిందన్నారు. సామాన్యులకు ప్రయోజనం చేకూరేలా 99 శాతం వస్తువులను ఐదు శాతం స్లాబు పరిధిలోకి చేర్చారని, ఆరోగ్య భీమా పన్నును పూర్తిగా తొలగించారని తెలిపారు. దీని వల్ల సామాన్య ప్రజలకుఅవసరమైన నిత్యవసర వస్తువుల ధరలు గణనీయంగా తగ్గాయని వివరించారు. అనంతరం పలువురు వాహనాలు కొనుగోలు చేసిన లబ్దిదారుల వాహనాలతో నిర్వహించిన ర్యాలీకు ఎంవీఐ బి.రామకృష్ణారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ద్వారా ప్రజలకు జీఎస్టీ మార్పులపై స్పష్టమైన అవగాహన , ధరల పాదర్శకత, వ్యాపారాభివృద్ధి లక్ష్యం కావాలన్నారు. ప్రజలకు అవగాహన కల్పించాలని పాత జీఎస్టీ ధరలు కాకుండా కొత్త పద్దతి ధరల తగ్గింపు ప్రకారం కొనుగోలు చేసేందుకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టాక్స్ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### మృతుల కుటుంబాలను పరామర్శించిన కరణం వెంకటేష్



**వేటపాలెం, అక్టోబర్ 16, ప్రభాతవార్త**
వేటపాలెం మండలంలో కొత్తపేట వడ్డే సంఘంకు చెందిన కూచన షారోన్, కోట గౌతమ్లు ఆదివారం వాడరేవుకు సముద్ర స్నానానికి వెళ్లి అలల ఉధృతికి సముద్రంలో మునిగి మృతి చెందారు. చీరాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కరణం వెంకటేష్బాబు మృతుల నివాసాలకు వెళ్లి యువకుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతి చెందిన కోట గౌతమ్, కూచన షారోన్ కుటుంబ సభ్యులను పరామర్శించి దు:ఖంలో ఉన్న కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చీరాల నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### సెయింట్ ఆన్స్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో వర్క్షాపు




**చీరాల, అక్టోబర్ 16, ప్రభాతవార్త**
సెయింట్ ఆన్స్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ చీరాలలో ఆర్కిటెక్టింగ్ ది క్లౌడ్ ఔఫర్ ఎమర్జింగ్ ఇంజనీర్స్ అనే అంశంపై మూడు రోజుల వర్క్ షాపును నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. సైబర్ సెక్యూరిటీ విభాగం వారి ఆధ్వర్యంలో ఇటీవల 3 రోజుల పాటు బీటెక్ 4 సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఆర్కిటెక్టింగ్ ది క్లౌడ్ ఏహూఫర్ ఎమర్జింగ్ ఇంజనీర్స్ అనే అంశంపై మూడు రోజుల వర్క్ షాపును నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.జగదీష్బాబు తెలిపారు. ఈ వర్క్ షాపును సీహెచ్ గోపిరాజు, జనరల్ మేనేజర్ విక్షా టెక్ సొల్యూషన్స్ ప్రైవేటు లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సైబర్ సెక్యూరిటీ విభాగాధిపతి డాక్టర్ ఎస్ ఇంద్రనిల్ తెలిపారు. ఈ వర్క్ షాపును ప్రారంభిస్తూ కళాశాల ప్రిన్సిపాల్ అమెజాన్ వెబ్ సర్వీసెస్ వారు నిర్వహించే క్లౌడ్ కంప్యూటింగ్ యొక్క ప్రాధాన్యతను గురించి వివరించారు. అమెజాన్ సర్వర్ ద్వారా డేటాను సెక్యూర్గా ఉంచి వివిధ అవసరాలకు ఎలా ఉపయోగించవచ్చో తెలిపారు. సీహెచ్ గోపిరాజు ఈ వర్క్ షాపులో విద్యార్థులకు క్లౌడ్ కంప్యూటింగ్పై అవగాహన కల్పించి అందులో ఎకౌంట్లను ఎలా క్రియేట్ చేయాలి, వాటిలోని డేటాను ఎలా సెక్యూర్గా ఉంచాలి అనే వాటిపై విద్యార్థులకు ప్రాక్టికల్స్ ను నిర్వహించారు. ఆఖరి రోజున విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సి.సుబ్బారావు, డైరక్టర్, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

17-10Pg5 9_17-10Pg5.qxd 10/16/2025 11:52 PM Page 1



# ఈసారి గోవాలో ప్రధాని దీపావళి వేడుకలు



**పనాజి, అక్టోబరు 16:** ప్రతి సంవత్సరం దీపావళి వేడుకలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సరిహద్దుల్లోని జవాన్లతో కలిసి జరుపుకుంటున్న విషయం తెలిసిందే. సైనిక దుస్తులు ధరించి ప్రతి ఏటా ఒక ప్రదేశంలో మోదీ ఈ వేడుకలను జరుపుకుంటూ వస్తున్నారు. జవాన్లకు స్వయంగా స్వీట్లు తినిపించి జాలీగా గుడుపుతుంటారు. అయితే, ఈ సారి గోవాలో దివాళి సెల్రబ్రేషన్స్ చేసుకోనున్నట్లు తెలిసింది. గోవాలోని నౌకాదళ సిబ్బంది తో ప్రధాని దీపావళి వేడుకలు జరుపుకోనున్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. పహల్గాం దాడికి ప్రతీకారంగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్ లో భారత్ సాధించిన విజయాన్ని నౌకాదళ సిబ్బందితో జరుపుకోనున్నట్లు పేర్కొన్నాయి. 2014లో ప్రధానిక పదవి చేపట్టినప్పటి నుంచి మోదీ సాయుధ దళాల సిబ్బందితో దీపావళిని సెలబ్రేట్ చేసుకుంటున్నారు. 2014లో ఆయన లడఖ్‌లోని సియాచిన్ హిమానీనదానికి వెళ్లి అక్కడ గస్తీలో ఉన్న జవాన్లతో వేడుకలు జరుపుకున్నారు. 2015లో పంజాబ్‌లోని అమృత్‌సర్‌లోని డోగ్రాయ్ యుద్ధ స్మారక చిహ్నాన్ని సందర్శించారు. అక్కడ 1965 ఇండోపాక్ యుద్ధంలో అమరులైన జవాన్లకు నివాళులర్పించారు. 2016లో హిమాచల్ ప్రదేశ్‌లోని సుమ్డోలోగల భారత్‌చైనా సరిహద్దు సమీపంలో భద్రతా దళం, సైనిక సిబ్బందిని కలిశారు. 2017లో జమ్ము కశ్మీర్‌లోని గురెజ్ సెక్టార్‌లో, 2018లో ఉత్తరాఖండ్‌లోని ఇండోటిబెటన్ బోర్డర్ పోలీసు సిబ్బందితోను, 2019లో జమ్ము కశ్మీర్‌లోని రాజౌరిలో గల సైనికులతోను దీపావళి వేడుకలు జరుపుకున్న మోడీ 2020లో రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లోను, 2021లో జమ్ము కశ్మీర్‌లోని నౌషెరాలోను, 2022లో కార్గిల్, 2023లో చైనా సరిహద్దులోని లేప్చా (హిమాచల్‌ప్రదేశ్) సైనిక శిబిరంలో వేడుకలు చేసుకున్నారు. 2024లో కచ్‌లోని సర్ క్రీక్ ప్రాంతంలో విధులు నిర్వర్తిస్తున్న సరిహద్దు భద్రతా దళం, ఆర్మీ, నేవీ, వాయుసేన సిబ్బందిని కలిసి వారితో వేడుకలు చేసుకున్నారు.

# గుజరాత్ రాజకీయాల్లో భారీ కుదుపు



## కేబినెట్ మొత్తం రాజీనామా.. ఆమోదించిన గవర్నర్
## నేడు రాజ్‌భవన్‌లో కొత్త మంత్రివర్గం ప్రమాణస్వీకారం
## తాజా కేబినెట్‌లో క్రికెటర్ జడేజా భార్యకు ప్రమోషన్!

**అహ్మదాబాద్, అక్టోబరు 16:** గుజరాత్ రాష్ట్ర రాజకీయాల్లో అనూహ్యపరిణామాలు. రాష్ట్రంలో కొత్త కేబినెట్ శుక్రవారం కొలువు దీరనుంది. ఈ క్రమంలో గురువారం ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మినహా మిగిలిన 16 మంది మంత్రులు తమ పదవులకు రాజీనామా చేశారు. కేబినెట్ పునర్వ్యవస్థీకరణకు మార్గం సులువు చేసేందుకు మంత్రులు రాజీనామాలుచేసారు. గత కొన్ని రోజులుగా కేబినెట్ విస్తరణ ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ క్రమంలోనే గురువారం ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ నివాసంలో మంత్రులు సమావేశం అయ్యారు. బీజేపీ రాష్ట్ర, జాతీయ నాయకత్వం ఆదేశాల మేరకు మంత్రులు తమ పదవులకు రాజీనామా చేశారు. ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ ఈ రాజీనామాలు అంగీకరించారు. అనంతరం గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు రాజీనామాలు అందజేయగా ఆయన ఆమోదం తెలిపారు. దీంతో శుక్రవారం కొత్త కేబినెట్ కొలువుదీరనుంది . గుజరాత్‌లో కొత్త ప్రభుత్వం కొలువుదీరనుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మినహా మిగిలిన మంత్రులు అంతా తమ పదవులకు రాజీనామా చేశారు. గత కొంతకాలంగా గుజరాత్‌లో కేబినెట్ విస్తరణ ఉంటుంది అని అంతా భావించారు. అయితే దీపావళి పండుగకు ముందే ఈ విస్తరణ ఉంటుందని ఊహించ లేదు. ఈ విస్తరణలో కొత్త ము ఖాలు, యువ నాయకులు, ప్రాంతీయసామాజిక సమతుల్యతకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. అలాగే ఓబిసి పాటిదార్ సమతుల్యత, సౌరాష్ట్రఉత్తర గుజరాత్ ప్రాంతాలకు ప్రాధాన్యం ఇచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు రవీంద్ర జడేజా భార్య, జామ్‌నగర్ ఎమ్‌ఎల్‌ఏ రీవా జడేజాకు కేబినెట్ ర్యాంక్ ప్రమోషన్ ఇవ్వనున్నారనే ప్రచారం జరుగుతుంది. అలాగే ప్రస్తుతం రాజీనామా చేసిన మంత్రుల్లో కొందరికి కొత్త కేబినెట్‌లో ఛాన్స్ ఉండే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. 2027 అసెంబ్లీ ఎన్నికలే టార్గెట్‌గా ఈ విస్తరణ జరుగుతోంది. ఎందుకంటే 2027లో గుజరాత్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మధ్యలో మున్సిపల్ కార్పొరేషన్లు, పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు జగదీష్ విశ్వకర్మ సూచనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. 2027 అసెంబ్లీ ఎన్నికలు, లోకల్ బాడీ పోల్స్‌కు ముందుగా పార్టీ బలాన్ని పెంచే ఉద్దేశ్యంతో ఈ కేబినెట్ విస్తరణ జరుగుతుంది అని తెలుస్తోంది. ప్రస్తుత మంత్రివర్గం ముఖ్యమంత్రి సహా 17 మందితో ఉన్నారు. గుజరాత్ చరిత్రలో అతి చిన్న మంత్రివర్గం ఇదే కావడం విశేషం. 182 సభ్యుల శాసనసభ పరిధిలో 27 మంది వరకు మంత్రులు ఉండవచ్చు. కానీ 17 మందితోనే మంత్రివర్గం ఏర్పడింది. మంత్రివర్గంలో ఈసారి దాదాపు 10 మంది కొత్త వారికి అవకాశం లభించవచ్చని తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న మంత్రుల్లో దాదాపు సగం మందిని మార్చే అవకాశం ఉందని సమాచారం. ప్రస్తుతం గుజరాత్ మంత్రివర్గంలో ముఖ్యమంత్రితో సహా మొత్తం 17 మంది మంత్రులు ఉన్నారు. వీరిలో ఎనిమిది మంది క్యాబినెట్ ర్యాంకు మంత్రులు కాగా మిగిలిన వారు సహాయ మంత్రులుగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ సారి 22 నుంచి 27 మందికి మంత్రులకు అవకాశం కల్పించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రాజ్ భవన్‌లో శుక్రవారం నూతన మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేయనుంది.

ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మంత్రివర్గాన్ని శుక్రవారం విస్తరించనున్నారు. మంత్రివర్గ విస్తరణకు అధ్యక్షుడు జెపీ నడ్డా, అమిత్ షా, మాజీ రాష్ట్ర అధ్యక్షుడు సీ.ఆర్. పాటిల్, ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్ వంటి సీనియర్ నేతలు హాజరవుతారు.

# యెమెన్‌లో నిమిషప్రియ హత్యకేసులో స్టే కొనసాగుతోంది

## సుప్రీంకోర్టుకు నివేదించిన కేంద్రం



**న్యూఢిల్లీ, అక్టోబరు 16:** యెమెన్ మరణశిక్షను ఎదుర్కొంటున్న భారత నర్సు నిమిష ప్రియకు శిక్ష అమలుపై స్టే కొనసాగుతున్నదని గురువారం కేంద్రం సుప్రీంకోర్టుకు నివేదించింది. ఈ కేసులో ఇప్పటివరకు ఎలాంటి తీవ్ర పరి ణామాలు చోటుచేసుకోకపోవడం గమనార్హమని పేర్కొంది. భారతీయ నర్సు నిమిష ప్రియను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం దౌత్యమార్గాలను ఉపయోగించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారిస్తోంది. తాజాగా ఆ మరణశిక్ష గురించి ప్రశ్నించింది. ఆమెకు చట్టపరమైన సహకారం అందిస్తున్న 'సేవ్ నిమిషప్రియ ఇంటర్నేషనల్ యాక్షన్ కౌన్సిల్' తరఫు న్యాయవాది స్పందిస్తూ శిక్ష అమలుపై స్టే కొనసాగుతోందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తరఫున అటార్నీ జనరల్ వెంకట రమణి మాట్లాడుతూ ప్రస్తుతం ఈ కేసులోకి కొత్త మధ్యవర్తి వచ్చారని, ఇప్పటివరకు ఈ కేసులో తీవ్రమైన పరిణామాలు చోటుచేసుకోక పోవడం మంచి విషయమని అన్నారు. వాదనలు విన్న అత్యున్నత న్యాయస్థానం కేసును జనవరికి వాయిదా వేసింది. అయితే ఏవైనా అత్యవసర పరిస్థితులు ఉంటే ముందస్తు లిస్టింగ్ కోసం దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించింది. కాగా నిమిష ప్రియ నర్సింగ్ కోర్సు పూర్తిచేసిన తర్వాత 2008లో యెమెన్ వెళ్లి అక్కడే ఉద్యోగంలో చేరారు. ఆ దేశ నిబంధనల ప్రకారం స్థానిక వ్యక్తి తలాల్ అదిబ్ మెహది భాగస్వామ్యంతో అల్‌అమన్ మెడికల్ కౌన్సిల్ సెంటర్‌ను ప్రారంభించారు. తర్వాత ఆ వ్యక్తి ప్రియను వేధించి, పాస్‌పోర్ట్, ఇతర పత్రాలను లాక్కొన్నాడన్న ఆరోప ణలు ఉన్నాయి. 20 16లో అతడిపై ప్రియ పోలీసులకు కూడా ఫిర్యాదు చేసింది. వారు ఆమెను పట్టించుకోలేదు. దాంతో 2017లో మెహదికి మత్తుమందు ఇచ్చి అతడి వద్ద ఉన్న తన పాస్‌పోర్టును స్వాధీనం చేసుకోవాలని భావించింది. కానీ ఆ డోస్ ఎక్కువకావడంతో అతడు చనిపోయాడు. ఆ తర్వాత మృతదేహాన్ని ఓ వాటర్ ట్యాంక్‌లో పారేసింది. చివరికి అక్కడినుంచి సౌదీకి వెళ్లిపోతుండగా సరిహద్దుల్లో ఆమెను అరెస్టు చేసి మరణశిక్ష విధించారు. భారత ప్రభుత్వం, మత పెద్దల ప్రయత్నాలతో ప్రస్తుతం ఆమె ఉరిశిక్ష స్టే కొనసాగుతోంది.

## కోర్టు హాలులో ఆన్‌లైన్‌లోనే మహిళకు కిస్ ఇచ్చిన లాయర్!


**న్యూఢిల్లీ, అక్టోబరు 16:** న్యాయస్థానంలో వృత్తిగత హుందాతనాన్ని ప్రదర్శించాల్సిన ఓ న్యాయవాది అనుచితంగా ప్రవర్తించిన ఘటన తీవ్ర వివాదాస్పదంగా మారింది. ఢిల్లీ హైకోర్టులో ఓ కేసు వర్చువల్ విచారణ సందర్భంగా కెమెరా ఆన్‌లో ఉండగానే ఆయన ఓ మహిళను ముద్దుపెట్టుకోవడం కలకలం రేపింది. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, సదరు లాయర్ తీరుపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఆన్‌లైన్ విచారణ కోసం అందరూ లాగిన్ అయి న్యాయమూర్తి రాక కోసం ఎదురుచూస్తున్న సమయంలో కోర్టు దుస్తుల్లో ఉన్న ఆ లాయర్, తన కెమెరాకు కొద్దిగా పక్కకు కూర్చుని ఉన్నారు. ఆ సమయంలోముందు నిల్చుని ఉన్న మహిళ చేతిని ముద్దుపెట్టడం వీడియోలో స్పష్టంగా రికార్డయింది.

# మత్తుమందిచ్చి డాక్టర్ భార్యను హత్యచేసిన వైద్యుడు



**బెంగళూరు, అక్టోబరు 16:** వైద్య వృత్తిని అడ్డం పెట్టుకుని, కట్టుకున్న భార్యను హతమార్చిన ఓ వైద్యుడి కిరాతకం బెంగళూరులో వెలుగులోకి వచ్చింది. అనారోగ్యంతో చనిపోయిందని అందరినీ నమ్మించినా, ఆరు నెలల తర్వాత ఫోరెన్సిక్ నివేదిక అసలు నిజాన్ని బయటపెట్టడంతో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. బెంగళూరులోని విక్టోరియా ఆస్పత్రిలో జనరల్ సర్జన్‌గా పనిచేస్తున్న డాక్టర్ మహేంద్ర రెడ్డి, డెర్మటాలజిస్ట్ అయిన డాక్టర్ కృతిక రెడ్డి భార్యాభర్తలు. వీరికి గత ఏడాది మే 26న వివాహం జరిగింది. అయితే, ఈ ఏడాది ఏప్రిల్ 21న మున్నెకొల్లాల్‌లోని వారి నివాసంలో కృతిక అస్వస్థతకు గురయ్యారని చెబుతూ ఆమె భర్త మహేంద్ర రెడ్డే దగ్గరలోని ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు అక్కడి వైద్యులు ధ్రువీకరించారు. దీంతో మరాతహళ్లి పోలీసులు తొలుత అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఘటనా స్థలంలో క్రైమ్ ఆఫీసర్లు తనిఖీ చేయగా, ఓ కానిలా సెట్, ఇంజెక్షన్ ట్యూబ్ వంటి వైద్య పరికరాలు లభించాయి. వాటిని ఫోరెన్సిక్ విశ్లేషణ కోసం పంపించారు. మృతురాలి అంతర్గత అవయవాల నమూనాలను కూడా ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీకి (ఎఫ్‌ఎస్‌ఎల్) పంపగా, అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఎఫ్‌ఎస్‌ఎల్ నివేదికలో కృతిక శరీరంలో ప్రోపోఫాల్ అనే శక్తిమంతమైన అనస్థీషియా (మత్తు) మందు ఆనవాళ్లు ఉన్నట్లు తేలింది. దీంతో ఇది హత్యేనని నిర్ధారణ కావడంతో మృతురాలి తండ్రి అక్టోబర్ 13న తన అల్లుడే మత్తుమందు ఇచ్చి కూతురిని చంపాడని ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు వేగంగా స్పందించి, అక్టోబర్ 14న కర్ణాటకలోని మణిపాల్‌లో ఉన్న నిందితుడు మహేంద్ర రెడ్డిని అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై బెంగళూరు పోలీస్ కమిషనర్ సీమంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ భార్యను ఆసుపత్రికి తీసుకొచ్చిన భర్త, ఆమెకు మత్తు మందు ఇచ్చిన విషయాన్ని దాచిపెట్టాడు. ఆమె ఆరోగ్యం బాగోలేదని మాత్రమే చెప్పాడు. ఇప్పుడు ఆమె శరీరంలో మత్తుమందు ఆనవాళ్లు బయటపడటంతో, ఇందులో దురుద్దేశం ఉన్నట్లు స్పష్టమైంది. ఈ కోణంలో లోతుగా దర్యాప్తు చేస్తున్నాం అని తెలిపారు. ప్రస్తుతం నిందితుడు పోలీస్ కస్టడీలో ఉన్నాడు. వైద్య పరిజ్ఞానాన్ని ఉపయోగించి హత్యను సహజ మరణంగా చిత్రీకరించేందుకు నిందితుడు ప్రయత్నించాడని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటన వైద్య వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది.

# చిన్నారుల యాంటిబయాటిక్ సిరప్‌లో పురుగులు



**భోపాల్, అక్టోబరు 16:** ప్రభుత్వ ఆసుపత్రిలో ఇచ్చిన పిల్లల యాంటీబయాటిక్ సిరప్‌లో పురుగులు కనిపించాయి. ఇది చూసి ఒక చిన్నారి తల్లి షాక్ అయ్యింది. ఆ యాంటీబయాటిక్ సిరప్ బాటిల్‌ను ఆసుపత్రికి తీసుకువచ్చి ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో ఆ సిరప్ స్టాక్‌ను సీజ్ చేశారు. మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న ఒక చిన్నారిని మోరార్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తల్లి తీసుకెళ్లింది. పరీక్షించిన డాక్టర్, అజిత్రోమైసిన్ యాంటీబయాటిక్ సిరప్ సూచించగా ఆసుపత్రి సిబ్బంది ఆ మందు ఇచ్చారు. ఇంటికి చేరుకున్న తర్వాత చిన్నారికి మందు వేసేందుకు అజిత్రోమైసిన్ సిరప్ మూతను ఆ మహిళ తెరిచింది. ఆ యాంటీబయాటిక్ సిరప్‌లో పురుగులు కనిపించడంతో ఆమె షాక్ అయ్యింది. వెంటనే ఆ సిరప్ బాటిల్ తీసుకుని మోరార్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లింది. తెరిచిన అజిత్రోమైసిన్ సిరప్ బాటిల్‌ను ఆసుపత్రికి సిబ్బందికి చూపించింది. ఈ సంఘటన కలకలం రేపింది. మరోవైపు ఈ విషయం తెలిసిన వెంటనే డ్రగ్ ఇన్‌స్పెక్టర్ అనుభూతి శర్మ స్పందించారు. మధ్యప్రదేశ్‌లోని ఒక ఔషధ కంపెనీ ఆ అజిత్రోమైసిన్ సిరప్ తయారు చేసినట్లు తెలిపారు. మోరార్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి సరఫరా చేసిన ఆ యాంటీబయాటిక్ సిరప్ బాటిల్స్‌లో స్టాక్ ఉన్న 306 బాటిళ్లను రీకాల్ చేసినట్లు చెప్పారు. కొన్ని సిరప్ బాటిల్స్ పరిశీలించగా వాటిలో పురుగు అవశేషాలు లేవని డ్రగ్ ఇన్‌స్పెక్టర్ అనుభూతి శర్మ తెలిపారు. అయితే టెస్టింగ్ కోసం కొన్ని మందు సీసాలను భోపాల్‌లోని ల్యాబ్‌కు పంపినట్లు చెప్పారు. ఈ ఔషధం నమూనాలను కోల్‌కతాలోని సెంట్రల్ డ్రగ్ లాబొరేటరీకి కూడా పంపనున్నట్లు ఆమె వెల్లడించారు. మరోవైపు మధ్యప్రదేశ్‌లోని చింద్వారా జిల్లాలో కోల్డ్‌రిఫ్ దగ్గు సిరప్ వల్ల కిడ్నీలు పాడైన కారణంగా 24 మంది పిల్లలు మరణించారు. మరింత మంది అనారోగ్యం పాలయ్యారు. ఈ సంఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపింది. ఈ నేపథ్యంలో తాజాగా పిల్లల యాంటీబయాటిక్ సిరప్‌లో పురుగులు కనిపించిన సంఘటన ఆందోళన కలిగిస్తున్నది.

# పాక్ సైనిక దుస్తులను బహిరంగ ప్రదర్శనకు పెట్టిన తాలిబన్లు!




**కాబూల్, అక్టోబరు 16:** పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. సరిహద్దుల్లో భీకర ఘర్షణల నేపథ్యంలో, పట్టుబడిన పాకిస్థాన్ సైనికుల ప్యాంట్లు, రైఫిళ్లను ఆఫ్ఘన్ సైనికులు, తాలిబన్ అనుబంధ మిలీషియా సభ్యులు ఆఫ్ఘన్ నగర వీధుల్లో ప్రదర్శిస్తూ అవమానపరిచారు. కార్ల మీద నిలబడి, స్వాధీనం చేసుకున్న వస్తువులను ప్రదర్శిస్తున్న దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ముఖ్యంగా తూర్పు నంగర్‌హార్ ప్రావిన్స్‌లో ఈ ప్రదర్శన జరిగినట్లు ఆఫ్ఘన్ జర్నలిస్ట్ దావూద్ జున్‌బిష్ 'ఎక్స్' వేదికగా ఒక ఫొటోను పంచుకున్నారు. "డ్యూరాండ్ లైన్ వద్ద పాకిస్థాన్ సైన్యం విడిచిపెట్టిన సైనిక పోస్టుల నుంచి స్వాధీనం చేసుకున్న ఖాళీ ప్యాంట్లను ప్రదర్శించారని ఆయన ఆ ఫొటోకు క్యాప్షన్ జతచేశారు. ఈ వీడియోల ప్రామాణికతను స్వతంత్రంగా ధ్రువీకరించలేనప్పటికీ, ఇవి ఇరు దేశాల మధ్య నెలకొన్న తీవ్రమైన వైషమ్యాలకు అద్దం పడుతున్నాయి. ఆశ్చర్యకరంగా, ఇరు దేశాల మధ్య బుధవారం నుంచి 48 గంటల కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చినప్పటికీ ఈ ప్రదర్శనలు జరగడం గమనార్హం. సరిహద్దుల్లో జరిగిన ఘర్షణల్లో ఇరువైపులా డజన్ల కొద్దీ సైనికులు, పౌరులు మరణించడంతో ఈ ఒప్పందం కుదిరింది. అయితే కాల్పుల విరమణకు ఎవరు ముందు ప్రతిపాదించారనే దానిపై కూడా ఇరు దేశాలు పరస్పరం భిన్నమైన ప్రకటనలు చేశాయి. తహ్రీక్‌ఎతాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) నాయకుడిని లక్ష్యంగా చేసుకుని కాబూల్‌లో పాకిస్థాన్ వైమానిక దాడులు చేయడంతో ఇటీవలి ఘర్షణలు మొదలయ్యాయి. టీటీపీకి ఆఫ్ఘనిస్థాన్ ఆశ్రయం ఇస్తోందని పాక్ ఆరోపిస్తోంది. దీనికి ప్రతీకారంగా, ఆఫ్ఘన్ దళాలు డ్యూరాండ్ లైన్ వెంబడి పాక్ సరిహద్దు పోస్టులపై దాడులు చేశాయి. మరోవైపు, ఇస్లామిక్ స్టేట్ ఖొరాసన్ గ్రూప్ (ఐఎస్‌కే) దాడులకు పాక్ సైన్యం సహకరిస్తోందని ఆఫ్ఘనిస్థాన్ ఎదురుదాడి చేస్తోంది. ఈ ఘర్షణల్లో డజన్ల కొద్దీ శత్రు సైనికులను మట్టుబెట్టినట్లు ఇరుపక్షాలు ప్రకటించుకున్నాయి. పాక్ దాడుల్లో ఆఫ్ఘన్ పౌరులు లక్ష్యంగా మారారని తాలిబన్లు ఆరోపించారు. తమ దేశం ఉగ్రవాద బాధితురాలని, దాడుల సమయంలో పౌర నష్టం జరగవచ్చని పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ గతంలోనే హెచ్చరించారు. 58 మందికి పైగా పాక్ సైనికులు మరణించారని, వందల మందిని బందీలుగా పట్టుకున్నామన్నారు.

## సంక్షిప్తంగా..

### వెనుజులాలో సిఐఎ రహస్య ఆపరేషన్‌కు ట్రంప్ గ్రీన్ సిగ్నల్



**వాషింగ్టన్, అక్టోబరు 16:** అమెరికాలోకి అక్రమంగా మాదకద్రవ్యాలు రావడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొదటి నుంచి ఆగ్రహం వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే కరేబియన్ సముద్రంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా పడవలపై ఇటీవల అమెరికా సైన్యం పలుమార్లు దాడులు చేసింది. ఈ నేపథ్యంలో ట్రంప్ కీలక విషయం బయటపెట్టారు. వెనుజులాలో రహస్య కార్యకలాపాలు నిర్వహించేందుకు తాను సిఐఎకు అధికారికంగా అనుమతిచ్చినట్లు తెలిపారు. బుధవారం ఓవెల్ కార్యాలయంలో మాట్లాడుతూ ఈ నిర్ణయం ఎందుకు తీసుకున్నారనే దానిపై స్పష్టతనిచ్చారు. వెనుజులా నుంచి పెద్ద మొత్తంలో మాదక ద్రవ్యాలు వస్తున్నాయన్నారు. సముద్రం ద్వారా వస్తున్న వాటిని అడ్డుకోవడంతోపాటు ఆ దేశ ప్రజలు ఇక్కడ నేరాలకు పాల్పడి యు ఎస్ జైళ్లలో ఉంటున్నారన్నారు. ఈ క్రమంలో వారు మరిన్ని దాడులకు ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు.

### సిఎం పదవి ఇస్తానన్నా వద్దన్నా: రామ్‌దేవ్‌బాబా



**న్యూఢిల్లీ, అక్టోబరు 16:** యోగా గురు బాబా రాందేవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తనకు ముఖ్యమంత్రి పదవిని చేపట్టే అవకాశం వచ్చినా, పదవులపై ఆసక్తి లేకపోవడంతో దానిని సున్నితంగా తిరస్కరించానని వెల్లడించారు. దేశానికి సేవ చేయడమే తన ఏకైక లక్ష్యమని, అధికారం, కీర్తి ప్రతిష్ఠలపై తనకు ఏమాత్రం వ్యామోహం లేదని స్పష్టం చేశారు. రిపబ్లిక్ మీడియా నెట్‌వర్క్ నిర్వహించిన రాష్ట్ర సర్వోపరి సమ్మేళన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నాకు ముఖ్యమంత్రి పదవి ఇస్తామని ఆఫర్ చేశారు. నా వాళ్లను రాజ్యసభకు పంపమని, సొంతంగా పార్టీ పెట్టమని కూడా చాలామంది అడిగారు. కానీ నాకు అధికారంపై ఆశ లేదు. నా జీవితంలో ఒకే ఒక్క లక్ష్యం ఉంది, అది భరతమాతకు సేవ చేయడ మేనని రాందేవ్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీని ఆయన ఉదాహరణగా చూపారు. ఏదో ఒకటి అవ్వాలని కాకుండా, దేశం కోసం ఏదైనా చేయాలని ఆలోచించండి.

### కర్ణాటకలో టెన్త్‌పాస్‌కు 33 మార్కులే!

**బెంగళూరు, అక్టోబరు 16:** పదో తరగతి విద్యార్థులకు కర్ణాటక ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. పబ్లిక్ పరీక్షలో పాస్ మార్కులు తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ఇకపై ప్రతీ సబ్జెక్ట్ లో 33 మార్కులు తెచ్చుకుంటే పాస్ చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఒకటీ అరా మార్కులతో పదో తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమవుతున్నారని, దీనిని నివారించేందుకే ఈ నిర్ణయం తీసు కున్నామని కర్ణాటక మంత్రి మధు బంగారప్ప పేర్కొన్నారు. గతేడాది వరకు పదో తరగతిలో పాస్ కావాలంటే ప్రతి సబ్జెక్ట్‌లో తప్పనిసరిగా 35 శాతం మార్కులు తెచ్చు కోవాల్సిందే. ఒకటీ అరా మార్కులతో ఫెయిలైన విద్యార్థి తిరిగి సప్లిమెంటరీ పరీక్షల కోసం వేచి ఉండాలి. ఈ గ్యాప్‌లో విద్యార్థులను వారి తల్లి దండ్రులు పనికి పంపించడం, ఆడపిల్లలైతే పెళ్లి చేసి పంపించడం చేస్తున్నారని ప్రాథమిక విద్యాశాఖ మంత్రి బంగారప్ప చెప్పారు. ఆ తర్వాత పిల్లలు చదువుకు శాశ్వతంగా దూరమవుతున్నారని తెలిపారు. దీనిని తప్పించేందుకు పాస్ మార్కులను 33 కు తగ్గిస్తున్నట్లు పేర్కొన్నారు.

### చైనా కరెన్సీలో భారత్ చెల్లింపులు: రష్యా డిప్యూటీ పిఎం



**మాస్కో, అక్టోబరు 16:** రష్యా చమురు కొనుగోళ్లకు చైనా కరెన్సీ యువాన్‌లో భారత్ చెల్లింపులు చేస్తోంది. ఈ విషయాన్ని రష్యా ఉప ప్రధాని అలెగ్జాండర్ నొవాక్ వెల్లడించారు. అయితే అది స్వల్ప మొత్తంలోనేనని, ఎక్కువ శాతం లావాదేవీలు రూబుల్స్‌లోనే జరుగుతున్నాయని స్థానిక మీడియా సంస్థతో మాట్లాడారు. రష్యా చమురుకు భారత్ రెండో అతిపెద్ద కొనుగోలుదారుగా ఉన్న సంగతి తెలిసిందే. ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్య ప్రారంభించిన తర్వాత ఈ చమురు కొనుగోళ్లు భారీగా పెరిగాయి. దాంతో రష్యాపై పాశ్చాత్య దేశాలు ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. అప్ప టి నుంచి వ్యాపారలావా దేవీల కోసం ప్రత్యా మ్నాయ కరెన్సీలు యు వాన్, యుఎఇ, దిరమ్ వాడకం పెరిగింది. ఇదిలా ఉంటే.. సెప్టెం బరులో రష్యా నుంచి చమురు కోసం భారత్ 2.5 బిలియన్ యూరోలను వెచ్చించింది. అంతకుముందు నెలతో పోలిస్తే అది 14 శాతం తక్కువ కావడం గమనార్హం.

# ఇంకా కొలిక్కిరాని 'సర్దుబాట్లు'!

## - లాలూకు రాహుల్ ఫోన్ - 61 సీట్లిచ్చేందుకు ఆర్‌జెడి ఓకే? - మహాకూటమి నేడు అధికారిక ప్రకటన
## - 16మందితో కాంగ్రెస్ తొలి జాబితా - బిజెపి - జెడియు అభ్యర్థులు ఫైనల్ - 40మంది బిజెపి స్టార్ క్యాంపెయినర్లు



**పాట్నా, అక్టోబరు 16:** బీహార్ మాజీ ముఖ్యమంత్రి, ఆర్‌జెడి అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌కు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ గురువారం ఉదయం ఫోన్ చేశారు. మహా కూటమిలో సీట్ల సర్దుబాటు అంశంపై ఇరువురు సమాలోచనలు జరిపినట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీ బీహార్ శాఖ కోరినట్లు 70-75 సీట్లు ఇచ్చేందుకు ఆర్‌జెడి సుముఖంగా లేదని, కాదు కూడదంటే 60-16 స్థానాలు కేటా యిస్తామని ఆ పార్టీ అగ్రనేతలు లాలూ, తేజస్వి తేల్చిచెప్పారు. ఈ నేపథ్యంలో లాలూకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఫోన్ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. మొత్తమ్మీద సీట్ల సర్దుబాటుకు సంబంధించిన చర్చలు తుదిదశకు చేరుకున్నాయని, శుక్రవారం అధికారికంగా ప్రకటన చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి. ఇండియా కూటమిలో ఎలాంటి విభేదాలు లేవని కాంగ్రెస్ నేత పవన్ ఖేరా స్పష్టం చేశారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ 16 మంది అభ్యర్థులతో తొలి జాబితాను విడుదల చేసింది. ఇందులో సిట్టింగ్ స్థానాలే అధికంగా ఉన్నాయి. ఇక లాలూ తనయుడు, జన్‌శక్తి జనతా దళ్ అధ్యక్షుడు తేజ్ ప్రతాప్ యాదవ్ మహువ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. ఈ మేరకు గురువారంనాడు నామినేషన్ దాఖలు చేశారు. తేజ్‌ప్రతాప్‌కు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని పేర్కొంటూ సోదరి రోహిణి ఆచార్య సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలియజేశారు. అటు ఎన్‌డిఏలోని ప్రధాన భాగస్వామ్య పార్టీలు బిజెపి-జెడియు తమకు కేటాయించిన చెరో 101 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించేశాయి. బిజెపి తొలి జాబితాలో 71, రెండో జాబితాలో 12 మంది అభ్యర్థుల పేర్లు ప్రకటించగా, మూడో జాబితాలో మిగిలిన 18 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. అలాగే జెడియు గురువారంనాడు మిగిలిన 44 స్థానాలకు తమ పార్టీ అభ్యర్థుల పేర్లతో జాబితా విడుదల చేసింది. మొత్తమ్మీద జెడియు ఒబిసి-37, ఇబిసి-22, జనరల్-22, ఎస్‌సి-15, ఎస్‌టి-1, ముస్లిం 4 స్థానాలకు కేటాయించింది. సిఎం నితీశ్ కుమార్ ఎన్నికల ప్రచారాన్ని అధికారికంగా ప్రారంభించారు. గురువారంనాడు పలు నియోజకవర్గాలలో ర్యాలీలు, కార్నర్ మీటింగ్‌లు నిర్వహించారు. అలాగే రాష్ట్రీయ లోక్‌మోర్చా తమకు కేటాయించిన ఆరు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి సంబంధించి భారతీయ జనతా పార్టీ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, ఆ పార్టీ అగ్రనేతలు అమిత్ షా, జెపి నడ్డా సహా 40 మందితో స్టార్ క్యాంపెయినర్ల జాబితాను ఎన్నికల అధికారులకు అందజేసింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో థర్డ్ ఫ్రంట్ ఏర్పాటైంది. ఎంఐఎం అధినేత అసదుద్దీన్ నేతృత్వంలో కొత్త కూటమి ఏర్పాటైంది.

మూడో కూటమిలో ఎంఐ ఎంతో పాటు ఆజాద్ సమాజ్ పార్టీ, రాష్ట్రీయ లోక్ జన్‌శక్తి పార్టీ, తేజ్‌ప్రతాప్ నేతృత్వంలోని జెజెడిలతో కూటమిగా ఏర్పడ్డాయి.

17-10pg6exHMNWJQE 10_17-10pg6exHMNWJQE.qxd 10/16/2025 11:21 PM Page 1



## మిథున్‌రెడ్డి అమెరికా పర్యటనకు అనుమతిపై
# ఏసిబి కోర్టు తీర్పు నేడు

**విజయవాడ, అక్టోబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** మద్యం కేసులో నిందితుడు, వైసీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అమెరికా పర్యటనకు అనుమతించాలని దాఖలు చేసిన పిటిషన్‌పై విజయవాడ ఏసీబీ కోర్టులో గురువారం వాదనలు ముగిశాయి. ఈ పిటిషన్‌పై తీర్పును శుక్రవారం వెలువరిస్తామని ఏసీబీ కోర్టు న్యాయమూర్తి ప్రకటించారు. మద్యం కేసులో నిందితుడిగా ఉన్న మిథున్ రెడ్డి ఇటీవల బెయిల్‌పై రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి విడుదలయ్యారు. అక్టోబర్ 26వ తేదీన అమెరికా వెళ్ళే పార్లమెంటరీ ప్రతినిధి బృందంలో మిథున్ రెడ్డి పేరు ఉన్న విషయం విదితమే. అయితే అక్టోబర్ 20వ తేదీన న్యూయార్క్ వెళ్లేందుకు తనను అనుమతించాలని కోరుతూ ఏసీబీ కోర్టులో మిథున్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. మద్యం కేసులో అరెస్టయిన సందర్భంగా ఆయన పాస్ పోస్టును సిట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో తనకు పాస్ పోర్ట్‌ను తిరిగి ఇప్పించాలని కోరుతూ.. ఇటీవల ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. మిథున్ రెడ్డికి పాస్‌పోర్ట్ అందజేయాలంటూ సిట్ అధికారులను కోర్టు ఆదేశించింది. అలాగే తనపై ఉన్న లుక్ ఔట్ సర్క్యులర్ రద్దు చేయాలని కోరుతూ కోర్టులో మిథున్ రెడ్డి మరో పిటిషన్ దాఖలు చేశారు.

## రాష్ట్రంలో మొదటి సారిగా ప్యాలియేటివ్ కేర్‌లో పీజీ డిగ్రీ
### విశాఖ హోమీబాబా క్యాన్సర్ సెంటర్‌కు అనుమతి

**విశాఖపట్నం, అక్టోబరు 16 ప్రభాతవార్త:** దీర్ఘకాలిక చికిత్సతో పాటు రోగికి బాగా నొప్పి కలిగించే వ్యాధులు సంక్రమించినప్పుడు అటువంటి రోగులకు కలిగే తీవ్రమైన నొప్పి నుంచి ఉపశమనం కల్పించడం చాలా అవసరమవుతుంది. ఆ నొప్పిని తగ్గించే ప్రత్యేక చికిత్సా విధానాన్ని ఉపశమన సంరక్షణ(ప్యాలియేటివ్ కేర్) అంటారు. ప్రత్యేక చికిత్సా విధానం మరియు నైపుణ్యతలతో కూడిన ఈ చికిత్సకు సంబంధించి పీజీ డిగ్రీ కోర్సును ప్రవేశపెట్టడానికి విశాఖపట్నంలోని హోమీ బాబా క్యాన్సర్ ఆస్పత్రి, చికిత్సా కేంద్రానికి వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అనుమతించారు. దీంతో రాష్ట్రంలో మొదటసారిగా ఈ పీజీ కోర్సు ప్రారంభంకానుంది. 4 పీజీ సీట్లలో ప్రవేశాలు జరుగుతాయి. ఉపశమన చికిత్స, క్యాన్సర్ వంటి కొన్ని దీర్ఘకాలిక వ్యాధులు సంక్రమించినప్పుడు రోగులు విపరీతమైన నొప్పితో బాధపడడం వల్ల వారి జీవన నాణ్యత తగ్గిపోతుంది. అటువంటి నొప్పి నుండి ఉపశమనం కల్పించి రోగుల జీవన నాణ్యతను పెంచేందుకు తగిన మందుల వినియోగం, మానసిక సలహాలు, కుటుంబ సభ్యుల సహాయం, ఫిజియోథెరపీ ఉపయోగపడతాయి. నొప్పి తరంగాలు (సిగ్నల్స్) ప్రసరించకుండా చేయడం ఈ ఉపశమన సంరక్షణలో అంతర్భాగం. ఉపశమన సంరక్షణలో అందుబాటులో కొస్తున్న ఆధునిక సమగ్ర చికిత్సా విధానాలను పీజీ కోర్సు ద్వారా విస్తరింపచేయడానికి ముందుకొచ్చిన హోమీ బాబా క్యాన్సర్ ఆస్పత్రి నిర్వాహకులను మంత్రి సత్యకుమార్ యాదవ్ అభినందించారు. ఇటీవలే గైనికాలజికల్ అంకాలజీ, సర్జికల్ అంకాలజీ, మెడికల్ అంకాలజీల్లో నాలుగేసి సీట్లతో సూపర్ స్పెషాలిటీ విద్యను ప్రవేశపెట్టడానికి హోమీ బాబా ఆస్పత్రికి మంత్రి అనుమతించారు.




### తిరుమల పరకామణి కేసు
# హైకోర్టు నిర్ణయంపై సర్వత్రా ఉత్కంఠ!
### నేడు ధర్మాసనం ముందుకు సిఐడి వివరాలు

**తిరుమల, అక్టోబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** మూడు సంవత్సరాల క్రిందట తిరుమల పరకామణిలో వెలుగు చూసిన 920 అమెరికన్ డాలర్ల చోరీ కేసు ఉదంతంలో లోక్‌అదాలత్ ద్వారా మధ్యవర్తిత్వం జరిపి రాజీచేయడం వెనుక ఉన్న మతలబుపై హైకోర్టు ధర్మాసనం పునర్విచారణకు ఆదేశిస్తే ఏం జరగనుందనేది అటు పోలీసుశాఖలో ఇటు టిటిడి వర్గాల్లో సంచలనంగా మారింది. నిందితుడుగా పట్టుబడిన సివి రవికుమార్ రెండు దశాబ్దాల పాటు పరకామణి విధుల్లో ఉంటూ ఏకంగా 140 కోట్ల రూపాయలు మేరకు అక్రమాస్తులు కూడగట్టారనేది ప్రధాన ఆరోపణలు. ఈ ఆస్తుల్లో కేవలం 14 కోట్ల రూపాయలు మాత్రమే అతని పేరున, భార్య పేరున ఉన్నవాటిని వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామికి విరాళంగా ఇచ్చారనేది అప్పటి టిటిడి పాలకమండలి పెద్దలు బోర్డులు తీర్మానించిన విషయం. అయితే క్రిమినల్ చర్యగా భావించే ఈ కేసులో చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సిన అప్పటి టిటిడి బోర్డు పెద్దలు, కొందరు పోలీస్ అధికారులు లోక్‌అదాలత్ ద్వారా రాజీకుదర్చడం దేవుని సొమ్ముకు శఠగోపం పెట్టేశారా అనే అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారంపై 2023లోనే అప్పట్లోనే పెద్ద దుమారం రేపినా పట్టించుకోలేదు. గత కొంతకాలంగా ఈ పాత కేసుపై దుమారం రేగడం, ఏకంగా ప్రస్తుత టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి ఆధారాలతో సిఎం చంద్రబాబుకు విన్నవించారు. శ్రీనివాసులు అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ కూడా దాఖలు చేయడంతో విచారణ చేపట్టిన హైకోర్టు ధర్మాసనం తదుపరి ఈ కేసుకు సంబంధించి 2023లో నమోదైన ఎఫ్ఐఆర్, సిడిఫైళ్ళు, దర్యాప్తు రికార్డులు, సిసిపుటేజీలు సమర్పించాలని ఆదేశించింది. పోలీసు వర్గాలు జాప్యం చేయడంపై ఇటీవల హైకోర్టు ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం విదితమే. తదనంతరం పరిణామాలతో సిఐడి డిజి రవిశంకర్ అయ్యన్నార్ మంగళవారం తిరుమలకు చేరుకుని పరకామణి భవనాన్ని పరిశీలించడం, పరకామణి లెక్కింపు, భద్రత, సిసిటివి నిఘా వంటివి కీలకంగా గమనించారు. తిరుమల వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో 2023 మార్చి నెలలో నమోదైన కేసు వివరాలు, రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. వీటిని నేడు హైకోర్టు ధర్మాసనంకు సమర్పించనున్నారు. వీటన్నిటినీ పరిశీలించిన తరువాత హైకోర్టు ఏం నిర్ణయం తీసుకుంటుందో, తిరిగి సిఐడి పునర్విచారణకు ఆదేశిస్తే 2023 మార్చినెలలో జరిగిన చోరీ కేసు, తదనంతరం చోటుచేసుకున్న పరిణామాలు, దర్యాప్తు, లోక్‌అదాలత్ ద్వారా మధ్యవర్తిత్వం జరిపి రాజీచేయడం వెనుక ఎవరి పాత్ర ఏమేరకు ఉందనే సంచలన విషయాలు వెలుగుచూసే అవకాశం ఉందనేటి టిటిడి వర్గాల్లో చర్చమొదలైంది. ఇదిలా ఉండగా తిరుమలలోని పెద్దజీయంగార్ మఠంలో ఉండే రవికుమార్ పరకామణిలో విధుల్లో లెక్కలు రాసే ఉద్యోగిగా ఉండట, అమెరికాన్ డాలర్లు చోరీచేసి విజిలెన్స్‌కు అక్కడికక్కడే పట్టుబడటం, తదుపరి తిరుమల వన్‌టౌన్ పోలీసులు అరెస్టుచేయడం జరిగిపోయింది. ఈ ఘటనపై అప్పట్లోనే టిటిడి పూర్తిస్థాయి విచారణ చేయలేదనేది ఇప్పటికీ ఆరోపణలు. అంతేగాక సిసిటివి ఫుటేజీ ఆధారాలు మాయం చేసిన విజిలెన్స్ అధికారులపై కూడా చర్యలు తీసుకునే దిశగా సిఐడి ముందుకు కదలనుందా అనేది హాట్‌టాఫిక్‌గా మారింది. అసలు నిందితుడైన రవికుమార్ ఆచూకీ కూడా తెలియాలని తాజాగా బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి మీడియా ముందుకు వచ్చాడు. ఆయన ఆచూకీ తెలియాలని పట్టుబడటం ఉత్కంఠ పరిణామాలే. ఈ కేసు ఇప్పుడు తిరిగి సిఐడి చేతికి వెళ్ళడం, హైకోర్టు ఆదేశాలతో సిఐడి విచారణ ప్రారంభిస్తే రవికుమార్ ఎక్కడనున్నాడో తెలుసుకోవడం ప్రధానంగా మారింది.

● విచారణకు ఆదేశిస్తే ఏం జరగనుందో? ● రవికుమార్ మౌనం దేనికి సంకేతమో?

నేడు హైకోర్టుకు సిఐడి అధికారులు సమర్పించే కీలక ఆధారాలపై తదుపరి ఏం జరగనుందనే మాత్రం టిటిడిలో, గత బోర్డు పెద్దల్లో ఉత్కంఠ రేపుతోంది. వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామికి భక్తులు తమ మొక్కుబడుల రూపంలో హుండీకి సమర్పించిన విదేశీ కరెన్సీ చోరీలో పాత్రధారుడైన రవికుమార్‌ను తప్పించిన ఘటనలో కీలక సూత్రధారులు ఎవరనేది తేల్చనుందనే భయం పోలీస్‌వర్గాల్లో సంచలన పరిణామాలు చోటుచేసుకోనున్నాయి.




# అమరావతిలో దసపల్లా హోటల్
### ప్రోత్సాహకాలతో ఏపీ ప్రభుత్వం అనుమతి

**విజయవాడ, అక్టోబరు 16, ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతిలో 4 స్టార్ దసపల్లా హోటల్ నిర్మాణానికి ప్రోత్సాహకాలతో ఏపీ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. రూ.200 కోట్లతో 4 స్టార్ హోటల్‌ని దసపల్లా అమరావతి హోటల్స్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్మించనుంది. దసపల్లా హోటల్ నిర్మాణంతో 400 మంది స్థానికులకు ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. పదేళ్ల పాటు రాష్ట్ర పన్నులు, స్టాంప్ డ్యూటీ వందశాతం తిరిగి చెల్లించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పరిశ్రమల తరహాలో విద్యుత్ చార్జీలు విధింపు, ఐదేళ్లకు విద్యుత్ సుంకం తిరిగి చెల్లించాలని నిర్ణయించింది. టూరిజం పాలసీ 2024 నుంచి 2029 ప్రకారం పలు రాయితీలు ఇస్తూ ఏపీ ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజైయ్ జైన్ ఆదేశాలు జారీ చేశారు.

## ఇంజనీరింగ్ విద్యార్థి ఆత్మహత్య



**కొడవలూరు (నెల్లూరు), అక్టోబరు 16 ప్రభాతవార్త:** నెల్లూరు జిల్లా కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెంలో ఉన్న ఇంజనీరింగ్ డిప్లమా కళాశాల విద్యార్థి బుధవారం రాత్రి శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల మూడవ అంతస్తులో ఉరి వేసుకుని మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. కడప జిల్లా పోరుమామిళ్ల మండలానికి చెందిన ఉదయ్ కిరణ్ (17) ఇంజనీరింగ్ డిప్లమా మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఏమైందో ఏమో కాలేజీలో ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. విషయాన్ని కాలేజీ యాజమాన్యం, మృతుడి కుటుంబీకులకు, పోలీసులకు తెలియజేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విద్యార్థి మృతిదేహాన్ని వెలికితీశారు. మృత్యువాత పడ్డ ఉదయ్ కిరణ్ చూసి కుటుంబ సభ్యులు తల్లడిల్లిపోయారు. దీంతో విద్యార్థి యూనియన్ సంఘాలు కళాశాల వద్దకు చేరుకుని పెద్ద ఎత్తున ఆందోళనలు చేశారు. సమస్య ఉద్రికతక కావడంతో రూరల్ డిఎస్పీ మక్కినేని వెంకటేశ్వరరావు రంగంలోకి దిగి పోలీసు బృందాలను ఏర్పాటు చేశారు. డి.ఎస్.పి కుటుంబ సభ్యులతో జరిగిన సంఘటనపై విచారణ చేపట్టి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మృతుడిని పోస్టుమార్టం నిమిత్తం నెల్లూరు ప్రభుత్వ వైద్యశాల తరలించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. కొడవలూరు సీఐ సురేంద్రబాబు, స్థానిక ఎస్సై కోటిరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నేటి నుంచి మరిన్ని పండుగ ప్రత్యేక రైళ్లు




**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 16 ప్రభాతవార్త:** ప్రస్తుత పండుగల సమయంలో ప్రయాణీకుల రద్దీని దృష్టిలో రైల్వేశాఖ పండుగ ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. తిరుపతి నుంచి సికింద్రాబాద్ వెళ్ళే నెంబర్ 07497 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈనెల 17న తిరుపతి నుంచి బయలుదేరుతుంది. మార్గమధ్యంలో ఈ రైలు రేణిగుంట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, బాపట్ల, తెనాలి, గుంటూరు, సత్తెనపల్లి, నడికూడి, మిర్యాలగూడ, నల్గొండ స్టేషన్లలో నిలుస్తుంది. అలాగే సికింద్రాబాద్ నుంచి తిరుపతి వెళ్ళే నెంబర్ 07498 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 18న శనివారం సికింద్రాబాద్ నుంచి బయలుదేరుతుంది. మార్గమధ్యంలో ఈ రైలు బేగంపేట, లింగంపల్లి, వికారాబాద్, తాండూరు, సేడం, సూలేహళ్ళి, యాద్గిర్, క్రిష్ణా, రాయచూరు, మంత్రాలయం, ఆదోని, గుంతకల్లు, గుత్తి, ఎర్రగుంట్ల, కడప, రాజంపేట, రేణిగుంట స్టేషన్లలో నిలువనుంది. ధర్మవరం నుంచి షోలాపూర్ వెళ్ళే నెంబర్ 01438 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈనెల 18న శనివారం ధర్మవరం నుంచి బయలుదేరుతుంది. ఈరైలు మార్గమధ్యంలో కదిరి, మొలకలచెరువు, మదనపల్లె, పీలేరు, పాకాల, తిరుపతి, రేణిగుంట, రాజంపేట, కడప, ఎర్రగుంట్ల, తాడిపత్రి, గుత్తి, గుంతకల్లు, ఆదోని, మంత్రాలయం, రాయచూరు, క్రిష్ణా, యాద్గిర్, వాడి స్టేషన్లలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాలలోని ముఖ్యమైన స్టేషన్‌లలో నిలుస్తుంది. అలాగే దర్భాంగ నుంచి యశ్వంతపూర్ వెళ్ళే నెంబర్ 05541 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈనెల 20 నుంచి నవంబర్ 17 వరకు ప్రతి సోమవారం దర్భాంగ నుంచి బయలుదేరుతుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి దర్భాంగ వెళ్ళే నెంబర్ 05542 ఎక్స్‌ప్రెస్ ఈనెల 23 నుంచి నవంబర్ 20 వరకు ప్రతి గురువారం యశ్వంతపూర్ నుంచి బయలుదేరుతుంది. ఈ రైళ్లు మార్గమధ్యంలో తెలుగు రాష్ట్రాల్లో రామగుండం, కాజీపేట్, కాచిగూడ, మహబూబ్ నగర్, డోన్, ధర్మవరం, హిందూపురం స్టేషన్లతోపాటు బీహార్, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలలోని ముఖ్యమైన స్టేషన్‌లలో నిలుస్తాయి.

# వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డుల్లోకి తాడిపత్రి శ్రీశివసాయి మందిరం

● ఏకశిలా సాయిబాబా విగ్రహంగా పేరు ప్రఖ్యాతలు ● సర్టిఫికెట్ అందుకున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి, ఎస్‌వి రవీంద్రరెడ్డి


శ్రీషిరిడి సాయిబాబా మూలవిరాట్టు

**తాడిపత్రి టౌన్, అక్టోబరు 16 ప్రభాతవార్త:** అనంతపురం జిల్లాలోని తాడిపత్రి పట్టణం సంజీవనగర్ 5వ రోడ్డులో వెలసిన శ్రీశివసాయి మందిరంలో శ్రీషిరిడిసాయిబాబా విగ్రహం వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం దక్కించుకుంది. రాజస్థాన్‌లోని జైపూర్ నుండి ప్రత్యేకంగా ఏకశిలతో 9.5 అడుగులు ఎత్తు, 7 టన్నులు బరువు కలిగి ఉండటం ఈ సాయిబాబా విగ్రహం ప్రత్యేకత. అహ్మదాబాద్‌కు చెందిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌కు చెందిన అధికారి పవన్ సోలంకి తాడిపత్రికి చేరుకుని విగ్రహం ఎలా ఉంది ఏకశిలనా, విగ్రహం ప్రత్యేకత ఏంటో క్షుణ్ణంగా తెలుసుకుని వెళ్లారు. అనంతరం రికార్డులు పరిశీలించి భారతదేశంలోనే ఎక్కడ కూడా ఇలాంటి ఏకశిలా విగ్రహం ఇంత పరిమాణంలో లేదని ధ్రువీకరించారు. అనంతరం గురువారం తాడిపత్రికి చేరుకుని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సర్టిఫికెట్, మెడల్స్‌ను తాడిపత్రి ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి, ఎస్‌వి రవీంద్రారెడ్డిలు అందుకున్నారు. తాడిపత్రికి ఆధ్యాత్మికలో అవార్డులు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తాడిపత్రిని ది టెంపుల్ సిటీ ఆఫ్ రాయలసీమ చేసే ప్రయత్నంలోనే ఇలాంటి అవార్డులు రావడం ఎంతో శుభపరిణామమని మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు.






## డివైడర్‌ను ఢీకొన్న బస్సు

**దగదర్తి (నెల్లూరు), అక్టోబరు 16 ప్రభాతవార్త:** నెల్లూరు జిల్లా దగదర్తి మండలం అల్లూరు రోడ్డు రైల్వే బ్రిడ్జి దగ్గర వర్షానికి బస్సు సింగల్ రోడ్డు అవ్వటంతో రోడ్డు పక్కన ఉన్న డివైడర్ ఢీకొని రోడ్డుకి అడ్డం తిరిగింది. దాని వలన కిలోమీటర్ల కొద్ది వాహనాలు ఆగిపోయాయి. అయితే ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. సమాచారం అందుకున్న ఎస్సై జంపని కుమార్ వెంటనే స్పందించి పోలీసు సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని క్రేన్ల సాయంతో బస్సును పక్కకు తీసి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చేశారు. ఎస్సై జంపని కుమార్ మాట్లాడుతూ ఈ ప్రమాదంలో డ్రైవర్ స్వల్ప గాయాలతో బయట పడ్డాడని, ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదని బస్సులో ఉన్న వారందరూ సురక్షితంగా ఉన్నారని చెప్పారు.

## బ్రహ్మోత్సవాలకు పోటెత్తిన భక్తజనం
### గజవాహనంపై రాజాధిరాజా అలంకరణలో శ్రీవారు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబరు 16, ప్రభాతవార్త:** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి 13వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామి వారు రాజాధి రాజా అలంకరణలో గజ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. బ్రహ్మశ్రీ ఖండవల్లి వరప్రసాదాచార్యులు నేతృత్వంలో అర్చకులు, వేద పండితులు స్వస్తి వచనము, ప్రధానహోమములు, దిగ్దేవతా బలిహరణ, నీరాజన మంత్రపుష్పములు, వైభవ పేతంగా జరిపారు. అశేష భక్తజనం నడుమ అంగరంగ వైభవంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో ఆలయ పరిసరాలు గోవింద నామ స్మరణతో మర్మోగాయి. రాజాధి రాజ అలంకరణలో స్వామివారు గజ వాహనంపై మాడ వీధుల్లో విహరించారు. భక్తులకు నాయనానంద కరంగా భక్తులకు శ్రీదేవి భూదేవి సమేతంగా దర్శనమిచ్చారు. డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, కనకదుర్గ దంపతులు, చైర్మన్ ముదునూరి వెంకటరాజు, శ్రావణి దంపతులు గజవాహన సేవలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేసారు. ఈ కార్యక్రమంలో ముదునూరి రామభద్రరాజు, ఏపుగంటి వెంకటేష్, సూపెరడెంట్ పులపర్తి రాంబాబు, రాపాక శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ కుమార్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ వై, శ్రీనివాస్, నందిశ్వరుడు, వర్మ, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కవుల కామధేనువు ‘ఎక్స్‌రే’ కొల్లూరి ఇకలేరు



**విజయవాడ, అక్టోబరు 16, ప్రభాతవార్త ప్రతినిధి:** కవుల కామధేనువు, తెలుగునాట మిని కవిత ఉద్యమ రథసారధుల్లో ఒకరు "ఎక్స్‌రే" కొల్లూరి(72) ఇక లేరు. ఆయన విజయవాడలో ఓ కార్పోరేట్ ఆస్పత్రిలో హృద్రోగ సమస్య తలెత్తడంతో అక్షర ఐక్యమయ్యారు. తెలుగునాట యువతరం కవుల నుంచి లబ్ధప్రతిష్టుల వరకు కొల్లూరి అంటే అందునా "ఎక్స్‌రే" కొల్లూరి అంటే తెలియని వారు లేరు. ఆయనది వ్యవస్థపై ధిక్కాస్వరం, వ్యవస్థలో లోలోతుల నిగ్గుదిశలో "ఎక్స్‌రే" పత్రికను స్థాపించి కేవలం అర్ధ రూపాయికే అందించిన కవుల వేదిక అతను. ఆయన ఎక్స్‌రే పత్రిక ద్వారా సాహిత్య సేవ చేయడంతో పాటు ఎందరో ప్రతిభావంతులైన కవులకు, విమర్శలకు ఏటా అవార్డులు ఇచ్చి సత్కరించారు. చలనచిత్రంతోను ప్రవేశం ఉన్న కొల్లూరు మెగాస్టార్ చిరంజీవి పేరు టైటిల్‌గా ప్రతికకు సంపాదకత్వం వహించారు. ఎక్స్‌రే అవార్డు అంటే జాతీయ స్థాయిలో అదో అత్యంత గౌరవనీయ పురస్కారంగా ఇప్పటికి కవులు భావిస్తారు. లయన్స్‌క్లబ్బు ద్వారా సామాజిక సేవలు, వాకర్స్ అసోషియేషన్ ద్వారా ఎన్నో దానాలు, వేసవి వచ్చిందంటే మూడు నెలల నిరంతరాయ మజ్జిగ పంపిణీ, కొల్లూరి తెలుగు సాహిత్యానికి అందించిన కవులు, కళాకారులు. స్వచ్ఛంద సేవకులు లేక్కలేనంత మంది. ఏ అంశంపైనైనా వినేవారికి విసుగు రాకుండా అనర్ఘళంగా మాట్లాడే కొల్లూరి ఏ నాడు పొగడ్తలను, తెగడ్తలను ఒకే విధంగా తీసుకునే వారు. కృష్ణ, నారాయణమూర్తి, రావు బాలసరస్వతి, కృష్ణరాజు ఇలా చెప్పుకుంటే పోతే ఆయన చేత అవార్డు అందుకోని వారు లేరు. ఆయనకు ఏపీ ప్రభుత్వం అనేక పర్యాయాలు ఉగాది పురస్కారాలు ప్రకటించిన తిరస్కరించారు. గత ఉగాదికి మిత్రులందరి బలవంతంపై ఉగాది పురస్కారం స్వీకరించారు. కొల్లూరు రచనలు సామాజిక చైతన్య గీతికలు, ఆయన రాసిన " స్త్రీ" దీర్ఘకావ్యం పెనుసంచలనం. కొల్లూరి ఆకస్మికక మృతి పట్ల సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి కందుల దుర్గేష్, అధికార భాషా సంఘం పూర్వ అధ్యక్షులు మండలి బుద్ధప్రసాద్, మాజీ మంత్రి దేవినేని ఉమా, మెగాస్టార్ చిరంజీవి, ఎంఎల్‌సీ నాగబాబు, మాస్ట్రో డాక్టర్ గజల్ శ్రీనివాస్, మల్లెతీగ కలిమిశ్రీ, ప్రజాసాహితీ గౌరవ సంపాదకులు, విరసం రాష్ట్ర అధ్యక్షుడు అరసవిల్లి కృష్ణ, అభ్యుదయ రచయితల సంఘం జాతీయ నేత పెనుగొండ లక్ష్మీనారాయణ, గోరేటి వెంకన్న, ఏపీ తెలుగు, సంస్కృత అకాడమీ అధ్యక్షుడు శరత్‌చంద్ర(విల్సన్‌రావు), తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ సంచాలకు డాక్టర్ ఎస్వీ సత్యనారాయణ, శమంతక మణి, మందరపు హైమావతి కవులు కళాకారులు, సామాజిక సేవకులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు.

## జిఎస్‌టి 2.0తో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు
### కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి




**బుచ్చి (నెల్లూరు), అక్టోబరు 16 ప్రభాతవార్త:** జిఎస్‌టి 2.0 సంస్కరణలతో వస్తు రవాణాలో కీలక పాత్ర పోషించే వాహనాల కోనుగోలు, మెయింటెన్స్ కాస్టు తగ్గడంతో సరుకుల రవాణా ఖర్చులు తగ్గి నిత్యావసర సరుకుల ధరలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని కెవిఆర్ కళ్యాణ మండపంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిఎస్‌టి అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని వినియోగ వస్తువుల ధరలు పెరగడం తగ్గడంలో రవాణా రంగ పాత్ర గురించి ఆమె గణాంకాలతో సహా వివరించారు. జిఎస్‌టి 2.0 సంస్కరణలు లాజిస్టిక్ రంగానికి వరం లాంటివన్నారు. జిఎస్‌టి 2.0 సంస్కరణలతో ట్రాక్టర్లు తగ్గడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. రెండవ ట్రాక్టర్ కొనేందుకు ఆసక్తి చూపుతున్నారని స్పష్టం చేశారు. ట్రాన్స్‌పోర్టు వాహనాల ఇన్సూరెన్స్‌పై గతంలో ఉన్న 18% శాతం జిఎస్‌టిని 05% శాతానికి తగ్గించడం శుభపరిణామమని అన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీకి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ, కమర్షియల్ ట్యాక్స్ అసిస్టెంట్ కమీషనర్ సుజాత, జిల్లా రవాణాశాఖ అధికారి కార్తీక్, బ్రేక్ ఇన్‌స్పెక్టర్ సంధ్య, బ్రేక్ ఇన్‌స్పెక్టర్ స్వప్నిల్‌రెడ్డి, వవ్వేరు బ్యాంకు చైర్మన్ దొడ్ల విజయలక్ష్మీ, బుచ్చి రూరల్ బ్యాంకు చైర్మన్ ఏటూరు శివరామకృష్ణారెడ్డి, నగర అధ్యక్షుడు గుత్తా శ్రీనివాసులు, వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, వైస్ చైర్‌పర్సన్ పఠాన్ నస్రీన్, రూరల్ అధ్యక్షుడు జగదీష్, వింజం రామానాయుడు, తాళ్ళ నరసింహస్వామి, కౌన్సిలర్ తాళ్ళ వైష్ణవి, మైనార్టీ నాయకులు పఠాన్ మహబూభాషా, షబ్బీర్, షేక్, ఫర్వీనా, వల్లూరు రాఘవరెడ్డి, వల్లూరు శ్రీనివాసులు, కౌన్సిలర్ రాచూరు సత్యనారాయణ, రహమత్, జనసేన నాయకులు చప్పిడి శ్రీనివాసులురెడ్డి, మాధవ్, బిజెపి నాయకులు కాసా శ్రీనివాసులు, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

17-10pg7exHMNWJQE 11_17-10pg7exHMNWJQE.qxd 10/17/2025 12:08 AM Page 1





## దుర్గమ్మవారికి బంగారు ఆభరణాల కానుక

ఇంద్రకీలాద్రి, అక్టోబరు 16, ప్రభాతవార్త: దుర్గమ్మవారికి గురువారం 531 గ్రాముల బంగారు ఆభరణాలను కానుకగా దాతలు సమర్పించారు. బంగారు ముక్కుపుడక, సూర్యుడు, చంద్రుడు, బులాకీ, సూత్రాలు, గొలుసు ఆభరణాలను వజ్రాలతో పొదిగించి రూపొందించారు. వాటిని ఇఓ వికె శీనా నాయక్, ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణలకు అందించగా, కార్యక్రమంలో తమిళనాడు గవర్నర్ సతీమణి లక్ష్మిరవి, గోకరాజు గంగరాజు, కనుమూరి బాపిరాజు, కీర్తిలాల్ కాళిదాస్ జ్యూయలరి డైరెక్టర్ సూరజ్ శాంతకుమార్ తదితరులు పాల్గొన్నారు.



దాతలకు దుర్గమ్మవారి జ్ఞాపిక అందిస్తున్న దృశ్యం

### సేవానిరతితో బాధ్యతలు నిర్వర్తిస్తాం

భక్తజనానికి సేవలందిస్తూ తమ బాధ్యతలు నిర్వర్తిస్తామని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం నూతన పాలక మండలి ఛైర్మన్ సభ్యులు తెలిపారు. గురువారం పాలక మండలితో పరిచయం కార్యక్రమం ఇఓ వికె శీనా నాయక్ నిర్వహించారు. ఈ సందర్భంగా 2026 సంవత్సరం నూతన క్యాలండర్‌లను ఆవిష్కరించారు. ఆలయాభివృద్ధికి కృషి చేస్తామని ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, పాలక మండలి వెల్లడించారు.

### దుర్గమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు

దుర్గమ్మవారి ఆలయంలో ధన త్రయోదశి ఈనెల 19న నిర్వహిస్తామని ఇఓ తెలిపారు. ఉదయం 8 గంటలకు రుద్రహోమం యాగశాలలో శ్రీ మహాలక్ష్మియాగం (పరోక్షసేవగా) నిర్వహిస్తామన్నారు. 20వ తేదీ దీపావళి సందర్భంగా సాయంత్రం 7 గంటలకు శ్రీ ధనలక్ష్మి పూజ, దీపాలంకరణ, బాణాసంచా వెలిగించుట, కవాట బంధనము ఉంటాయన్నారు.

### 22 నుండి కార్తీక మాస పూజలు

ఈనెల 22 నుండి కార్తీకమాసం సందర్భంగా ప్రత్యేక పూజాదికాలు నిర్వహిస్తామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. ప్రతిరోజు ఉదయం 8



దుర్గమ్మవారి కాల్యండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

గంటలకు శివపంచాక్షరి, లక్ష్మీగణపతి జపములు, ప్రదోషకాలంలో మహానివేదన, పంచహారతులు, చతుర్వేదస్వస్తి, ఆకాశదీపం వెలిగించడం జరుగుతుందని ఇఓ తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం భక్తులచే దీపోత్సవం జరుగుతుందన్నారు. 23వ తేదీన శ్రీ అమ్మవారం ఆలయంలో గాజుల ఉత్సవం భగినీ హస్త భోజనం (యమ ద్వితీయ) జరుపుతామని, భక్తులతో ఏర్పాటు చేసిన గాజులతో అలంకారం చేస్తామన్నారు 25 వ తేదీ నాగుల చవితి సందర్భంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివార్ల ఆలయంలో అభిషేకాలు నిర్వహిస్తామన్నారు. నవంబర్ 5వ తేదీ పూర్ణిమ సందర్భంగా కోటి దిపోత్సవం జరుపుతామ్నారు. నవంబర్ 18న మాస శివరాత్రి సందర్భంగా శ్రీ మల్లేశ్వర స్వామివార్లకు 25కెజిల అన్నంతో అన్నాభిషేకం నిర్వహిస్తామన్నారు. నవంబర్ 21న ఉదయం 10 గంటలకు పూర్ణాహుతి నిర్వహిస్తామన్నారు.

### ప్రత్యేక బిల్వార్చన

కార్తీకమాసంలో వచ్చే పర్వదినాలైన అక్టోబర్ 27, నవంబర్ 1, 3, 5, 10, 15, 17, 18 తేదీల్లో ప్రత్యేక బిల్వార్చన, అన్న సంతర్పణ శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ఆలయంలో జరుగుతాయన్నారు.




ఆలయ పాలకమండలి, ఇఓ సమావేశం దృశ్యం

## 1నుంచి భవానీ దీక్షలు

నవంబర్ 1న కార్తీకమాసం శుద్ధ ఏకాదశి ఉదయం 8.45లకు శ్రీ భవానీ మండల దీక్షల ధారణలు ప్రారంభమయ్యి, నవంబర్ 5 వరకు దీక్షధారణలు జరుగుతాయని ఇఓ తెలిపారు. నవంబర్ 21న అర్ధమండల దీక్షలు ప్రారంభమై 25వ తేదీ వరకు వుంటాయన్నారు. డిసెంబర్ 4న మార్గశిర పూర్ణిమ పర్వదినాన కలశజ్యోతి జరుగుతుందన్నారు. సత్యనారాయణ పురం శివరామకోటి నుండి కలశజ్యోతులు ప్రారంభమై దుర్గమ్మవారికి ఆలయానికి ఊరేగింపుగా చేరుకుంటాయన్నారు. డిసెంబర్ 11న ఉదయం 6.30 గంటలకు అగ్ని ప్రతిష్టాపన, 15న శతచండీయాగం, గిరిప్రదక్షణలు, భవానీ దీక్షల విరమణలు జరుగుతాయన్నారు. 15వ తేదీ ఉదయం 10 గంటలకు భవానీ దీక్షలకు పూర్ణాహుతి జరుగుతుందన్నారు. భవానీ దీక్షల సందర్భంగా డిసెంబర్ 11 నుండి డిసెంబర్ 15 వరకు అన్ని ప్రత్యక్ష, పరోక్ష సేవలు రద్దు చేశామన్నారు. ఈ సేవలను ఏకాంతంగా శ్రీ అమ్మవారికి నిర్వహిస్తామన్నారు

పోలవరం నిర్వాసితులకు శుభవార్త

## సహాయ, పునరావాస ప్యాకేజీ కోసం రూ.1,100 కోట్లు విడుదల



విజయవాడ, అక్టోబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి: పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సహాయ, పునరావాస ప్యాకేజీ కోసం రూ.1,100 కోట్లు విడుదల చేస్తూ ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కేంద్ర ప్రభుత్వం గతంలో అడ్వాన్సుగా ఇచ్చిన నిధులలో మిగిలి ఉన్న రూ.1,800 కోట్ల నుంచి ఈ మొత్తాన్ని ప్రాజెక్టు ప్రత్యేక ఖాతాకు రాష్ట్ర ఆర్థిక శాఖ మళ్లించింది. ఈ నిధులు ప్రాజెక్టు తొలిదశలో 41.15 మీటర్ల కాంటూరు పరిధిలోని నిర్వాసితులకు పరిహారం చెల్లించడానికి దాదాపుగా సరిపోతాయని జల వనరుల శాఖ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మరో రూ.100 కోట్లు అందితే ఈ దశ చెల్లింపులు సంపూర్ణంగా పూర్తవుతాయని అధికారులు చెబుతున్నారు.

### కేంద్రం ఒత్తిడితోనే కదలిక

నిధులు అందుబాటులో ఉన్నప్పటికీ నిర్వాసితులకు చెల్లింపులు జరపడంలో జాప్యంపై కేంద్ర ప్రభుత్వం కొంతకాలంగా ఒత్తిడి తెస్తోంది. ఈ నెల ఆరంభంలో ఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్. పాటిల్ నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఈ అంశంపై తీవ్రంగా చర్చ జరిగింది. బడ్జెట్‌లో కేటాయించిన నిధులను నిర్ణీత సమయంలో ఖర్చు చేయకపోతే అవి మురిగిపోయే ప్రమాదం ఉందని కేంద్ర ఆర్థిక శాఖ అధికారులు హెచ్చరించారు. దీంతో, చెల్లింపుల ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని మంత్రి పాటిల్ రాష్ట్ర అధికారులను ఆదేశించారు. ఈ సమాచారాన్ని మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లడంతో ప్రభుత్వం తక్షణమే స్పందించింది. దీని ఫలితంగానే రాష్ట్ర ఆర్థిక శాఖ మంగళవారం రూ.1,100 కోట్లను విడుదల చేసింది. గత ఏడాది కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే దాదాపు రూ.1,000 కోట్లను నిర్వాసితుల ఖాతాల్లో జమ చేసింది. ఈసారి కూడా లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా డబ్బు జమ చేసి, వారితో కలిసి ఒక సభను నిర్వహించాలని మంత్రి నిమ్మల రామానాయుడు భావిస్తున్నట్లు సమాచారం.

## శీతల పానీయాలపై 'ఓఆర్‌ఎస్' లేబుల్ నిషేధం

### ఎఫ్ఎస్ఎస్ఎఐ తాజా ఉత్తర్వులు జారీ

**న్యూఢిల్లీ, అక్టోబరు 16:** ఆహారశీతలపానీయాల సంస్థలు ఇకపై తమ పానీయాలపై ఒఆర్‌ఎస్ అన్న పదాన్ని వినియోగించకూడదని కేంద్ర ఆహారభద్రతా ప్రమాణాల సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఎఐ) కొత్త సర్క్యులర్ జారీచేసింది. అన్ని ఉత్పత్తులపైనా, లేబుళ్లపైనా, ట్రేడ్ మార్కులు వంటి అన్నింటిపైనా 'ఒఆర్‌ఎస్' అన్న పదాన్ని నిషేధిస్తున్నట్లు ప్రకటించింది. పండ్లరసాలతో ఉన్నా, నాన్ కార్బొనేటెడ్ డ్రింక్స్ అయినా రెడీటు డ్రింక్ ఉత్పత్తులు అయినా కూడా ఎఫ్ఎస్ఎస్ఎఐ ప్రమాణాలకు అనుగుణంగా ఉండా లని ఆదేశించారు. అలాగే గతంలో అంటే 2022 లోను, 2024 లోను జారీ చేసిన మార్గదర్శకాలు, అనుమతుల ప్రకారం కంపెనీలు ఒఆర్‌ఎస్ అన్న పదం ముద్రిం చేందుకు అనుమ తు లిచ్చింది. అయితే ఈ పానీయాలేవీ కూడా ఒఆర్‌ఎస్ ఫార్ములా అనుసరిం చాలేదని, ప్రపంచ ఆరోగ్యసంస్థ నిర్దేశించిన ప్రమా ణాలకు అనుగుణంగా లేవని అందువల్ల ఒఆర్‌ఎస్ అన్న పదం ఇకపై ముద్రించ కూడదని ఎఫ్ఎస్ఎస్ఎఐ స్పష్టంచేసింది. గతంలో ఇచ్చిన అనుమతులను కూడా ఏజెన్సీ రద్దుచేసింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన ప్రమాణాలప్రకారం మాత్రమే ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్స్ ఉండాలని నిర్దేశిత ఫార్మా నిబంధనలప్రకారం ఉండా లని వాటిపైనే ఒఆర్‌ఎస్ ముద్ర ఉండవచ్చని ఎఫ్ఎస్ఎస్ఎఐ వెల్లడించింది. కొన్ని వాణిజ్య పానీయాలు, ఎనర్జీ బేవరేజెస్ కూడా భారత్‌లో ఒఆర్ ఎస్‌లైక్ అంటూ పదాలను ముద్రిస్తున్నాయని, ఇది చట్టవిరుద్ధమని ఇకపై కఠిన చర్యలుంటాయని హెచ్చరిం చింది. ఈ ఉత్పత్తులు



ఔషధ పానీయాలు కావని, చక్కెర, ఇతర రుచులు సమ్మిళి తంచేసి ఉంటాయని అందువల్ల వీటిని ఎంతమాత్రం ఒఆర్‌ఎస్ అనేందుకు వీలులేదన్నారు.

## మావోయిస్టు నేత బండి ప్రకాశ్ లొంగుబాటు

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** మావోయిస్టు పార్టీకి వరుస ఎదురుదెబ్బలు తగులు తున్నాయి. ఇప్పటికే ఛత్తీస్‌గఢ్ మహారాష్ట్ర, తెలంగాణలో మావోయిస్టు పార్టీ అగ్రనేతలు వారి అనుచరులతోపాటు ఆయుధాలతో వరుసగా లొంగిపోతున్న తరుణంలో సింగరేణి కార్మిక సమాఖ్య (సికాస) నేత, మావోయిస్టు పార్టీలో కీలక సభ్యుడుగా వున్న బండి ప్రకాష్ అలియాస్ ప్రభాత్ తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయినట్లు సమాచారం. 40 ఏళ్లుగా దండకారణ్యంలో వున్న ప్రకాష్ సికాసలో కీలక నేతగా వుండడంతో పాటు మావోయిస్టు పార్టీలో రాష్ట్ర కమిటీ సభ్యుడు కూడా. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన తన అనుచరులతో కలిసి పోలీసుల ఎదుట లొంగిపోవాలని నిర్ణయించుకుని ఆయుధాలతో సరెండర్ అయినట్లు సమాచారం. ప్రకాష్ బెల్లంపల్లి వాసి. ఇటీవల మహారాష్ట్ర సిఎం దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలో లొంగి పోయిన మా వోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్‌రావుకు ప్రకాష్ అత్యంత సన్నిహితుడు. ఆయుధాలు వీడాలని వేణుగోపాల్‌రావు చేసిన ప్రకటన మావోయిస్టు పార్టీలో సంచలనం రేపగా దీనిని ప్రకాష్ సమ ర్థించారు. కాగా ప్రకాష్ లొంగుబాటుపై తెలంగాణ పోలీసులు ఎలాంటి ప్రకటన చేయలేదు. ఒకటి రెండు రోజుల్లో దీనిపై మీడియా సమావేశముండే వీలుందని సమాచారం.

## తల్లిదండ్రులపై కత్తితో కొడుకు దాడి

### ఇద్దరి పరిస్థితి విషమం: వైద్యులు

**హైదరాబాద్ (నార్సింగి), అక్టోబరు 16, ప్రభాత వార్త :** కన్నకొడుకే కత్తితో తల్లిదండ్రులిద్దరిపై దాడిచేసి తీవ్రంగా పొడిచాడు. ఈ దుర్ఘటన నార్సింగి పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని ఇఐపి ఎల్ అపీలా అపార్టుమెంట్‌లో భారతి, రవీం దర్‌రెడ్డి దంపతులు తమ కుమారుడైన రఘు పాల్‌రెడ్డితో కలిసి నివాసముంటున్నారు. రఘు పాల్‌రెడ్డి నగరంలోని ఓ కళాశాలలో ఎల్ఎల్‌బి చదువుతున్నాడు. కొంతకాలంగా ఇతడు మాన సిక అనారోగ్యంతో బాధపడు తున్నాడు. తనకు మతిస్థిమితం లేదని తల్లిదండ్రులు భావించి వైద్యం చేయించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారని, ఎంత చెప్పినా నా మాటవినడం లేదని బుధ వారం అర్ధరాత్రి తల్లిదండ్రులపై కత్తితో విచక్ష ణారహితంగా దాడి చేశాడు. వారి అరుపులు విన్న చుట్టుపక్కల వారు వచ్చి తీవ్ర గాయాలతో రక్తపుమడుగులో పడి ఉన్న భార్యభర్తలిద్దరిని వైద్యం కోసం ఆసుపత్రికి తరలించారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారని పోలీసులు వివరించారు. ఈ మేరకు రఘుపాల్‌రెడ్డిని అరెస్టుచేసి, కేసును దర్యాప్తు చేస్తున్నట్లు నార్సింగి పోలీసులు తెలిపారు.

## మరో 170 మంది మావోల లొంగుబాటు



ఇంద్రావతి నుంచి లొంగిపోయేందుకు వెళ్తున్న మావోయిస్టులు

### నేడు జగ్దల్‌పూర్‌లో సభకు సిఎం విష్ణుదేవ్

**చర్ల, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** ఐదు దశాబ్దాల పాటు దేశ వ్యాప్తంగా మావోయిస్టులకు పట్టున్న ప్రాంతాలతో పాటు దండకారణ్యాన్ని అక్కడ ప్రభుత్వంతో పాటు సమానంగా సమాంతర పాలన నడిపిన నక్సల్స్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన ఆపరేషన్ కాగార్‌తో కాకావికలం అవుతుంది. ఆయుధాలు విడి జనజీవ స్రవంతిలో కలవాలి లేదంటే మావోయిస్టుల అంతం తప్పదని కేంద్ర హోంశాఖ మంత్రి పలుమార్లు ప్రకటించారు. 2026 మార్చి 31 కల్లా మావోయిస్టు రహిత భారత్‌ను చూస్తారని డెడ్ లైన్ విధించి సంచలనం కలిగించారు. అనుకున్న గడువుకల్లా మావోల ఏరివేత సాధ్యమా అని అనేక అనేక చర్చలు జరిగిన సందర్భాలు ఉన్నాయి. తాజా సంఘటనలు నేటి పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తే మావోయిజం అంతిమ దశకు చేరిందా అన్న సందేశాలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. వరసు లొంగుబాట్లు, ఎన్‌కౌంటర్లు మావోయిస్టు పార్టీని కోలుకోని దెబ్బ తీసింది. మరణమే తప్ప శరణం ఉండదని భావించిన కొందరు కేంద్ర కమిటీ సభ్యులు రాష్ట్ర కమిటీ సభ్యులు ఏరియా కమిటీ సభ్యులు లొంగుబాటు సిద్ధం అయ్యారు. కేంద్ర కమిటీ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ తోపాటు 60 మంది వివిధ కేడర్లకు చెందిన మావోలు గడ్చిరోలి మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలో లొంగిపోయిన రెండు రోజుకు మరో 170 మంది మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం ముందు లొంగుబాటు సిద్ధం అయ్యారు.

### నేడు జగ్దల్ పూర్ సభ

మావోయిస్టు అగ్రనేత సెంట్రల్ కమిటీ మెంబర్ తక్కెళ్లపల్లి వాసుదేవరావుతోపాటు సౌత్ బస్తర్ డివిజన్ కమిటీ సభ్యులు రాజమన్ రనిత రాజ సలాంతోపాటు మరికొందరు డివిజన్ కమిటీ సభ్యులు లొంగిపోయేందుకు బీజాపూర్ చేరుకున్నారు. వారిని ప్రత్యేక వాహనాల్లో జగ్దల్ పూర్ తరలిస్తున్నారు. ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి హోం మంత్రి విజయ్ శర్మలు ఈ సభకు హాజరుకానున్నారు.

### నక్సల్స్ రహిత ప్రాంతం అబూజ్ మఢ్ ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి

ఉత్తర్ బస్తర్ అబూజ్‌మఢ్ అటవి ప్రాంతం నేడు నక్సల్స్ రహిత ప్రాంతంగా మారిందని బస్తర్‌లో శాంతి, అభివృద్ధికి నాంది పలికిందని ముఖ్యమంత్రి విష్ణుదేవ్ అన్నారు. గడిచిన రెండురోజుల్లో 258 మంది లొంగిపోయారని ప్రస్తుతం మావోయిజం ముగింపు అంచున ఉందన్నారు. గత 22 నెలల్లో సిజీ లో 477 మృతిచెందగా 2.110 మంది లొంగిపోయారని 1785మందిని అరెస్టు చేసామని, ఛత్తీస్‌గఢ్‌లో నక్సల్స్ రహితం చేయాలని మా సంకల్పానికి నిదర్శనం అన్నారు. బస్తర్ ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందని మా భద్రతా బలగాలు చేపట్టిన సైనిక చర్య విజయం సాధించిందని అన్నారు.

### రెండురోజుల్లో 258 మంది లొంగుబాటు : కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా

ఛత్తీస్‌గఢ్ రెండురోజుల్లో 258 మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు అమిత్ షా ఎక్స్ వేదికగా ట్వీట్ చేసారు. ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలిపోవాలన్నారు.

## అమెరికా రక్షణ మంత్రి విమానం అత్యవసర ల్యాండింగ్



**లండన్, అక్టోబరు 16:** అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ విమానం యూకేలో అత్యవ సరంగా ల్యాండ్ అయ్యింది. విమానం విండ్ షీల్డ్‌లో పగుళ్లు ఏర్పడటంతో అత్యవసరంగా ల్యాండ్ చేసినట్లు తెలుస్తోంది. బ్రస్సెల్స్‌లో నాటో రక్షణ మంత్రుల సమా వేశంలో హెగ్సెత్ పాల్గొన్నారు. అక్కడి నుంచి ఆయన తిరిగి అమెరికాకు వస్తుండగా ఈ ఘటన జరిగింది. ఈ విషయాన్ని పెంటగాన్ కూడా ధ్రువీకరిం చింది. హెగ్సెత్‌తో సహా విమానంలోని వారం తా సురక్షితంగా ఉన్నారని పెంటగాన్ ప్రతినిధి సీన్ పార్నెల్ పేర్కొన్నారు. ఇదిలా వుంటే నాటో సమావేశంలో ఉక్రెయిన్‌పై దూకుడుగా వ్యవహరిస్తున్న రష్యాకు హెగ్సెత్ కీలక హెచ్చ రికలు చేశారు. మాస్కో దూకుడు ఇలాగే కొనసాగితే అమెరికా మిత్రదేశాలతో కలిసి రష్యాకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుం దని, ఉక్రెయిన్ రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేయడంపై కూటమి దృష్టి సారిస్తుందని హెచ్చరించారు.

## అంతిమ దశకు నక్సలిజం: అమిత్‌షా

**న్యూఢిల్లీ, అక్టోబరు 16:** నక్సలిజంపై పోరాటంలో ఇది గుర్తుంచుకోదగిన రోజు అని కేంద్ర హోమ్‌మంత్రి అమిత్‌షా అన్నారు. మావోయిస్టుపార్టీకి దశాబ్దాలపాటు అత్యంత కీలక నేతగా వ్యవహరించిన మల్లోజుల వేణుగోపాల్‌రావు బుధవారం మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ముందు లొంగిపోయిన మరుసరిరోజే మరో 170 మంది మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్‌లో సరెండర్ అయ్యారు. ఈ విషయాన్ని చెబుతూ అమిత్‌షా పైవిధంగా వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో సుదీర్ఘ పోస్టు పెట్టారు.
బుధవారం ఛత్తీస్‌గఢ్‌లో 27 మంది, మహారాష్ట్రలో 61 మంది జనజీవన స్రవంతిలోకి వచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. రెండు రోజుల వ్యవధిలో 258 మంది మావోయిస్టులు లొంగిపోయారని తెలిపారు. భారత రాజ్యాంగంపై తమ విశ్వాసాన్ని ప్రకటిస్తూ హింసను త్యజించాలనే వీరి నిర్ణయాన్ని అభినందిస్తున్నట్లు అమిత్‌షా పేర్కొన్నారు. ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం వామపక్ష తీవ్రవాదాన్ని అంతం చేసేందుకు చేస్తున్న ప్రయత్నాల ఫలితాలను ఇది ప్రతిబింబిస్తుందన్నారు. తమ విధానం స్పష్టంగా ఉందన్న అమిత్‌షా.. లొంగిపోయే వారిని స్వాగతిస్తామని, ఇంకా తుపాకీ కొనసాగించాలనుకుకొనే వారు మాత్రం భద్రతాదళాల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. నక్సలిజం మార్గంలో ఇంకా కొనసాగున్న వారు తమ ఆయుధాలను విడిచిపెట్టి ప్రధాన జనజీవన స్రవంతిలో చేరాలని మరోసారి విజ్ఞప్తి చేశారు.

## కొండగట్టు అంజన్న ఆలయంలో విద్యుదాఘాతంతో భక్తురాలు మృతి

### ఆలయ అధికారులపై పోలీసులకు ఫిర్యాదు

**మల్యాల, (జగిత్యాల జిల్లా), అక్టోబరు 16 ప్రభాతవార్తర:** రాష్ట్రంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగి త్యాల జిల్లా మల్యాల మండలంలోని కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయానికి దర్శనానికి వచ్చిన ఓ భక్తురాలి ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి, గురువారం జరిగిన ఈ ఘటన కలకలం రేపింది. ఆలయ అధికారుల నిరక్ష్యమేనని ఈ ఘటనకు కారణమని మృతురాలి కుటుంబీకులు మల్యాల పోలీసులకు ఫిర్యాదు చేశారు. గోదావరిఖనికి చెందిన వెనగంటి సత్యనారాయణ(54) తన తల్లి



రాజేశ్వరి(84), భార్య సరిత కుటుంబసభ్యులతో కలిసి బుధవారం వేములవాడలో దర్శనం చేసుకుని గురువారం ఉదయం 6:30కు కొండగట్టు అంజన్న ఆలయానికి చేరుకున్నారు. 7 గంటల ప్రాం తంలో రాజేశ్వరి, కోడలు సరిత కలిసి కొండపైన కోనేరు పక్కనే ఉన్న టాయిలెట్స్‌కు దగ్గరికి వెళ్లారు. మరుగుదొడ్ల గోడకు అనుకొని ఉన్న ఇనుపజాలిని ముట్టుకోగానే రాజేశ్వరితోపాటు సరితకు కరెంట్ షాక్ తగిలింది. దాంతో రాజేశ్వరి స్పృహతప్పి పడిపోయింది. అయితే సరితకు కొద్దిగా షాక్ రాగానే వారిని గమనించిన కుటుంబీకులు వారిద్దరిని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ వైద్యులు పరిశీలించి అప్పటికే రాజేశ్వరి చనిపోయిందని వెల్లడించారు. నిత్యం వేల సంఖ్యలో భక్తులు వచ్చే ఆలయంలో భద్రత కరువైందని, ఇటువంటి దుర్ఘటన జరగడం పట్ల ఆలయ అధికారుల నిరక్ష్యమేనని పలువురు భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం అక్కడ ప్రమాదకరమని బోర్డులు సైతం అమర్చకపోవడం, అన్నిటికి మించి విద్యుత్ లైన్లపై పర్యవేక్షణ పట్ల నిరక్ష్యంగా వ్యవహరించడం పై స్థానికులతోపాటు భక్తులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా కొండగట్టులో తన తల్లి రాజేశ్వరి కరెంటుషాక్‌తో చనిపోవడానికి ఆలయ ఇఓతో పాటు సంబంధిత అధికారుల నిరక్ష్యమే కారణమని మృతురాలి పెద్ద కొడుకు సత్యనారాయణ ఫిర్యాదు చేశాడని ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు,

## ఇద్దరు పిల్లల నిబంధన కట్

### స్థానిక ఎన్నికల్లో పోటీకి అర్హతపై తెలంగాణ కేబినెట్ నిర్ణయం

**హైదరాబాద్, అక్టోబరు16 ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి:** స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి ఇద్దరు పిల్లలు నిబంధనపై తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇద్దరు పిల్లలకు మించి సంతానమున్న వారు స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హులనే నిబంధనను తొలగించేందుకు మంత్రివర్గం నిర్ణయించింది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువారం సచివాలయంలో మంత్రివర్గ సమావేశం జరిగింది. కేబినెట్ నిర్ణయాలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియాకు వివరించారు. రాష్ట్రంలో జనాభా నియంత్రణ కట్టుదిట్టంగా అమలవుతున్న తరుణంలో ఇద్దరు పిల్లల నిబంధనను అమలు చేయాల్సిన అవసరం లేదనే మంత్రి వర్గ సమావేశంలో అభిప్రాయాలు వ్యక్తం అయ్యాయని, ఈ నిబంధనను ఎత్తివేసేందుకు కేబినెట్ అంగీకరించిందని ఆయన పేర్కొన్నారు. కాగా, ఈ వానా కాలంలో 1.48కోట్ల మెట్రిక్‌టన్నుల ధాన్యం దిగుబడి వస్తుంది. దేశంలోనే ఇది రికార్డు స్థాయి ఉత్ప త్తి. ఇందులో రాష్ట్రంలో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని పౌరసరఫరాల విభాగం అంచనా వేసింది. కేంద్ర ప్రభుత్వం 50 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణకు అంగీకరించింది. మరో 15 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేయాలని మంత్రి వర్గం నిర్ణయించింది. వానకాలం సీజన్లో పండించిన ధాన్యం కొనుగోళ్లను పకడ్బందీగా నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది. వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ, పౌర సరఫరాల శాఖ, రవాణా శాఖ సమన్వయంతో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని నిర్ణయించింది. ధాన్యానికి చెల్లించే మద్దతు ధరతో పాటు సన్న వడ్లకు ఇచ్చే రూ.500 బోనస్ రైతుల ఖాతాల్లో వెంట వెంటనే జమ చేయాలని నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కొత్తగా మూడు (3) అగ్రికల్చర్ కాలేజీల ఏర్పాటుకు రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. హుజూర్‌నగర్, కొడంగల్, నిజామాబాద్‌లో అగ్రికల్చర్ కాలేజీల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేండ్లు పూర్తయిన సందర్భంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలను నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది. డిసెంబర్ 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ఉత్సవాలు నిర్వహిస్తుంది. ఉత్సవాల నిర్వహణ.. సంబంధిత ఏర్పాట్లపై కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది.

17-10pg10exACKR 12 ONG_17-10pg10exACKR.qxd 10/16/2025 10:42 PM Page 1



## సుల్తాన్ ఆఫ్ జోహోర్ కప్‌లో
# భారత్ ఓటమి
### 2-4 తేడాతో ఆస్ట్రేలియా విజయం





**న్యూఢిల్లీ:** సుల్తాన్ ఆఫ్ జోహోర్ కప్-2025లో ఆస్ట్రేలియాపై భారత్ 2-4తేడాతో ఓటమి పాలైంది. మలేషియాలోని జోహోర్‌లో జరుగుతున్న జోహోర్ కప్‌లో భాగంగా గురువారం జరిగిన నాల్గవ పూల్‌స్టేజ్ మ్యాచ్‌లో భారత జూనియర్ పురుషుల హాకీ జట్టు వైఫల్యం చెందింది. బ్లూ కోల్ట్స్ తరఫున భారత కెప్టెన్ రోహిత్ (22వ నిముషం), అర్ష్‌దీప్ సింగ్ (60) గోల్స్ చేయగా, ఆస్ట్రేలియా తరఫున ఆస్కార్ స్ర్పోల్ (39, 42), ఆండ్రూ పాట్రిక్ (40), కెప్టెన్ డిలాన్ డౌనీ (51) గోల్స్ చేశారు. మొదటి క్వార్టర్‌లో ఇరు జట్ల మధ్య గట్టి పోటీ నెలకొంది. రెండవ క్వార్టర్‌లో భారత్ 17వ నిమిషంలో తొలి పెనాల్టీ కార్నర్‌ను గెలుచుకుంది, కానీ అన్మోల్ ఎక్కా ఫ్లిక్ గోల్ చేసి పోస్ట్‌ను దాటించాడు. 22వ నిమిషంలో భారత్ మరో పెనాల్టీ కార్నర్‌ను గెలుచుకున్నా కెప్టెన్ రోహిత్ (22) తక్కువ స్ట్రైక్‌తో నెట్ లోకి వెళ్ళేలా విజయవంతంగా దానిని మలిచాడు. 25వ నిమిషంలో అమీర్ అలీ ఎడమ వైపు నుండి బలమైన సోలో పరుగు చేసి దూరం నుండి షాట్ తీయడంతో ఆధిక్యాన్ని పెంచే దశకు చేరుకున్నాడు. మూడో క్వార్టర్‌లో ఆస్ట్రేలియా వరుసగా మూడు గోల్స్ చేసి మ్యాచ్‌లో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. 39వ నిమిషంలో మొదటిగోల్‌రాగా,ఆస్కార్ స్ర్పోల్ (39) గోల్ చేసి స్కోరును సమం చేశాడు. తర్వాత పెనాల్టీ కార్నర్ సమయంలో ఆండ్రూ పాట్రిక్ (40) గోల్ చేయడంతో ఆధిక్యంలోకి వెళ్లారు. ఆస్కార్ స్ర్పోల్ (42) రెండవ గోల్ చేయగా, బ్యాక్‌హ్యాండ్ స్ట్రైక్‌తో 49వ నిమిషంలో భారత్ పెనాల్టీ కార్నర్‌ను గెలుచుకుంది, తర్వాత ఆస్ట్రేలియా ఐదవ పెనాల్టీ కార్నర్‌ను గెలుచుకుని డిలన్ డౌనీ గోల్‌గా చేసి ఆధిక్యాన్ని మరింత పెంచాడు. పోటీ చివరి నిమిషంలో, అర్ష్‌దీప్ సింగ్ గోల్‌లోకి నైపుణ్యంగా దూసుకెళ్లి భారత్ తరపున సాయంత్రం రెండవ గోల్ సాధించి మ్యాచ్‌ను ముగించాడు.

## డెన్మార్క్ ఓపెన్‌లో దూసుకెళ్లిన సాత్విక్, లక్ష్య



**న్యూఢిల్లీ:** డెన్మార్క్ ఓపెన్ 2025లో భారత్ షట్లర్స్ సాత్విక్ చిరాగ్, లక్ష్య సేన్ రెండో రౌండ్‌కు చేరుకున్నారు. ఒడెన్స్‌లో జరిగిన వరల్డ్ టూర్ సూపర్ 750 ఈవెంట్ అయిన డెన్మార్క్ ఓపెన్ లో భారత పురుషుల డబుల్స్ జోడీ సాత్విక్ సాయిరాజ్ రాంకిరెడ్డి మరియు చిరాగ్ శెట్టి బలమైన పునరాగమనం చేసి రెండో రౌండ్‌కు దూసుకెళ్లారు. ఆరో సీడ్ ఆటగాడు ఒక సెట్ పరాజయం నుండి కోలుకుని స్కాట్లాండ్‌కు చెందిన క్రిస్టోఫర్ గ్రిమ్లీ మరియు మాథ్యూ గ్రిమ్లీలను 17-21, 21-11, 21-17 తేడాతో ఓడించి ఒక గంటా నాలుగు నిమిషాల పాటు కొనసాగాడు. తొలి సెట్‌ను 17-21 తేడాతో కోల్పోయిన భారత జంట, రెండో సెట్‌లో 8-4తో నాలుగు పాయింట్ల ఆధిక్యాన్ని సాధించి, 21-11 స్కోరుతో ఆధిక్యాన్ని సంపాదించింది. మూడో సెట్ నిర్ణయాత్మకంగా మారింది. రెండు జట్లు 10 ఆల్‌తో సమానంగా తలపడ్డాయి. తర్వాత సాత్విక్-చిరాగ్ 18 -12 ఆధిక్యంలోకి దూసుకెళ్లారు. స్కాటిష్ జంట ఆలస్యంగా తిరిగి పోరాడినా, భారత ధీటుగా ఎదుర్కొని 21-17తో ముగించింది. కేవలం ఒక గంటలోనే పోటీని ముగించింది.



### ఆసియా పారా ఛాంపియన్‌షిప్..
# భవీనా ఓటమి
### పురుషుల సింగిల్స్‌లో 2 కాంస్యాలు





**న్యూఢిల్లీ:** ఆసియాపారా టిటి ఛాంపియన్‌షిప్-2025లో ఎనిమిది సార్లు పారాలింపిక్ ఛాంపియన్‌షిప్ చేతిలో భవీనా పటేల్ ఓడిపోయింది. చైనాలోని బీజింగ్‌లో గురువారం జరిగిన ఆసియా టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో భారత స్టార్ ప్యాడ్లర్ భావినా పటేల్ క్వార్టర్ ఫైనల్‌లో నిష్క్రమించి నిరాశపరిచింది. మహిళల సింగిల్స్ 4-5 విభాగంలో ఆమె 8 సార్లు పారాలింపిక్ ఛాంపియన్ చైనాకు చెందిన జాంగ్ బియాన్‌పై 11-8, 3-11, 8-11, 9-11 తేడాతో నాలుగు గేమ్‌ల పోటీలో ఓటమి పాలైంది. క్లాస్ 4 క్రీడాకారిణి అయిన భావినా, ఈ పోటీలో ఎంట్రీలు లేకపోవడంతో క్లాస్ 5 కేటగిరీతో కలపాల్సి వచ్చింది. ఆమె క్లాస్ 4 విభాగంలో టాప్‌సీడ్ అయినప్పటికీ, 5వ కేటగిరిలో పారిస్ పారాలింపిక్ ఛాంపియన్ అయిన జాంగ్ అనే కఠినమైన ప్రత్యర్థితో క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌ను ఎదుర్కొంది. మరోవైపు, జెహాన్ మదన్, సందీప్ డాంగి ఇద్దరూ సెమీఫైనల్‌కు చేరుకోవడంతో, పురుషుల సింగిల్స్ క్లాస్ 1 విభాగంలో భారత్ డబుల్ పోడియంను సాధించింది. వారు తమ గ్రూప్‌లో రెండవ స్థానంలో నిలిచి సెమీఫైనల్‌కు చేరుకున్నారు. అయితే, వారు కొరియా ప్రత్యర్థుల చేతిలో సెమీఫైనల్స్‌లో ఓడిపోయారు, కానీ భారత్‌కు రెండు కాంస్య పతకాలను సాధించిపెట్టారు.




### డబ్ల్యుటిసి ఫైనల్స్‌లో పాక్‌తో భారత్
# మరోసారి బిగ్ ఫైట్
### మారుతున్న సమీకరణాలు

**న్యూఢిల్లీ:** ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో (డబ్ల్యూటిసి) పాయింట్ల పట్టికలో సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. దీంతో ఫైనల్స్‌కు ఎవరు చేరుతారనేది ఉత్కంఠంగా మారింది. ఈసారి టైటిల్ మ్యాచ్‌లో భారత్ వర్సెస్ పాకిస్తాన్ మధ్య కీలక పోరుకు దారితీసే ఆసక్తికరమైన సమీకరణాలు చోటు చేసుకున్నాయి. 2025-27 డబ్ల్యూటిసిలో పాక్ దక్షిణాఫ్రికాతో తన తొలి విజయాన్ని నమోదు చేసింది. ఫలితంగా పాయింట్ల పట్టికలో పాకిస్తాన్ టీమ్ ఇండియాను అధిగమించి రెండవ స్థానానికి చేరుకుంది.

పట్టికలో ఆస్ట్రేలియా అగ్రస్థానంలో, శ్రీలంక మూడవ, భారత్ నాల్గవ స్థానంలో ఉన్నాయి. ఇంగ్లాండ్ ఐదవ స్థానానికి పడిపోయింది. వెస్టిండీస్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో విజయం సాధించిన తర్వాత, టీమ్ ఇండియా ఇప్పుడు స్వదేశంలో దక్షిణాఫ్రికా సవాలును ఎదుర్కోనుంది. భారత్ డబ్ల్యూటిసిలో ఆడటానికి ప్రస్తుతం 11 టెస్ట్ మ్యాచ్‌లు ఉన్నాయి. వీటిలో ఏడు స్వదేశంలో ఆడనుంది. దక్షిణాఫ్రికాతో రెండు టెస్ట్‌ల సిరీస్ నవంబర్ 14న ప్రారంభమవుతుంది. తర్వాత, రెండు టెస్ట్ ల కోసం ఆగస్టు 2026లో శ్రీలంక, అక్టోబర్, నవంబర్‌లో న్యూజిలాండ్‌లో పర్యటిస్తుంది. తదుపరి 2027 జనవరి, ఫిబ్రవరిలో స్వదేశంలో ఆస్ట్రేలియాతో ఐదు టెస్ట్‌ల సిరీస్ ఆడుతుంది. ఇలా టీం ఇండియా స్వదేశంలో ఏడు టెస్ట్ మ్యాచ్‌లు ఆడుతుంది. దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా జట్లే టీం ఇండియా ఫైనల్‌కు చేరుకోవడానికి ఒక అవకాశంగా మారనున్నాయి. పాకిస్తాన్‌కు సంబంధించి దక్షిణాఫ్రికాతో తొలి టెస్ట్ మ్యాచ్ గెలిచిన తర్వాత, 12 టెస్ట్ మ్యాచ్‌లు ఆడనుంది. వీటిలో 5 మ్యాచ్‌లు స్వదేశంలో, 7 విదేశీ గడ్డపై జరుగుతాయి. అక్టోబర్ 20న దక్షిణాఫ్రికాతో రెండవ టెస్ట్ తర్వాత, పాక్ నవంబర్ 2026లో స్వదేశంలో శ్రీలంకతో రెండు టెస్ట్‌లు, మార్చి 2027లో న్యూజిలాండ్‌తోను, ఇక మార్చి 2026లో బంగ్లాదేశ్, జూలై, ఆగస్టులో వెస్టిండీస్‌కు, సెప్టెంబర్ లో మూడు టెస్ట్ కోసం ఇంగ్లాండ్‌లో పర్యటిస్తుంది. బంగ్లాదేశ్, వెస్టిండీస్‌లతో పాకిస్తాన్ సిరీస్ సులభం కావచ్చు. అయితే, స్వదేశంలో, పాకిస్తాన్ అన్ని ఐదు టెస్ట్ మ్యాచ్‌లను ఎలాగైనా గెలవాలని లక్ష్యంగా పెట్టుకుంటుంది. ఈ పరిస్థితుల్లో ఈసారి డబ్ల్యూటిసి చివరి మ్యాచ్ భారత్, పాకిస్తాన్ మధ్య జరుగుతుందని భావిస్తున్నారు.

## టెస్ట్ ర్యాంకింగ్స్‌లో మెరుగుపడ్డ జైస్వాల్, కుల్దీప్

**న్యూఢిల్లీ:** రెడ్‌బాల్ క్రికెట్‌లో భారత్ ఆధిపత్యం తాజా ఐసీసీ ర్యాంకింగ్స్‌లో ప్రతిబింబిస్తూనే ఉంది, వెస్టిండీస్‌పై 2-0 టెస్ట్ సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసిన తర్వాత యశస్వి జైస్వాల్, కుల్దీప్ యాదవ్ గణనీయమైన లాభాలను సాధించారు. టెస్ట్ బ్యాట్స్‌మెన్ జాబితాలో జైస్వాల్ రెండు స్థానాలు మెరుగుపడి ఇంగ్లాండ్‌కు చెందిన జో రూట్ తర్వాత ఐదవ స్థానానికి చేరుకున్నాడు, కరేబియన్ జట్టుపై బంతితో తన అద్భుత ప్రదర్శన కారణంగా కుల్దీప్ ఏడు స్థానాలు మెరుగుపడి టెస్ట్ బౌలర్లలో 14వ స్థానానికి చేరుకున్నాడు. వెస్టిండీస్ కెప్టెన్ షాయ్ హోప్ 34 స్థానాలు దాటి 66కు, సెంచరీ మేకర్ జాన్ కాంప్‌బెల్ టెస్ట్ బ్యాటింగ్ జాబితాలో ఆరు ఎగబాకి 68వ స్థానానికి చేరుకున్నాడు. ఇక బౌలర్లలో జోమెల్ వారికన్ రెండు పైకి ఎక్కి 30వ స్థానానికి చేరుకున్నాడు. బంగ్లాదేశ్‌పై 3-0 సిరీస్‌ను ఆఫ్ఘనిస్తాన్ కైవసం చేసుకున్న తర్వాత రషీద్ ఖాన్, అజ్మతుల్లా ఒమర్జాయ్ ఇద్దరూ తమ తమ విభాగాలలో నంబర్ 1 స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఒమర్జాయ్ ఒక స్థానం మెరుగుపరుచుకుని జింబాబ్వేకు చెందిన సికందర్ రాజాను నంబర్ 1 వన్డే ఆల్ రౌండర్‌గా నిలబెట్టాడు. రషీద్ ఆల్ రౌండర్ ర్యాంకింగ్స్‌లో రెండు ఎగబాకి నాల్గవ స్థానానికి చేరుకున్నాడు. ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా ఎంపికైన ఇబ్రహీం జాద్రాన్, ఆఫ్ఘనిస్తాన్ తరపున బ్యాటింగ్ చార్టులలో ఎనిమిది ఎగబాకి రెండవ స్థానానికి చేరుకున్నాడు. ఇప్పుడు నంబర్ 1 స్థానంలో కొనసాగుతున్న భారత్ కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ కంటే కేవలం 20 రేటింగ్ పాయింట్లు వెనుకబడి ఉన్నాడు.

## ఇన్ఫోసిస్ నికరలాభం రూ.7364 కోట్లు!




**బెంగళూరు, అక్టోబరు 16:** ఐటిసేవల దిగ్గజ కంపెనీ ఇన్ఫోసిస్ రెండోత్రైమాసికంలో నికరలాభం 13శాతంపెరిగి 7364 కోట్లు నమోదుచేసింది. దీనితో కంపెనీ కూడా ప్రతి షేరుకు రూ.23 డివిడెండ్‌ను ప్రకటించింది. ఈనెల 27వ తేదీ రికార్డు తేదీగాను, చెల్లింపులతేదీ నవంబరు ఏడోతేదీ గానుప్రకటించింది. ఈత్రైమాసికంలో రాబడులు 8.6శాతం పెరిగి 44,490 కోట్లుగా ఉన్నాయి. అంతకుముందు త్రైమాసికంలో 40,986 కోట్లనుంచి గణనీయంగా పెంచుకోగలిగింది. కంపెనీనుంచి ఉద్యోగులు వీడిపోవడం మాత్రం కొంతపెరిగింది.

గత ఏడాది ఇదే త్రైమాసికంలో 12.9శాతం ఉంటేఈ ఏడాది రెండోత్రైమాసికంలో 14.3శాతంగా ఉన్నట్లు కంపెనీ ప్రకటించింది. కంపెనీ భారీ డీల్స్ 3.1 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. రెండో త్రైమాసికంలో భారీ డీల్స్ సాధించామని, 67శాతం కొత్త కాంట్రాక్టులే ఉన్నాయని సిఇఒ సలీల్‌పరేఖ్ అన్నారు. క్లయింట్ల ప్రాధాన్యతలకు అనుగుణంగా కృత్రిమ మేథ వాతావరణంలో గణనీయమైన సేవలు అందించినట్లు చెప్పారు. కంపెనీ ప్రనతి షేరుకు రాబడులు 17.76 రూపాయలుగా ఉంది. స్వేఛ్ఛాయుత నగదు ఈ త్రైమాసికంలో 9677 కోట్లుగా ఉంది. సెప్టెంబరులోనే కంపెనీ 18 వేల కోట్ల షేర్ బైబాక్‌ను కూడా ప్రకటించింది. బిఎస్ఇలో ఇన్ఫోసిస్ షేర్లు స్వల్పంగా క్షీణించాయి. 0.08శాతంగా నమోదయి 1472.75గా ట్రేడ్ అయింది.


# ఆకాశాన్ని తాకుతున్న బంగారం, వెండి



**ముంబయి, అక్టోబరు 16:** బంగారం, వెండి ధరలు ఆకాశమే హద్దుగా దూసుకుపోతున్నాయి. గురువారం ట్రేడింగ్‌లో పసిడి, వెండి ధరలు సరికొత్త ఆల్‌టైమ్ రికార్డు స్థాయికి చేరాయి. అంతర్జాతీయంగా నెలకొన్న రాజకీయ ఉద్రిక్తతలు, ఆర్థిక అనిశ్చితి కారణంగా పెట్టుబడిదారులు సురక్షితమైన పెట్టుబడిగా భావించే బంగారం వైపు పరుగులు తీస్తున్నారు. దీంతో పసిడికి డిమాండ్ అమాంతం పెరిగి ధరలు చుక్కలనంటాయి. దేశీయ మల్టీ కమోడిటీ ఎక్స్చేంజ్ (ఎంసీఎక్స్)లో బంగారం డిసెంబర్ ఫ్యూచర్స్ ధర ఏకంగా రూ. 1,200 మేర పెరిగి, 10 గ్రాములు రూ. 1,28,395 వద్ద సరికొత్త జీవనకాల గరిష్టాన్ని నమోదు చేసింది. వెండి కూడా బంగారం బాటలోనే పయనించింది. ఎంసీఎక్స్ సిల్వర్ డిసెంబర్ ఫ్యూచర్స్ ధర కెజికి రూ. 1,900కు పైగా పెరిగి, రూ. 1,64,150 వద్ద కొత్త రికార్డు సృష్టించింది. ఉదయం ట్రేడింగ్‌లో 10 గ్రాముల బంగారం ధర 0.60 శాతం లాభంతో రూ. 1,27,960 వద్ద, కేజీ వెండి ధర 1 శాతం లాభంతో రూ. 1,63,812 వద్ద ట్రేడ్ అయ్యాయి. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఉద్రిక్తపరిస్థితులు, అమెరికాలో వడ్డీ రేట్లు తగ్గుతాయన్న అంచనాలు, డాలర్ బలహీనపడటం వంటి అంశాలు బంగారం, వెండి ధరల పెరుగుదలకు ప్రధాన కారణంగా నిలుస్తున్నాయని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

ముఖ్యంగా, చైనా ఇటీవల రేర్‌ఎర్త్ మెటీరియల్స్ ఎగుమతులపై ఆంక్షలను మరింత కఠినతరం చేసింది. చైనా చర్యలను అమెరికా అధికారులు తీవ్రంగా విమర్శించడమే కాకుండా, ప్రతీకార చర్యలు ఉంటాయని సంకేతాలిచ్చారు. ఈ పరిణామాలు ప్రపంచ సరఫరా వ్యవస్థకు ముప్పుగా మారడంతో పెట్టుబడిదారులు బంగారం కొనుగోళ్లకు మొగ్గు చూపుతున్నారు. అమెరికా డాలర్ ఇండెక్స్ 0.1 శాతం తగ్గి, వారం రోజుల కనిష్టానికి చేరడం కూడా పసిడికి కలిసొచ్చింది. డాలర్ బలహీనపడటంతో ఇతర కరెన్సీలలో బంగారం ధరలు చౌకగా మారతాయి. దీంతో విదేశీ ఇన్వెస్టర్ల నుంచి డిమాండ్ పెరుగుతుంది. ఈ ఏడాది ఇప్పటివరకు బంగారం ధర ఏకంగా 61 శాతం పెరగడం గమనార్హం. అమెరికాలో షట్‌డౌన్ కొనసాగితే ఈ వారం విడుదల కావాల్సిన ద్రవ్యోల్బణం, రిటైల్ అమ్మకాల వంటి కీలకమైన ఆర్థిక డేటా వాయిదా పడవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# 16వేల మందికి నెస్లే ఉద్వాసన




**న్యూఢిల్లీ, అక్టోబరు 16:** ప్రపంచంలోనే అతిపెద్ద ప్యాకేజ్డ్ ఫుడ్ సంస్థ నెస్లే ఊహించని షాక్ ఇచ్చింది. ఈ ఫాస్ట్ మూవింగ్ కన్స్యూమర్ గూడ్స్ కంపెనీ ఉద్యోగుల తొలగింపులు ప్రకటించి అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఒకేసారి ఏకంగా 16000 మంది ఉద్యోగులను తొలగించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ మేరకు ఉద్యోగాల కోతలపై నెస్లే సిఇఒ ఫిలిప్ నవ్రాటిల్ గురువారం స్పందిస్తూ వచ్చే రెండేళ్ల కాలానికి ఈ తొలగింపులు ఉంటాయన్నారు. మొత్తంగా 16 వేల మందికి ఉద్వాసన పలుకుతున్నట్లు పేర్కొన్నారు. ఆ వివరాలు తెలుసుకుందాం. ప్రపంచం మారుతోంది. అందుకు తగినట్లుగా నెస్లే కంపెనీ వేగంగా మారాల్సి ఉంది. ఇది కఠినమైన నిర్ణయమే అయినా ఉద్యోగుల సంఖ్యను తగ్గించుకోవడం అనేది ఆ మార్పులో ఒక భాగమే అని ఒక ప్రకటనలో సిఇఒ ఫిలిప్ నవ్రాటిల్ ప్రకటించారు. ఉత్పత్తి, సరఫరా విభాగాల్లో ఇప్పటికే 4 వేల మందిని తొలగించే ప్రాసెస్ మొదలైనట్లు చెప్పారు. వారితో పాటుగా మరో 12000 మంది వైట్ కాలర్ ఉద్యోగులను ఈలేఆఫ్స్‌లో భాగంగా తొలగిస్తామన్నారు. ఈ లేఆఫ్స్ వల్ల కంపెనీకి ఒక బిలియన్ స్విస్ ఫ్రాంక్స్ ఆదా అవుతాయని చెప్పారు. 2027 సంవత్సరం నాటికి నెస్లే తమ పొదుపు లక్ష్యాన్ని 3 బిలియన్ స్విస్ ఫ్రాంక్స్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఎఫ్ఎంసీజీ సెక్టార్‌లోని ఈ స్విస్ కంపెనీ 2000 బ్రాండ్లను కలిగి ఉంది. ఈ ఏడాది సెప్టెంబర్ నెలలో నాయకత్వ అస్థిరత సమస్యను ఎదుర్కొంది. తన సబార్డినేట్‌తో ప్రేమ వ్యవహారం నడిపించిన ఆరోపణలతో లారెంట్ ఫ్రీక్సే సిఇఒ పదవి కోల్పోయిన విషయం తెలిసిందే. ఇది కంపెనీ రూల్స్‌కి విరుద్ధమని నెస్లే కంపెనీ ఓ ప్రకటనలో వెల్లడించింది. దీంతో ఆయన్ను తక్షణం ఉద్యోగం నుంచి తొలగించామని తెలిపింది. తమ విలువలు కంపెనీకి బలమైన పునాదులుగా ఆ సంస్థ ఛైర్మన్ పాల్ బుల్కే ఈ సందర్భంగా తెలిపారు. తర్వాత పాల్ సైతం తన పదవి నుంచి తప్పుకున్నారు. తన పదవీ కాలం ముగియక ముందే ఆయన రాజీనామా చేయాల్సి వచ్చింది.

## రెండోరోజు లాభాల్లోనే ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ
### మార్కెట్లకు బ్యాంకింగ్, ఎన్బీఎఫ్‌సిల మద్దతు

**ముంబయి, అక్టోబరు 16:** ఈక్విటీసూచీలు వరుసగా రెండోరోజు కూడా లాభాల్లోనే ముగిసాయి. ఎంపిక చేసిన స్టాక్స్‌లో భారీ కొనుగోళ్లకుతోడు రెండోత్రైమాసిక ఫలితాలు కూడా మార్కెట్లకు మద్దతిచ్చాయి. వీటికితోడు విదేశీ ఫండ్‌లరాక మరింతగా పెరిగింది. బ్యాంకింగ్; ఎఫ్ఎంసిజి కౌంటర్లలో కొనుగోళ్లు భారీగా ఉన్నాయి. ముడిచమురుదరలు కూడా కొంతమేర సడలింపులు కనిపించాయి. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ మెంట్లలో కూడా వృద్ధినమోదయింది. బిఎస్ఇ స్మాల్‌క్యాప్ 0.47శాతం, మిడ్‌క్యాప్‌సూచీ 0.29శాతం పెరిగాయి. మార్కెట్లపరంగా బిఎస్ఇలో 2378 కంపెనీలషేర్లు పెరిగితే 1809 కంపెనీల షేర్లు క్షీణించాయి. 151 కంపెనీలషేర్లు స్థిరంగా కొనసాగాయి. రిలయన్స్ 1.69శాతం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 1.54శాతం, ఐసిఐసిఐబ్యాంకు 1.34శాతం మేరపెరిగాయి. భారత్ పదేళ్ల బాండ్లపేపర్ 0.17 శాతం పెరిగి 6.495గా నిలిచింది. విదేశీ కరెన్సీ మార్కెట్‌లో రూపాయి కొంతమేర పెరిగింది. డాలరుతో రూపాయి మారకం విలువలు 87.85గా నడిచింది. ఎంసిఎక్స్‌లో గోల్డ్ ఫ్యూచర్స్ డిసెంబరు ఐదు నాటికి 0.78శాతంగా ఉంది.



## అమెరికా మార్కెట్‌లో కుప్పకూలిన భారత్ ఎగుమతులు!

**న్యూఢిల్లీ, అక్టోబరు 16:** అమెరికా మార్కెట్‌లో భారత ఎగుమతులు పెనుసంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. వాషింగ్టన్ ప్రభుత్వం భారత వస్తువులపై 50 శాతం మేర భారీ సుంకాలను విధించడంతో కేవలం నాలుగు నెలల వ్యవధిలోనే అమెరికాకు మన ఎగుమతులు 37.5 శాతం మేర కుప్పకూలాయి. ఈ ఆందోళనకర విషయాన్ని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనీషియేటివ్ తన తాజా నివేదికలో వెల్లడించింది. జీటీఆర్ఐ గణాంకాల ప్రకారం ఈ ఏడాది మే 2025 నుంచి సెప్టెంబర్ 2025 మధ్య కాలంలో అమెరికాకు భారత ఎగుమతులు తీవ్రంగా పడిపోయాయి. మేనెలలో 8.8 బిలియన్ డాలర్లుగా ఉన్న ఎగుమతులు, సెప్టెంబర్ నాటికి 5.5 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. ఈ నాలుగు నెలల్లోనే నెలవారీ ఎగుమతుల విలువలో భారత్ ఏకంగా 3.3 బిలియన్ డాలర్లను కోల్పోయింది. వరుసగా నాలుగు నెలల పాటు ఎగుమతులు క్షీణించడం ఇదే తొలిసారి. అమెరికా విధించిన 50 శాతం సుంకాలు పూర్తిగాఅమల్లోకి వచ్చిన తర్వాత, సెప్టెంబర్ నెలలో అత్యంత తీవ్రమైన ప్రభావం కనిపించింది. ఆగస్టులో 6.87 బిలియన్ డాలర్లుగా ఉన్న ఎగుమతులు, సెప్టెంబర్‌లో ఏకంగా 20.3 శాతంతగ్గి 5.5 బిలియన్ డాలర్లకు చేరాయి. 2025లో ఒకే నెలలో ఇంతటి భారీ పతనం నమోదు కావడం ఇదే మొదటిసారి అని నివేదిక స్పష్టం చేసింది. ఈ సుంకాల ప్రభావం ముఖ్యంగా టెక్స్‌టైల్, జెమ్స్ అండ్ జువెలరీ,ఇంజినీరింగ్ వస్తువులు, రసాయనాలవంటి కీలక రంగాలపై పడింది. ఈ రంగాల నుంచి ఎగుమతులు భారీగా పడిపోవడంతో మొత్తంఎగుమతులపై ప్రతికూల ప్రభావం పడింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే, అమెరికా వంటి అతిపెద్ద మార్కెట్‌లో భారత తయారీ, ఎగుమతిరంగాల పోటీతత్వం దెబ్బతినే ప్రమాదం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాషింగ్టన్ విధించినసుంకాలే ఈ పతనానికి ప్రత్యక్ష కారణమని స్పష్టంచేసిన జిటిఆర్ఐ, భారత వాణిజ్య ప్రయోజనాలను కాపాడుకోవడానికి తక్షణమే విధానపరమైన సమీక్ష చేపట్టాలని సూచించింది.

# ధరల పెరుగుదలతో గోల్డ్‌బాండ్లకు భారీ రిటర్నులు!




**ముంబయి,అక్టోబరు 16:** బంగారం ధరలు పెరుగుతున్న కొద్దీ వాటిపై లాభాలు కూడా భారీగానే వస్తున్నాయి. డిజిటల్ గోల్డ్, గోల్డ్ ఇటిఎఫ్, గోల్డ్ మ్యూచువల్ ఫండ్స్ వంటి వాటిల్లో పెట్టుబడులు పెడుతున్నారు. తద్వారా మంచి లాభాలు పొందుతున్నారని చెప్పొచ్చు. ఇక బంగారంపై పెట్టుబడులు చేసేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గతంలో సావరిన్ గోల్డ్ బాండ్ స్కీమ్ తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఇటీవల రుణ భారం నేపథ్యంలో కొత్తగా పలు విడతలను జారీ చేయట్లేదు. గతంలో ఇష్యూ చేసిన వాటికి సంబంధించి టెన్యూర్ ముగిసే వరకు కొనసాగించనుంది. సాధారణంగా గోల్డ్ బాండ్ల పరిమితి 8 సంవత్సరాలుగా ఉంటుంది.

ఇక్కడ ఐదేళ్ల దాటిన తర్వాత ముందుగా విత్‌డ్రా చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. ఇక్కడ ఒక్కో యూనిట్‌ను ఒక్కో గ్రాముగా పేర్కొంటారు. కనీసం గ్రాము నుంచి గరిష్టంగా 4 కిలోల వరకు కొనుగోలు చేయొచ్చు. బంగారం ధర పెరుగుతున్న కొద్దీ.. నేరుగా లాభం వస్తుందని చెప్పొచ్చు. ఇంకా వడ్డీ కూడా చెల్లిస్తుంది. కేంద్ర ప్రభుత్వం తరపున ఆర్బీఐ ఈ గోల్డ్ బాండ్లను జారీ చేసింది. ఇండియన్ బులియన్ జువెల్లర్స్ అసోసియేషన్ ఇష్యూ డేట్, రిడెంప్షన్ డేట్ ముందు 3 రోజుల సగటు ధర ఆధారంగా ఇష్యూ ధర, రిడెంప్షన్ ధర ప్రకటిస్తుంటుంది.ఇప్పుడు 2017-18 సిరీస్ గోల్డ్ బాండ్ స్కీమ్ రిడెంప్షన్ ధరను ఆర్బీఐ ప్రకటించింది. ఈనెల 16 నుంచే రిడీమ్ చేసుకోవచ్చని ఆర్బీఐ ఒక సర్క్యులర్ విడుదల చేసింది. దీనిని 2017, అక్టోబర్ 16న ఇష్యూ చేయగా సరిగ్గా 8 ఏళ్లకు రిడెంప్షన్ డేట్‌గా ప్రకటించింది. ఇక్కడ బంగారం ధర పెరుగుదలకు అదనంగా 2.50 శాతం చొప్పున వడ్డీ కూడా చెల్లిస్తుంది. ఈ గోల్డ్ బాండ్ల ఇష్యూ ధర గ్రాముకు అప్పట్లో రూ. 2,866 గా ప్రకటించింది. ఇక్కడ ఆన్‌లైన్‌లో అప్లై చేసి డిజిటల్ పేమెంట్ చేస్తే రూ. 50 డిస్కౌంట్ వస్తుంది. అప్పుడు ఇష్యూ ధర రూ. 2,816గానే ఉంటుంది. ఇప్పుడు చూస్తే రిడెంప్షన్ ధర ఏకంగా రూ. 12,567 గా ఉంది. ఇక్కడ చూస్తే గ్రాముకే రూ. 9,751 చొప్పున లాభం వచ్చింది. ఇంకా వడ్డీ అదనం అని చెప్పొచ్చు. దీంతో ఏకంగా 346 శాతం రిటర్న్లు రావడం విశేషం.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps